ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
23-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 323, పేజీలు : 16 వెల : 6.50

సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 'జై భారత్' పార్టీ 3లో
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు 6లో

# ఎన్నికల ఏర్పాట్లపై ఇసి బృందం చర్చలు

## అధికారుల బదలీలపై సూచనలు చేసిన బృందం

**విజయవాడ,డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఎన్నికల్ కమిషన్ బృందం రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నది.వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్ సహా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలకు భారత ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధిల్లో పాల్గొననున్న అధికారుల బదలీలపై కీలక సూచనలు చేసింది. సొంత జిల్లాల్లో పనిచేస్తున్న అధికారులను ఇతర జిల్లాలకు బదలీ చేయాలని ఆదేశించింది. ఒకే చోట మూడేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదలీ చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. పోలీసులు సహా ఎన్నిక విధుల్లో పాల్గొనే అధికారులు అందరికీ ఈ నియమాలు వర్తిస్తాయని కేంద్ర ఎన్నికల సంఘంస్పష్టం చేసింది. కాగా 2024లో ఆంధ్రప్రదేశ్‌తోపాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగియనుందని ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రస్తావించింది. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఈసీ బృందం డిల్లీ నుంచి విజయవాడకు చేరుకుంది. ఈ నెల 22, 23 తేదీల్లో ఓటర్ల జాబితాలు, ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా, సీఎస్, డీజీపీతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. ఈ బృందంలో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితేశ్ వ్యాస్, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ హిర్దేశ్ కుమార్ ఉన్నారు. జిల్లాల వారీగా ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ సన్నద్ధతలపై కలెక్టర్లు నుంచి నివేదికలు తీసుకోనున్నారు. మరోవైపు ఎన్నికల విధుల్లో ఉండి నిబంధనలకు విరుద్ధంగా ≫2

# ముప్పులేదు..అజాగ్రత్తవద్దు



శుక్రవారం కొవిడ్ కొత్త వేరియంట్‌పై అధికారులతో సమీక్షిస్తున్న సీఎం జగన్

## కొవిడ్ కొత్త వేరియంట్‌పై ఆందోళన వద్దన్న సిఎం జగన్

### గ్రామ, వార్డు సచివాలయాల వద్ద అందుబాటులో ర్యాపిడ్ టెస్టింగ్ కిట్లు

### ఆస్పత్రుల్లో 56వేల ఆక్సిజన్ బెడ్లు సిద్ధం, అత్యవసర సమీక్ష జరిపిన సిఎం

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ కొత్త వేరియంట్ జేఎస్-1 విషయంలో ఆందోళన చెందనవసరంలేదని వైద్యులు చెబుతున్నా,సహాయక చర్యలు విషయంలో ఎంత మాత్రం వెనుకంజ వేయవద్దని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులు ఆదుశించారు.క్షేత్ర స్థాయి నుంచి వ్యాధి నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలన్నారు.అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో కోవిడ్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మందులు,ఆక్సిజన్,ప్రత్యేక చికిత్స విభాగాలుండాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు,ఆశావర్కర్లు ఇంటింటి ఫీవర్ సర్వేను ముమ్మరం చేయాలన్నారు.మాస్క్‌లు ధరించడం,శానిటైజేషన్ పద్ధతులను అనుసరించాలన్నారు.కోవిడ్ కొత్త వేరియంట్ జేఎస్-1 ప్రమాదం కాకున్నా,వ్యాధి త్వరగా విస్తరించే లక్షణమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.కోవిడ్ కొత్త వేరియంట్ జెఎస్-1 వేగంగా విస్తరించే అవకాశాలున్నాయనే సమాచారంపై స్పందించిన సీఎం జగన్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమీక్షను ఉన్నత స్థాయి అధికార యంత్రాంగంతో నిర్వహించారు. కొత్త వేరియంట్‌కు సంబంధించి వైద్యాధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ పలు విషయాలు వివరిస్తూ నూతన వేరియంట్ గురించి పెద్దగా భయపడాల్సిన పని లేదన్నరు.ఆస్పత్రిలో చేరే పరిస్థితులు లేకుండానే రికవరీ అవుతున్నారన్నారు.డెల్టా వెరియంట్ తరహా లక్షణాలుఈ వేరియంట్‌లో లేవని అధికారులు తెల్చిచెప్పారు. అయినప్పటి ఈ వేరియంట్ వేగంగా విస్తరించే లక్షణం కలిగి వుందన్నారు.ఈ లక్షణాలు ఉన్న వారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని తెలిపారు.పాజిటివ్ వచ్చిన నమునాలను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నామన్నారు.కొత్త వేరియెంట్‌ను గుర్తించడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నామని తెలిపారు.గ్రామ,వార్డుసచివాలయాల వద్దర్యాపిడ్‌టెస్టింగ్‌కిట్స్ అందుబాటులో ≫2

# లోకేష్ అరెస్టుకు అనుమతి కోరిన సిఐడి

**విజయవాడ, డిసెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి నారా లోకేష్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో ఏపీసిఐడీ మెమో దాఖలు చేసింది.ఆయన విజయనగరం జిల్లాలో జరిగిన బహిరంగ సభలో తమపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు,రెడ్‌బుక్‌లో నోట్ చేసుకుని అధికారంలోకి వచ్చిన తరువాత వారిపై చర్యలు తీసుకుంటామని ఏపీ సీఐడీ కీలకంగా ఆరోపించింది. ఆయనను అరెస్ట్ చేసేందుకు అనుమతినివ్వాలని కోర్టును అభ్యర్థించింది.యువగ ≫2

# తిరుమలలో భారీ 'వైకుంఠ' రద్దీ

## ఏర్పాట్లపై భక్తుల నిరసన.. ధర్నా



తిరుమలకొండపై శుక్రవారం ఆందోళన చేస్తున్న భక్తులు

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీటవేస్తామని చిన్నపాటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామని శుక్రవారం సాధారణ సర్వదర్శనంలో భక్తులకు దేవదేవుని దర్శనం కల్పిస్తామని చెప్పిన ప్రకటనలు నీరుగారిపోయాయి. తిరుమల తిరుపతిదేవస్థానం అధికారుల అవగాహన లోపం ఉన్న ఫళంగా గురువారం రాత్రి నుండి పెరిగిన సామాన్యభక్తుల తాకిడితో వైకుంఠం -2 క్యూ కాంప్లెక్స్‌లోనికి శుక్రవారం ఉదయం నుండి భక్తులను అనుమతించకపోవడంతో వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఎంబిసి ప్రాంతాల్లో భక్తులు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. ప్రశాంతమైన వాతావరణంలో గోవింద నామస్మరణలతో మారుమోగాల్సిన తిరుమలకొండపై శుక్రవారం ఉదయం ≫2

# ఆటోను ఢీకొన్న కారు నలుగురు దుర్మరణం

## మరికొందరి పరిస్థితి విషమం, ప్రకాశం జిల్లాలో దుర్ఘటన

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** అతి వేగంగా వెళ్తున్న ఓ కారు ఆటోని ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై దేవరాజుగట్టు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ప్రకాశం జిల్లాలోని కొమరోలులో ఓ గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. గుంటూరుకు చెందిన ఈ కారు తిరుగుప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న రాయ వెంకటేశ్వరరావు(52), రాయ నాగేశ్వరరావు(48)లు అక్కడికక్కడే మృతి చెందారు. రాయ నాగేశ్వరరావు కారును అతివేగంగా నడుపుతూ నిర్లక్ష్యంగావ్యవహరించడంతో ఈ ప్రమాదం ≫2








శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన సామాజికసాధికార బస్సుయాత్ర సభలో మంత్రి మేరుగ నాగార్జున, నేతలు

హాజరైన జనసందోహం

# దుష్టశక్తి చంద్రబాబు, పారిపోయే పవన్ ప్రజలకు అవసరమా..

## రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సు కోసం సిఎం ఉన్నారు: మంత్రి మేరుగ నాగార్జున

## సామాజిక న్యాయం జగన్ హయాంలో జరిగింది: ఎంపి

**ఎమ్మిగనూరు, డిసెంబర్22 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలు వైసిపి ప్రభుత్వంలో అందరికి సమన్యాయంతో పథకాలతో వారి హృదయాలలో నిలిచిపోయిందని దుష్ట శక్తి చంద్రబాబు, పారిపోయే పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రానికి అవసరమా అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక బస్టాండ్ రోడ్డులో నిర్వహించిన యాత్రను స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షులు బీవై రామయ్య,ఎంపిలు గురుమూర్తి, సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత 20 రోజుల నుండి రాష్ట్రంలో జరుగుతున్న బస్సు యాత్రకు ప్రజలు భారీగా పాల్గొంటున్నారని సిఎం నేతృత్వంలో సామాజిక విప్లవం కదలికని పేదవారి స్థితిగతులు పెరగడానికి విద్య వైద్యం కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన వ్యక్తి ఎవరు అంటే ఒక్క సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరు చెప్పుకోవాలన్నారు. విద్య,వైద్యం ద్వారా వేల కోట్లు అవినీతికి పాల్పడిన ప్రభుత్వం ఎవరు అంటే టిడిపి అని చెప్పుకోవాలని ఒకప్పుడు వైద్యం కోసం ఇతరులు అప్పులుకోవాలని ఇప్పుడు ఆరోగ్యశ్రీ నుండి ఎంతో మందికి వారి ఇంటి వద్దకు వైద్యాన్ని అందించిన ఘనత సిఎంకు దక్కుతుందన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ఉండాలని వారికి రుణాలు అందించారని ఎస్సి,ఎస్టి బిసిలు బాబు హయాంలో దళితుల మీద దాడులు చేశారని బీసీలంటే బ్యాక్ బోన్ క్లాస్ అని మాటలు చెప్పిన చంద్రబాబు వల్ల మెంతంతా వెనకబడి ఉన్నామని జగన్ హయాంలో మెంతంతా ఎంతో ఎదుగుతున్నామని అన్నారు. అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం జగన్ హయాంలో జరుగుతుందని కావున రాష్ట్రంలో బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల ప్రజలు వైసిపి పార్టీకి అండగా నిలవాలని రాబోయే సమరంలో అఖండ మెజార్టీతో వైసిపి జెండా ఎగరాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి సమస్యలపట్ల సిఎం సానుకూలంగా స్పందిస్తారని తెలిపారు. సామాజిక యాత్ర విజయవంతానికి సహకరించిన ప్రజలకు సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి గోరంట్ల మాధవ్, గ్రంథాలయ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్, లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్రగౌడ్, మునిసిపల్ చైర్మన్ రఘు, వైస్‌చైర్మన్ డి నజీర్ అహ్మద్ తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలలో భారీ 'వైకుంఠ' రద్దీ

పెద్దసంఖ్యలో భక్తుల నిరసన నినాదాలతో హోరెత్తింది. ఉదయం కొండపైకి చేరుకున్న గోవిందమాల భక్తులు, కాలినడక భక్తులు, సామాన్యభక్తులను దర్శనానికి అనుమతించ వద్దని పోవడంతో తమకు దర్శనం కల్పించాలని టిటిడికి వ్యతిరేకంగా నిరసనలు చేశారు. వైకుంఠ ఏకాదశి ఘడియలకు కొన్నిగంటల ముందు కొండపై భక్తులు ఆందోళనకు దిగడంతో అటు పోలీసులు ఇటు టిటిడి విజిలెన్స్‌సిబ్బంది తల లుపట్టుకోవాల్సి వచ్చింది. శనివారం నుండి వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో పాటు పదిరోజుల వైకుంఠద్వారా దర్శనాలకు టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీచేస్తామని, శుక్రవారం టోకెన్లు ఇవ్వబోమని టిటిడి అధికారులు అత్యుత్సాహంతో లక్షలాదిరూపాయలు వెచ్చించి ప్రకటనలు గుప్పించారు. అయితే ఈ ప్రకటనలు భక్తులు ఎవరూ గమనించేపరిస్థితి లేదనేది శుక్రవారం ఉదయం సంఘటనతో తేటతెల్ల మైంది. వైకుంఠం -2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఉన్న సామాన్యభక్తులకు దర్శనం కల్పించి ,మధ్యాహ్నం తరువాత సాధారణ సర్వదర్శనం భక్తులను అనుమతించబోమని టిటిడి అధికారులు ముందే చెప్పినా అవి భక్తులకు చేరలేదు. కొండకు చేరుకున్న వేలాదిమంది భక్తులు దర్శనం లేకపోవడంతో ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ దశలో ఏటిసి క్యూలైన్, ఎంబిసి ప్రాంతాల్లో రోడ్లపైనే తమిళనాడు, కర్ణాటక, తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు భైఠాయించి నిరసన చేపట్టడంతో టిటిడి యంత్రాంగం ఉరుకులు పరుగులు తీయాల్సి వచ్చింది.వివరకు టోకెన్లు లేని భక్తులను దర్శనానికి అనుమతించే విధంగా నచ్చచెప్పారు.

**భారీగా చేరుకున్న భక్తులతో కొండపై తంటాలు:** వైకుంఠద్వార దర్శనంలో భాగంగా శనివారం వైకుంఠ ఏకాదశి, ఆదివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాలు కావడంతో శనివారం వేకువజామున 1.35గంటలకు ఆలయంలోని వైకుంఠ ద్వారాలను తెరుస్తారు. ఇందుకు సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేసిన 45వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకున్న భక్తులు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు భక్తులు 20వేలమందితో బాటు శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు భక్తులు శుక్రవారం సాయంత్రానికి తిరుమలకు చేరుకోవడంతో విపరీతంగా రద్దీ కనిపించింది. టోకెన్లు కలిగిన భక్తులను వైకుంఠం–2 క్యూకాంప్లెక్స్‌లోనికి అనుమతించడంతో కంపార్టుమెంట్లు అన్నీ నిండి పోయాయి.నారాయణగిరి షెడ్లు నిండిపోయి అతిథి గృహాల వరకు వెలుపల క్యూలైన్లలో భక్తులు బారులుతీరారు. సుమారు 60వేలమంది వరకుభక్తులు తిరుమలలో ఉన్నారు.

**కొండపై విఐపిలు తాకిడి:** శనివారం వేకువ జామున వైకుంఠద్వార దర్శనం కోసం రాజ్యాంగపరిధిలోని విఐపిలు కూడా పెద్దసంఖ్యలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలకు క్యూకట్టారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు,తెలుగురాష్ట్రాల హైకోర్టుల న్యాయమూర్తులతో బాటు తమిళనాడు,కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, డిప్యూటీ స్పీకర్లు, ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, టిటిడి బోర్డు సభ్యులు, వారి కుటుంబసభ్యులు, ఎంఎల్‌సీలు భారీసంఖ్యలో తిరుమలకు రావడంతోటిటిడి వసతికల్పన విభాగం అధికారులు తలలుపట్టుకున్నారు. విఐపిలకు ప్రొటోకాల్ ఇవ్వాల్సిరావడం, సామాన్యభక్తులు కొండకు రావడంతో గదులు కేటాయింపులేక ,ప్రముఖుల నుండి చివాట్లు తినే పరిస్థితులు ఎదురయ్యాయి. ఓ దశలో కొందరు ప్రజాప్రతినిధులు తమకు నచ్చిన అతిథిగృహాలు గదులు కేటాయించాలని పట్టుబట్టడం కొంత ఇబ్బందికలిగించింది.2024 ఆంగ్ల నూతన సంవత్సరానికి ముందు ఈసారి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియలు రావడంతో విఐపిలు కూడా పోటెత్తారు. విఐపిలకు వైకుంఠద్వార దర్శనం చేయించ డానికి సుమారు ఉదయం 6గంటల వరకు క్యూలైన్లుసాగే పరిస్థితి ఉందనేది తెలుస్తోంది. టిటిడి అధికారులు, ఆలయ వర్గాలు విఐపిలను సంతృప్తిపరిచేలా కార్యాచరణ ఎలా అమలుచేస్తారనేది వేచి చూడాల్సిందే.

# నలుగురు దుర్మరణం

జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. దేవరాజుగట్టు సమీపంలోని జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి అదే సమయంలో త్రిపురాంతకం వైపు నుండి మార్కాపురం వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో వంద మీటర్ల వరకు నెట్టుకుంటూ వెళ్లింది. సమీపంలోని ఇనుపహోర్డింగ్ పోల్‌ను తట్టుకుని ఆటో ఆగిపోయింది. అప్పటికి ఆటోలో డ్రైవర్‌తో పాటు మరో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. వీరిలో మార్కాపురం పట్టణంలోని పూల ఘటన ప్రాంతం రక్తస్రావంగా మారింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న స్థానికులు 108కు సమాచారం అందించారు. పెద్దారవీడు ఎస్సై రాజ్‌కుమార్ సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మార్కాపురం డీఎస్పీ డి.వీరరాఘవరెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి దారితీసిన పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామానికి చెందిన ఎనిగల చిన్న గురవయ్య,



శుక్రవారం ఆటోను ఢీకొన్న కారు ఇదే

సుబ్బయ్య కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ షేక్ బాబు(46), ఆటోలో ప్రయాణిస్తున్న త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామానికి చెందిన ఎనిదెర అభినవ్(12) మృతి చెందారు. వీరితో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె గ్రామానికి చెందిన ఉప్పలపాటి దానియేలు, దూపాడు చెందిన ఎనిదెర రత్నతేజ, కర్నూలు జిల్లా బి.తాండ్రపాడు మండలంకు చెందిన మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కడప కాలనీకి చెందిన ఎండ్లూరు మైదిలి, అదే జిల్లాలోని బేతంచర్లకు చెందిన షేక్ మునీఠ్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రులందరికి కాళ్లు, చేతులు విరిగిపోయాయి. శరీర భాగాలన్ని దెబ్బతినడంతో ఉమా దంపతులకు అభినవ్, రత్నతేజలు ఇద్దరు కుమారులు ప్రతి ఏడాది క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బిడ్డలకు కొత్త దుస్తులు కొనుగోలు చేసి ఇవ్వడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా మరో రెండు రోజుల్లో క్రిస్మస్ వేడుకలు ఉన్నందున వాటి కోసం ఆటోలో మార్కాపురం బయలుదేరారు. ఈ ప్రమాదంలో పెద్దకుమారుడు అభినవ్ చనిపోగా రత్నతేజకు రెండు కాళ్లు విరిగిపోయి తీవ్రంగా గాయపడ్డారు. మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం రత్నతేజను ఒంగోలు కు తరలించారు. ఇద్దరు కుమారుల్లో ఒకరు చనిపోయి, మరొకరు తీవ్రంగా గాయపడటంతో తల్లిదండ్రులు గురవయ్య, ఉమాలు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రమాద స్థలంలో వారి రోదనలు చూపరులను సైతం కలిచివేశాయి. సంతోషాన్ని నింపుతుందన్న ప్రయాణం విషాదాన్ని నింపుతుందని ఊహించలేకపోయామంటూ రోదించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై ఇసి బృందం చర్చలు

వ్యవహరించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశంపైనా చర్చ జరుగుతోంది. ఏపీ, ఒడిశా, సిక్కిం, ఆరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై ఈ సీ మార్గదర్శకాలు విడుదల చేసింది వాటిని ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారులు, సీఎస్‌లకు పంపింది . బదిలీలు, పోస్టింగులకు సంబంధించిన నివేదికను జనవరి 31లోగా తమకు సమర్పించాలని ఈసీ ఆదేశించింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 439709
2nd Prize Rs.7000/- 64516
3rd Prize Rs.3500/-
07555 12386 20598 22264 42065
47590 54447 62880 81771 84123
4th Prize Rs.200/-
1161 2567 2849 3230 3706 6237 8096
8116 9265 9653
5th Prize Rs.100/-
1717 2527 3392 3425 5776 5910 7311
7638 8317 9313
6th Prize Rs.50/-
0102 1335 2367 3500 5531 7799 9094
0377 1404 2422 3705 5763 7840 9148
0382 1409 2534 3785 5863 7859 9248
0407 1576 2569 3795 5955 7868 9303
0432 1647 2625 3885 6239 8066 9451
0529 1648 2890 3916 6287 8255 9513
0555 1649 2912 4026 6572 8307 9626
0755 1782 2989 4412 6718 8318 9634
0766 1829 3095 4496 7005 8484 9744
0795 1834 3123 4531 7182 8568 9942
0916 1892 3150 4608 7234 8694
0960 1894 3258 4840 7327 8857
0978 2008 3346 4953 7402 8924
1090 2182 3468 4967 7440 8965
1242 2231 3494 5372 7755 8999

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 652345
2nd Prize Rs.7000/- 32533
3rd Prize Rs.3500/-
12439 21432 24366 38276 53849
71017 71844 72509 73792 94712
4th Prize Rs.200/-
0229 0642 0706 3446 4255 4880 5153
5651 7714 7801
5th Prize Rs.100/-
0024 2719 2749 3547 4543 4749 6298
6775 7912 9985
6th Prize Rs.50/-
0023 1998 3478 5178 6635 7773 9056
0214 2118 3541 5543 6704 7780 9133
0410 2184 3549 5551 6707 7792 9226
0432 2190 3670 5570 6720 7859 9373
0445 2274 3810 5847 6866 7925 9424
0519 2622 4052 5981 6906 7985 9500
0598 2768 4156 6018 7084 8001 9739
0630 2933 4159 6040 7185 8098 9787
0919 3004 4262 6041 7208 8152 9883
1086 3074 4359 6167 7312 8277 9948
1108 3204 4381 6202 7314 8344
1420 3247 4661 6208 7413 8455
1698 3292 4679 6395 7428 8629
1708 3371 5028 6436 7680 8799
1898 3410 5053 6445 7700 8996

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 956130
2nd Prize Rs.7000/- 46172
3rd Prize Rs.3500/-
01022 06909 28085 41008 42175
62642 68022 80458 85385 86816
4th Prize Rs.200/-
2236 4606 4837 4868 5120 7672 8185
9230 9328 9553
5th Prize Rs.100/-
0616 1378 2009 2336 3304 4473 4949
7370 8350 9275
6th Prize Rs.50/-
0057 1685 3121 4659 5892 6992 8487
0197 1846 3299 4671 5893 6998 8696
0425 1955 3303 4716 5937 7325 9096
0453 2107 3399 4796 5969 7348 9099
0454 2156 3665 4812 6194 7439 9303
0597 2180 3727 5101 6266 7450 9308
0630 2324 3762 5316 6277 7457 9785
0747 2340 3781 5341 6317 7479 9851
1098 2387 3826 5355 6371 7536 9913
1100 2557 4002 5546 6407 7624 9986
1133 2565 4402 5592 6527 7761
1277 2596 4443 5596 6572 8058
1417 2598 4524 5649 6672 8105
1515 2676 4580 5682 6857 8325
1678 2824 4628 5781 6864 8460

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 257399
2nd Prize Rs.7000/- 60891
3rd Prize Rs.3500/-
09970 26176 40545 57152 57788
63976 77065 83576 87795 96333
4th Prize Rs.200/-
0653 0824 3746 5268 5347 6609 6727
7579 8390 9923
5th Prize Rs.100/-
2868 3700 5003 5711 5875 6903 7041
8004 8338 8908
6th Prize Rs.50/-
0015 1199 3189 4602 6151 7308 8837
0016 1217 3208 4750 6301 7404 8936
0103 1488 3212 4873 6393 7434 9025
0185 1573 3223 4883 6463 7519 9098
0206 1636 3333 5236 6540 7532 9198
0273 1685 3406 5287 6568 7540 9231
0329 1709 3778 5305 6676 7819 9528
0445 1932 3889 5389 6776 8079 9653
0476 1939 3969 5656 6924 8241 9788
0628 1999 4176 5681 6934 8398 9893
0633 2217 4249 5695 6957 8547
0639 2535 4371 5713 6959 8573
0924 2809 4399 5742 7215 8581
0943 3005 4412 5893 7241 8606
1041 3175 4579 5927 7275 8607

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 144211
2nd Prize Rs.7000/- 10634
3rd Prize Rs.3500/-
23969 26174 47624 52466 56399
59951 64775 70692 75316 76815
4th Prize Rs.200/-
0237 1519 2395 4315 4731 4814 5282
6991 8018 9895
5th Prize Rs.100/-
0382 1398 1628 2261 4912 4977 5087
5591 6821 7526
6th Prize Rs.50/-
0032 1629 3772 5281 6893 8238 9151
0099 2009 3800 5417 7005 8472 9173
0306 2258 3924 5502 7129 8497 9184
0329 2512 4038 5523 7220 8532 9235
0519 2574 4328 5525 7226 8646 9517
0660 2621 4383 5789 7265 8677 9599
0752 2937 4426 5810 7548 8711 9620
0785 2992 4458 5851 7586 8776 9692
0792 3059 4633 5915 7615 8782 9819
0957 3237 4647 5946 7699 8791 9903
1263 3296 4724 6020 7734 8813
1329 3460 4727 6070 7816 8827
1402 3578 4878 6303 7867 8888
1523 3605 4943 6743 7946 9004
1534 3630 4945 6747 8190 9135

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 214402
2nd Prize Rs.7000/- 08977
3rd Prize Rs.3500/-
12144 15668 20916 32688 44727
51475 53595 57573 80250 85838
4th Prize Rs.200/-
0269 0370 0733 3847 4098 5138 7116
7684 8886 9285
5th Prize Rs.100/-
0494 3118 3793 3852 4864 6112 6144
6656 9007 9446
6th Prize Rs.50/-
0006 1099 3057 4706 6073 7233 9071
0007 1173 3284 4707 6148 7374 9090
0008 1317 3317 4747 6290 7710 9211
0307 1372 3433 4834 6316 7736 9270
0378 1702 3443 4974 6348 7791 9381
0665 1721 3571 4989 6407 7837 9421
0678 1875 3737 5089 6503 8108 9444
0715 1928 3740 5112 6546 8110 9526
0746 2064 3962 5208 6703 8379 9739
0765 2412 4024 5280 6924 8523 9874
0816 2419 4366 5523 6934 8762
0907 2443 4374 5548 6953 8892
0940 2482 4425 5564 6970 8904
1023 2695 4530 5573 7058 8914
1076 3018 4621 5643 7076 8925

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 777122
2nd Prize Rs.7000/- 72273
3rd Prize Rs.3500/-
04427 16828 18308 36955 38966
42511 70733 80346 93033 97117
4th Prize Rs.200/-
0632 1914 2764 2884 3321 4728 7959
8023 9277 9311
5th Prize Rs.100/-
1533 1597 4701 5338 6431 7038 7913
9201 9365 9807
6th Prize Rs.50/-
0038 1451 2573 4463 5843 8062 9590
0040 1494 2955 4773 5967 8155 9644
0092 1590 3056 4951 6057 8537 9659
0115 1756 3346 4960 6100 8725 9682
0131 1758 3421 5028 6416 8782 9699
0234 1804 3568 5043 6492 8850 9711
0241 1962 3582 5059 6984 8945 9772
0243 2050 3757 5139 7059 8989 9788
0270 2121 3770 5297 7082 9007 9825
0700 2135 3796 5442 7139 9139 9913
0916 2150 3844 5525 7304 9271
0966 2165 3895 5533 7376 9344
1018 2364 4130 5604 7617 9385
1034 2457 4227 5664 7967 9390
1176 2571 4278 5768 8018 9400

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 347673
2nd Prize Rs.7000/- 11216
3rd Prize Rs.3500/-
02331 08645 19043 20061 22614
24838 26282 48007 78996 90097
4th Prize Rs.200/-
0015 0326 0689 2462 3289 3532 3564
4521 6983 8171
5th Prize Rs.100/-
0030 1783 2422 2667 3272 3710 7536
7893 8013 8904
6th Prize Rs.50/-
0084 2195 3799 5223 6943 7721 9146
0143 2362 3812 5292 6955 7832 9181
0214 2580 3966 5350 6970 7837 9194
0268 2704 4052 5453 7126 7909 9353
0401 2741 4148 5513 7128 8026 9401
0604 2770 4229 5687 7131 8390 9559
0696 2832 4239 5936 7252 8403 9580
0858 2984 4240 6020 7262 8418 9675
0950 3107 4390 6028 7310 8527 9702
1061 3144 4499 6080 7431 8545 9832
1729 3249 4563 6212 7467 8661
1751 3383 4599 6294 7471 8794
1860 3406 4667 6313 7505 9046
1884 3486 4870 6476 7534 9085
1983 3651 5076 6712 7619 9129

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 523917
2nd Prize Rs.7000/- 65444
3rd Prize Rs.3500/-
07376 07414 08378 21889 29851
32014 34944 47934 72309 99007
4th Prize Rs.200/-
0724 1207 2822 3205 3921 4662 4812
5274 7049 9378
5th Prize Rs.100/-
0422 3898 4095 4574 6584 6800 8265
8997 9085 9197
6th Prize Rs.50/-
0089 1131 2632 3776 5523 6966 8608
0212 1165 2713 3786 5572 7006 8688
0225 1283 2740 3983 5584 7070 9063
0249 1427 2776 4175 5788 7177 9442
0321 1434 2866 4242 6127 7319 9447
0645 1454 2911 4260 6159 7334 9453
0732 1695 2967 4450 6165 7473 9589
0745 1919 3092 4636 6189 7742 9630
0809 2076 3133 4687 6379 8114 9655
0867 2234 3439 4714 6397 8172 9991
0903 2236 3602 4786 6451 8213
0923 2443 3634 4873 6456 8321
1008 2464 3690 4894 6660 8418
1011 2549 3710 5191 6672 8466
1077 2575 3720 5374 6865 8577

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 846478
2nd Prize Rs.7000/- 62591
3rd Prize Rs.3500/-
07634 17980 26408 37152 39065
41475 79345 80615 95275 97688
4th Prize Rs.200/-
0265 0553 1164 2830 3703 4654 5348
5926 7126 7851
5th Prize Rs.100/-
1577 3007 3408 4203 4468 4811 5870
6366 6722 9513
6th Prize Rs.50/-
0051 2077 3918 5156 6841 8264 9512
0062 2196 3992 5229 6885 8295 9589
0117 2202 3993 5859 7004 8363 9670
0335 2234 4120 5876 7015 8386 9722
0448 2403 4182 5910 7064 8435 9774
0676 2542 4237 6045 7142 8525 9797
1161 2700 4247 6173 7218 8535 9840
1165 3005 4307 6256 7572 9018 9950
1193 3221 4456 6285 7586 9033 9978
1387 3353 4506 6356 7598 9088 9985
1672 3479 4722 6392 7680 9100
1699 3590 4911 6402 7955 9153
1842 3769 4920 6429 8004 9166
1962 3784 4968 6667 8228 9218
2052 3852 5146 6790 8229 9262

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 315834
2nd Prize Rs.7000/- 37509
3rd Prize Rs.3500/-
15387 26375 48370 59188 61128
61922 72675 83415 94209 94685
4th Prize Rs.200/-
2073 2289 2537 4327 4364 5610 8104
8478 9374 9875
5th Prize Rs.100/-
0081 0573 0972 1045 1183 2024 6565
7039 8915 9435
6th Prize Rs.50/-
0220 1275 2566 4169 6345 8134 9500
0245 1389 2734 4609 6624 8139 9551
0251 1446 2768 4710 6897 8326 9609
0365 1534 3009 4799 7134 8450 9653
0614 1580 3153 5183 7231 8621 9721
0628 1612 3209 5251 7256 8659 9764
0638 1739 3279 5304 7473 8736 9778
0738 1745 3603 5617 7574 8745 9874
0804 1924 3647 5938 7678 8835 9900
0833 2016 3654 6008 7751 8838 9945
0944 2274 3713 6113 7822 8856
1048 2297 3798 6131 7865 9212
1065 2478 4031 6211 8010 9349
1129 2509 4088 6227 8045 9412
1143 2533 4163 6315 8089 9476

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 836992
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
14498 14815 25694 36649 47601
58774 69953 71898 82483 93469
4th Prize Rs.200/-
0267 2272 2415 2527 2634 2911 5433
7192 8459 8721
5th Prize Rs.100/-
1291 1364 2048 5678 5755 6800 7907
8451 8646 8827
6th Prize Rs.50/-
0048 1563 3132 4598 5567 7608 9148
0061 1576 3159 4681 5617 7728 9183
0149 1630 3185 4706 5664 7878 9209
0361 1658 3210 4721 5833 7925 9336
0577 2154 3479 4754 5921 7972 9509
0608 2172 3489 4905 6072 8590 9526
0768 2206 3601 4907 6230 8598 9568
0863 2374 3607 4987 6392 8604 9597
0910 2507 3689 5070 6758 8679 9857
1104 2662 3840 5084 6760 8810 9986
1122 2681 3973 5117 6828 8881
1140 2695 4106 5268 6953 8899
1220 2744 4297 5371 7396 8921
1306 2842 4462 5524 7407 9071
1441 2917 4517 5566 7450 9137

# యువగళం పాదయాత్ర ఓ అట్టర్‌ఫ్లాప్ షో: పేర్ని నాని

**విజయవాడ,డిసెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిలోకేష్ యువగళం పాదయాత్ర ఓ అట్టర్‌ఫ్లాప్ షో అని రాష్ట్ర మాజీ మంత్రి పేర్నినాని ఏద్దేవా చేసారు. చంద్రబాబు సంపాదించిన పాపపు సొమ్ముతో ఈ యాత్ర చేసారన్నారు.శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ స్వయనా మేనమామ కొడుకు తారకరత్న చనిపోతే, పాదయాత్ర ఆపలేదన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్తే మాత్రం యాత్రను ఆపేసారన్నారు.ప్రజల కోసం పనిచేసే నాయకుడు సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ఆలోచిస్తాడన్నాడు,యువగళం పాదయాత్ర పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని బూతులు తిట్టారు. రాజకీయ లబ్ది కోసమే మొక్కుబడి యాత్ర చేసారు.సాయంత్రం సూర్యుడు దిగిపోయాక లోకేష్ బయటకు వస్తారు.తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలన్నదే చంద్రబాబు ఆలోచనన్నారు. పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు బేరాలు చేసుకున్నారన్నారు.చం ద్రబాబు అధికారంలో ఉండాలన్నదే పవన్ ఆరాటం,ఒకప్పుడు లోకేష్‌ను దొంగ అన్న పవన్ ఇప్పుడు ఎందుకు ఓటేయమని చెబుతున్నారన్నారు,పవన్ స్టార్ క్యాంపియన్‌గా ఉపయోగించుకోవాలను కుంటున్నారన్నారు.

# లోకేష్ అరెస్టుకు అనుమతి కోరిన సిఐడి

శం ముగింపు సందర్భంగా పలు మీడియా ఛానెళ్ళకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో లోకేష్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి,తాము అధికారంలోకి వస్తే చంద్రబాబుపై తప్పుడు కేసుల బనాయించడంతో పాటు రిమాండ్ విధించడం తప్పని ఆయన వ్యాఖ్యానించారు. ఏసీబీ న్యాయమూర్తికి దురుద్దేశాలను ఆపాదించే విధంగా లోకేష్ వ్యాఖ్యాలున్నాయంటూ సీఐడీ తన మెమోలో పేర్కొంది. స్కిల్ స్కామ్, ఐఆర్‌ఆర్, ఫైబర్‌నెట్ స్కామ్ తదితర కేసుల్లో అప్పటి సీఎం చంద్రబాబు ఆ హోదాలో నిబంధనలను ఉల్లంఘించి అవినీతికి పాల్పడ్డారని, తమ అభ్యంతరాలు పట్టించుకోలేదని టీడీపీ ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారులు న్యాయమూర్తి ఎదుట 164 సీఆర్పీసీ కింద వాంగ్మూలం ఇచ్చారు.ఇలా వాంగ్మూలం ఇవ్వడాన్ని నారాలోకేష్ తప్పుపడుతూ వ్యాఖ్యలు చేసారు.కొందరు సీఐడీ అధికారులు వారిని బెదిరించి వాంగ్మూలం ఇప్పించినట్లు ఆరోపించారు.తాము అధికారంలోకి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లోకేష్ పరిస్థితిని గమనిస్తే అధికారులను బెదిరించి కేసు దర్యాప్తుని పక్కదారి పట్టించాలని లోకేష్ ఉద్దేశంగా సీఐడీ మెమోలో పేర్కొంది.గతంలో లోకేష్ జారీ చేసిన 41ఏ నోటీసుల్లో పేర్కొన్న షరతులకు క్రైం ఇన్ విరుద్ధమని సీఐడీ తన మెమోలో పేర్కొంది.రెడ్‌బుక్ పేరుతో చేస్తున్న ప్రకటనలు సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాలని కోర్టును కోరింది,ఐఆర్‌ఆర్ కేసులో గతంలోనే సీఐడీ లోకేష్‌కు 41ఏ కింద నోటీసులు ఇచ్చింది.ఇప్పటికే 2 సార్లు లోకేష్ విచారణకు హాజరయ్యారు.ఐఆర్‌ఆర్ కేసులో ఏ14గా లోకేష్ ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై సీఐడీ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది.

# ముప్పులేదు..అజాగ్రత్తవద్దు

ఉంచుతున్నామన్నారు.ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కుడా అందుబాటులో ఉన్నాయన్నారు.అవసరమైన మందులు కుడాఆ అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వపరంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధం చేస్తున్నామన్నారు.పీఎస్‌ఏ ప్లాంట్లు నడిపి సత్వర వినియోగాని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,56,741 ఆక్సిజన్ బెడ్లు సిద్ధంగా ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. కోవిడ్ ఇన్‌ఫెక్షన్లు ఉన్న వ్యక్తులకు,టీకాలు వేసిన వ్యక్తులకు కూడా వ్యాధి సోకే అవకాశం ఉన్నందున గతంలో కోవిడ్ బారిన పడినవారిపై దృష్టి పెట్టామన్నారు..ఇది ఇంతకు ముందు కరోనా మాదిరి ప్రభావం చూపిస్తుందని కానీ. ఎక్కువ మందికి వస్తుందని కాని ఇప్పటి వరకు వైద్యశాస్త్ర పరంగా ఎటువంటి ఆధారాలు లేవు. జ్వరం లేదా చలి దగ్గు, తలనొప్పులు, శ్వాస ఆడకపోవుట, సర్ది లేదా ముక్కు కారటం, గొంతు మంట, అలసట మరియు రుచి లేదా వాసన కోల్పోవడం తిమ్మిరి మరియు అతిసారం లక్షణాలు రావచ్చు. కోవిడ్-19 ఉనికిలో ఉన్నంత కాలం, కొత్త వైవిధ్యాలు ఉద్భవించవచ్చని సిడిసి నొక్కి చెప్పింది. అయితే, ఈ వేరియంట్‌లలో ఎక్కువ భాగం మునుపటి వాటితో పోలిస్తే చాలా చిన్న మార్పులను కలిగి వుంటాయి. చాలా వరకు, ఈ కొత్త వేరియంట్‌లు పెద్దగా మన ఆరోగ్యంపైన ప్రభావం చూపవు. మాస్కులు, శానిటైజర్‌లు, కోవిడ్ డ్రగ్‌లు, కోవిడ్‌కు ఉపయోగించిన డయాగ్నొస్టిక్ టెస్టులు ఆర్‌టిపిసిఆర్, రాపిడ్ టెస్టులు దీనికి కూడా పనిచేస్తాయి. మీరు టీకాలు వేసుకున్నట్లయితే లేదా కోవిడ్ 19 ఇన్‌ఫెక్షన్ ముందు మీకు వచ్చి ఉంటే మీకు ఇమ్యూనిటీ ఉంటుంది. కావున మీరిద్దరూ సురక్షితంగా ఉన్నారు. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వైరస్ మీ వరకు వచ్చిన చిన్న సింప్టమ్స్ జలుబు మాదిరిగా వచ్చి పోతుంది. మరో మహమ్మారి వచ్చే అవకాశం లేదు. అధికారులు తెలిపిన సమాచారంతో సీఎం జగన్‌కు తెలిపారు.కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 ప్రమాదం లేనిదని ఎక్కడ అలసత్వం లేకుండా శోకితులను ఆదుకోవాలన్నారు.వారి కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 ప్రమాదం లేదనే కౌన్సిలింగ్ చాలా అవసరమన్నారు.ఈ వేరియంట్ వలన భయపడాల్సిన పనిలేదని వారికి కచ్చితంగా వివరించాలన్నారు.ఇక వేరియంట్ విస్తరించకుండా ముందస్తు చర్యలపై దృష్టి పెట్టాలన్నారు.అత్యంత బలీయంగా ఉన్న గ్రామ,వార్డు సచివాలయాల వ్యవస్థను,విలేజీ క్లినిక్ వ్యవస్థను ముందస్తు చర్యల కోసం అప్రమత్తం చేయాలన్నారు.కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 లక్షణాలు,వాటిని నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వైఎస్సార్ విలేజీ క్లినిక్ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ఆస్పత్రులతో సహా ప్రతి ఆస్పత్రి కోవిడ్ చికిత్స కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యా తిరుమల కృష్ణబాబు,సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్వీఎల్ నరసింహం ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 23-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.7.12, భరణి రా.9.18,
వ.ఉ.7.05-8.39,
దు.ఉ.6.32-7.17
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. మొండి బకాయిలకు గాను గట్టి హామీ లభిస్తుంది.

**వృషభం :** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. వాహన యోగ సూచన

**మిథునం :** కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిణమిస్తాయి. కొత్త పెట్టుబడులను పెడతారు.

**కర్కాటకం :** పురాతన పుస్తక సేకరణ చేయడంలో అత్యంత మక్కువను కనబరుస్తారు.

**సింహం :** సంతాన విద్యా విషయాల గురించి వారి యొక్క ఉన్నతిని గురించి దీర్ఘాలోచనలు చేస్తారు.

**కన్య :** ఆర్థిక విషయ వ్యవహారాల పట్ల మెలకువతో వ్యవహరిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** రాజకీయ నాయకుల తోటి సఖ్యతను పెంచుకునే ప్రయత్నాలను చేస్తారు. నూతన వస్తు కొనుగోలు.

**వృశ్చికం :** వ్యాపార లావాదేవీలు లాభసాటిగా ఉంటాయి. పోటీ పరీక్షలలో పాల్గొనే అవకాశం ఉంది

**ధనుస్సు :** అధిక ధన వ్యయాన్ని గ్రహస్థితి సూచిస్తున్నప్పటికీ చెప్పుకోదగిన ఇబ్బందులు ఏర్పడవు

**మకరం :** గృహంలో వాస్తుపరమైన మార్పులను చేయాలని యోచిస్తారు. నూతన వస్తువుల కొనుగోలు.

**కుంభం :** మీ అంచనాల మేరకు మీరు తీసుకునే నిర్ణయాలు అమలు అవుతున్నట్లుగా భావిస్తారు.


**మీనం :** స్థిరత్వం దిశగా అడుగులను ముందుకు వేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-12Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:59 AM Page 1



# భక్తులకు పరమపవిత్రం 'వైకుంఠ ఏకాదశి'



**తొట్లంబేడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త** వైకుంఠ ఏకాదశి అనే పేరులోనే వైకుంఠ, ఏకాదశి అని రెండు పదాలు ఉన్నాయి. వైకుంఠ శబ్దం ఆకారాంత పుంలింగం. ఇది విష్ణువును, విష్ణువు ఉండే స్థానాన్ని కూడా సూచిస్తుంది. చాక్షుషమన్వంతరంలో వికుంఠ అనే ఆమె ... విష్ణువు వైకుంఠుడు అయ్యాడు. అదే కాక జీవులకు నియంత, జీవులకు సాక్షి, భూతాలు స్వేచ్ఛావిహారాన్ని అడ్డేవాడు. అని అర్థాలున్నాయి. ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారు. సూర్యుడు ధనస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం జరిగే మార్గం మధ్యం ఇది వస్తుంది. ఈరోజున వైకుంఠం వాకిళ్లు తెరచుకుని ఉంటాయని వైష్ణవాలయాల్లో గల ఉత్త ద్వారం వద్ద భక్తులు తెల్లవారు జామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈరోజు మహావిష్ణువు గరుడ వాహనారూడుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శన మిస్తాడు. ఈరోజే హాల హాలం, అమృ తం రెండు ఉద్భ వించాయి. ఈరోజునే శివుడు హాలాహలం మింగాడు. మహా భారత యుద్ధంలో భగ వద్గీతను కృష్ణుడు అర్జును నికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఈరోజు వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు ,ప్రసంగాలు ఉంటాయి. భక్తులు ఉపవాసం, జాగరణ, అటు తర్వాత జపం, ధ్యానం తదితరాదివి ఉంటాయి.

**పండుగ ఆచరించువిధానం:-** ఈరోజు పూర్తిగా ఉపవాసం ఉండాలి. తులసి తీర్థం తప్ప ఏదీ తీసుకోకూడదు. ద్వాదశినాడు అతిథి లేకుండా భుజించకూడదు. ఈనాడు ఉపవసించినవారు పాప విముక్తులవుతారంటారు. ఉపవాసం వల్ల జీర్ణాశయానికి విశ్రాంతి లభించడం ఆరోగ్యప్రదం. ఆధ్యాత్మిక సాధకుల ఆరోగ్య సుస్థిరతకు ఉపవాసమొక దివ్యాస్త్రం. ఔషధం సేవించేటపుడు అనుపానంగా చేయవలసిన పథ్యమే ఉపవాసం. ఉప అంటే దగ్గరగా, వాసం అంటే ఉండడం అని అర్థం. దైవానికి దగ్గరవ్వాలనేదే ఉపవాసంలోని ఆశయం. పూజ, జపం, ధ్యానం, లేదా ఉపాసన మొదలైన సాధనల ద్వారా మనసును మాధవునిపై లగ్నం చేయాలి. ఏకాదశి వ్రత నియమాలు..1.దశమినాడు రాత్రి నిరాహారులై ఉండాలి, 2. ఏకాదశి రోజు మొత్తం ఉపవాసం ఉండాలి. 3.అసత్యమాడరాదు. 4.స్త్రీ సాంగత్యం పనికి రాదు, 5.చెడ్డపనులు, దుష్ట ఆలోచనలు చేయరాదు.6.ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. 7.అన్నదానం చేయాలి. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగానున్నా, మహా విష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచి నాడనీ, తమ కథవినీ, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠ ప్రవేశం కల్పించాలని వారు కోరారు. అందుచేతనే ఆరోజును వైకుంఠ ద్వారాన్ని తలపించేవిధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాలు ఉత్తరద్వారం గుండా వెళ్లి దర్శనం చేసుకుంటారు. తిరుమలలో కూడా ఈరోజున వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరచి ఉంచుతారు.

# చిక్‌జాజూర్ పాసింజర్ జనవరి వరకు రద్దు

## - తిరుపతి-కదిరి దేవరపల్లి పాసింజర్ గుంతకల్లు వరకు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 22 ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్‌లో జరుగుతున్న ఇంజినీరింగ్ విభాగం పనుల కారణంగా ప్రస్తుతం గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య రద్దు చేసిన ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను జనవరి ఆఖరు వరకు రద్దు చేసిన రద్దును కొనసాగించడంతో పాటు, తిరుపతి- కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కదిరి దేవరపల్లి-గుంతకల్లు-కదిరిదేవరపల్లి మధ్య పాక్షికంగా రద్దు చేసిన రద్దు కూడా ఫిబ్రవరి 01 వరకు కొనసాగనున్నట్లు నైరుతి రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని సిద్దాపూర్- కారంగి- కదిరిదేవరపల్లి స్టేషన్లలో జరుగుతున్న యార్డు విస్తరణ, మరో రెండు అదనపు రైల్వే లైన్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి- తిరుపతి- కదిరి దేవరపల్లి మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి- గుంతకల్లు మధ్య పాక్షికంగా చేసిన రద్దును ఫిబ్రవరి 01 వరకు పాక్షికంగా చేసిన రద్దును కొనసాగిస్తున్నామన్నారు. తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07589 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 01 నుంచి 31 వరకు, గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07 590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 02 నుంచి ఫిబ్రవరి 01 వరకు చేసిన రద్దును పొడిగించారు. అలాగే గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను జనవరి 01 నుంచి 31 వరకు రద్దు చేసినట్లు తెలిపారు.

# తిరుమల సమాచారం

## ఆగమోక్తంగా తెరచుకున్న వైకుంఠద్వారాలు!

### - తెల్లవారుజామున 2గంటల నుండి ప్రముఖులకు వైకుంఠ దర్శనం



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా కలియుగవైకుంఠం ఏడకొండల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శనివారం వేకువజామున 1.35గంటలకు తెరచుకున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన శ్రీవారి ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 1.40గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచారు. ప్రత్యేక పూజలు చేసి తెల్లవారుజామున 2గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, కుటుంబసభ్యులు, బోర్డు సభ్యులు,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు ప్రముఖులు వారివారి కుటుంబాలతో కలిసి వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని లఘుదర్శనం కల్పించారు. ప్రముఖులందరూ ఎంతో భక్తిభావంతో పవిత్రంగా వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. వీరందరికీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం మేరకు దర్శనాలు చేయించారు. ముక్తిమార్గమైన వైకుంఠద్వార దర్శనాలను టిటిడి అధికారులు ప్రముఖులందరికీ చేయించిన తరువాత ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందిన భక్తులను అనుమతించారు. శుక్రవారం సాయంత్రం వరకు తిరుమలకు చేరుకున్న రాజ్యాంగపరిధిలోని సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ ,ఐపిఎస్ కేడర్ ప్రముఖులకు తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని వెంకటకళానిలయం, రామరాజనిలయం, సీతానిలయం, సన్నిదానం, గోవిందసాయి విశ్రాంతి గృహాల్లో కౌంటర్లు నిర్వహించి వసతి సౌకర్యంతోబాటు దర్శన టిక్కెట్లు అక్కడ నుంచే జారీచేయించారు. ఇక్కడ వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, రామకృష్ణ పర్యవేక్షణ చేశారు.

**- నేడు స్వర్ణరథం:**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన శనివారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

### - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కృష్ణ, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా, రాష్ట్రమంత్రులు అంబటి రాంబాబు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, డిప్యూటీ స్పీకర్ కొల్లువీరభద్రస్వామి కుటుంబంతో కలిసి శుక్రవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురం

**విజయవాడ.డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని రాజ్‌భవన్‌లో గౌవరనీయ గవర్నర్ వారిని మర్యాదపూర్వకంగా జ్వాలాపురం శ్రీకాంత్ కలిశారు. ప్రాచీన ఆలయ సంస్కృతి పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషికి తమవంతు సహకారాన్ని అందించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ గారిని ప్రభుత్వ సలహాదారులు దేవదాయ శాఖ జ్వాలాపురం శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పురాతన ఆలయాల పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను శ్రీకాంత్ గవర్నర్ గారికి వివరించారు.చారిత్రిక ఆలయాలను సంరక్షించడం ద్వారా భావితరాలకు హైందవ ధర్మ సంస్కృతిని అందించే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో కేంద్రం నుంచి అందవలసిన నిధుల సహాయం తో పాటూ, పురావసునత శాఖ అనుమతుల ద్వారా పురాతన అలయాలను మరమ్మత్తులు చేసేందుకు గవర్నర్ తమవంతు సహకారం అందించాలని జ్వాలాపురం శ్రీకాంత్‌విన్నవించారు. ముఖ్యంగా ద్రాక్షారమం, గుడిమల్లం వంటి రాష్ట్రంలోని పలు ఆలయాల పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధనపై పురావస్తు శాఖ అనుమతులు లభించాల్సి ఉందని, ఈ విషయంలో గవర్నర్ వారి ప్రమేయం ఉంటే త్వరగా ఫలితం ఉంటుందని శ్రీకాంత్ కోరారు.

# పాలిటెక్నిక్ కాలేజీల్లో 99 లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో 99 లెక్చరర్ పోస్టుల భర్తీకి ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 18 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఇంజనీరింగ్, నాన్ ఇంటజనీరింగ్ రెండు విభాగాల్లో లెక్చరర్ పోస్టులు ఉన్నట్లు పేర్కొంది. అలాగే గతంలోఇచ్చిన నోటిఫికేషన్‌కు సంబంధించి ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ పోస్టులకుజరిగిన రాతపరీక్షలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది.

## పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు



**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి** ఎస్టీ ఉద్యోగినిని వేధించిన వ్యవహారంలో జాతీయ ఎస్టీ కమిషన్ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు నోటీసులు జారీ చేసింది. 2024 జనవరి 2వ తేదీన ఢిల్లీలోని ఎస్టీ కమిషన్ కార్యాలయంలో హాజరు కావాలని ప్రవీణ్ ప్రకాష్‌ను ఆదేశించింది. ఇదీ జరిగింది. శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం అర్లి గ్రామానికి చెందిని పాలకొండ నిర్మల అనే కాంట్రాక్టు ఉద్యోగిని ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించారు. పాఠశాల సందర్శన సమయంలో తరగతి గదిలో తనను వేధించి, ఉద్యోగ విషయంలో ప్రవీణ్ ప్రకాష్ ఇబ్బందులకు గురిచేశారని ఆమె ఫిర్యాదు చేశారు. దీనిపై జాతీయ ఎస్టీ కమిషన్ స్పందించి ప్రవీణన ప్రకాష్ కు ఈ మేరకు నోటీసులు పంపింది వేధింపుల ఫిర్యాదుపై ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ ఎస్టీ కమిషన్ ప్రవీణ్ ప్రకాష్‌ను ఆదేశించింది. జిల్లాల పర్యటనలకు ప్రవీణ్ ప్రకాష్ వస్తున్నారంటే అధికారులు హడలిపోయేవారనే ప్రచారాలు సాగేవి. ఇలాంటి సమయంలో మహిళ ఫిర్యాదుతో ఆయనకు నోటీసులు జారీ చేయటం చర్చ నీయాంశమైంది.

# అక్కసుతోనే లోకేష్‌పై ప్రభుత్వం తప్పుడు కేసులు: బుద్ధా వెంకన్న

**అమరావతి, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పాదయాత్రతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారన్న అక్కసుతో తప్పుడు కేసులు పెట్టి ఆయన్ని జైలుకు పంపాలనే ఆలోచనలో సిఎం జగన్ ఉన్నారని ఉత్తరాంధ్ర ప్రాంత టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. రాజులసొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల సొమ్ము ఆయన సొంత మీడియా పాలవుతోందని , పేదలకు అందించే ఆర్థిక సాయానికి ఉత్తుత్తి బటన్లు నొక్కుతున్న సిఎం ఆయన సొంత పత్రికకు దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు.. శుక్రవారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడారు.. సిఎం తన పుట్టిన రోజుని ఆయన సొంత మీడియాకు పండుగరోజులా మార్చారన్నారు.

# మాస్టర్‌ప్లాన్ అమలుకు మీన మేషాలు: భక్తుల్లో అసంతృప్తి

## - ప్రణాళికల మార్పులతో కాలయాపన




**శ్రీకాళహస్తి,డిసెంబర్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ అమలు ప్రణాళికలతోనే సరిపోతుంది. గత ప్రభుత్వ హయాంలో దేవాదాయశాఖ అప్రూవల్ కూడా పొంది అమలు దశలో ఉన్న తరుణంలో ప్రభుత్వం మారింది.భక్తులు సమర్పించిన రూ.వంద కోట్లు భూసేకరణకు పంచిపెట్టారు.రెండు భవనాల సేకరణలో ఐదేళ్ళుగా కొనసాగుతున్న సందిగ్ధం ఓ మంచికార్యక్రమాలకే విఘాతంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరునికి భక్తి భావంతో భక్తులు సమర్పించిన రూ.100కోట్లు మాస్టర్‌ప్లాన్ అంటూ తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయంతో పప్పు బెల్లాల్లా దేవాదాయశాఖ భూసేకరణకు పంచిపెట్టారు.నష్టపరిహారాలు చెల్లించి నాలుగేళ్ళు గడిచింది. ఇంకా అధికారులు మీన మేషాలు లెక్కించుకుంటున్నారు.ఓ భవనానికి సంబంధించి నష్టపరిహారం చెల్లింపుకు చెక్ సిద్ధం చేసినా ఎందుకో దేవాదాయశాఖ అధికారులు బాధితునికి అందజేయటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తరుమకొస్తున్నాయి. ఇక మూడు నెలల పాటు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టలేరు. అడుగుడుగునా ఆలస్యం చోటు చేసుకుంటుంది.2016లో మాస్టర్‌ప్లాన్ అమలుకు అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రకటించారు. వంద కోట్లు నిధులు ఇస్తామంటూ ప్రకటించారు.కానీ కాణీఇవ్వలేదు. పైగా దేవాదాయశాఖయే భరించాలంటూ ఆదేశించారు.దాంతో దేవాదాయశాఖ రూ.120కోట్లు మొదటి విడతగా విడుదల చేసింది. ఇందులో 198 ఇళ్ళకు రూ.సుమారు 80కోట్లు నష్టపరిహారం చెల్లించి తొలగించి రెండున్నర సంవత్సరం గడిచింది. మాస్టర్‌ప్లాన్‌ను ప్రకటించిన ముఖ్యమంత్రి హయాంలో ఇక్కడ పవర్ ఫుల్ నాయకుడు పట్టించుకోలేదు. మాటలు, ప్రకటనలతో కాలం గడిపారు. ఈ పథకానికి సంబంధించిన బాధితుల్లో 6 గురు కమర్షియల్ కట్టడాలు కల్గిన వారు కోర్టును ఆశ్రయించారు.నలుగురి సమస్యలు పరిష్కరించారు.ఇక రెండు భవనాలకు సంబంధించిన వివాదంతో ఆగింది. 2019లో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి యువనాయకుడు బియ్యపు మధుసూధనరెడ్డి శాసనసభ్యుడుగా గెలిచారు. ఆయన ఆశయాలు, ప్రణాళికలు ఉన్నతమైనవి. అయితే ఆయన ఆలోచనలు ఆశయాలకు అనుగుణంగా దేవాదాయశాఖ అధికారులు పరుగులు తీయటం లేదు. ఆయన గెలిచినప్పటి నుంచి దేవస్థానం సారధ్యంలో అభివృద్ధికి సంబంధించి ఎన్ని సార్లు ప్రకటిస్తున్నా అధికారులు గడప దాటనివ్వటం లేదు. మాస్టర్ ప్లాన్ అమలుకు ఆయన చొరవ అంతా ఇంతా కాదు. కాళ్ళకు చక్రాలు కట్టుకున్నట్లు కోర్టుకు వెళ్ళిన వారి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి, దేవాదాయశాఖ కమిషనర్‌ల కార్యాలయాలకు చేతిలో ఫైళ్ళు పట్టుకొని తిరిగారు. కోర్టు నాశ్రయించిన వారిని ఒప్పించి, దేవాదాయశాఖ అధికారులను మెప్పించి నష్టపరిహారాలు ఇప్పించారు. కోర్టు కేసులను విత్ డ్రా చేయించారు. ఇందుకు ఆయన పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. అడ్డంకులను తొలగించి రెండేళ్ళు గడుస్తున్నా మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన అంశం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది, రెండేళ్ళ క్రితం దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి ఇక్కడ దర్శనం చేసుకున్నపుడు రూ.200కోట్లు నిధులు కేటాయించినట్లు వివరించారు.కానీ దేవాదాయశాఖ ప్రకటనలు ఆచరణలో అమలుకు నోచుకోవటం లేదు. శాసనసభ్యుడు ఎంత పరుగులు తీయాలన్నా, ఆయన పరుగులకు దేవాదాయశాఖ అందుకోలేకపోతున్నది. అభివృద్ధికి ఆయన యోచిస్తుంటే 'నిబంధనల ఉచ్చు'లో అధికారులు మీన మేషాలు లెక్కించుకుంటున్నారు. దేవస్థానం అభివృద్ధి పరుగులు నత్తనడకను మరిపిస్తున్నాయి. శాసనసభ్యుడు చరిత్రలో చిరస్థాయిగా అభివృద్ధి ఉండాలని భావిస్తుంటే అధికారులు ఆవగింజంతా ముందుకు సాగించటం లేదు.ఇదే పరిస్థితి దేవాంగుల మండపానికి కూడా చోటు చేసుకుంది. అయితే ఇక్కడ మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి అమలుకు ఓ భవనం శాపంగా మారింది. అయితే ఆ భవనం యజమాని తనకు నష్టపరిహారం చాలదంటూ మొండికేశారు. ఆతనితో ఎందుకో అధికారులు చర్చించటం లలేదు. ప్రాకారం నిర్మించనిదే మాస్టర్ ప్లాన్ సాధ్యం కాదు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నాలుగేళ్ళ క్రితం మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి రూపకల్పన చేసినపుడు 198 ఇళ్ళను సేకరించాల్సి ఉంటుందని అంచనా వేసారు. మొదట సన్నిధి వీధి వరకే అనుకున్నారు.కానీ ప్రతి సారి భూసేకరణ సాధ్యం కాదు కాబట్టి దీర్ఘకాలిక ప్రయోజనాలకు దృష్టిలో ఉంచుకున్న అప్పటి ఇఒ భ్రమరాంబ దిగువ సన్నిధి వీధిలో కూడా భూసేకరణకు పూనుకున్నారు. 3.54 ఎకరాల భూములను ఆలయం చుట్టూ సేకరించారు.వారికి నష్టపరిహారాలు చెల్లించారు.

ఖాళీ చేయించారు. బాధితులకు సొమ్ములతో పాటు దేవస్థానం నిర్మించిన షాపింగ్ కాంప్లేక్సుల్లో దుకాణాలను కేటాయించారు.మాస్టర్ ప్లాన్ అమలు జరగాలంటే ముందుగా ప్రాకారం నిర్మించాలి.ప్రకారం నిర్మించాలంటే ఓ న్యాయవాదికి సంబంధించిన భవనం సేకరించాల్సి ఉంటుంది.కాని ఆతను నష్టపరిహారం చాలందంటూ పేచీ పెట్టారు. భక్తుల సొమ్ములు భూసేకరణకు చెల్లించి అధికారులు చొద్యం చూస్తున్న సంఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే ఆలయ రూపురేఖలు మారిపోతాయి. భక్తులు సమర్పించిన రూ.వందకోట్లు భూసేకరణకు చెల్లించి చేతులు ముడుచుకొని కూర్చున్నారు.అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అరచేతిలో స్వర్గం చూపినట్లు ఇప్పటి వరకు కన్సల్టెంట్స్ ప్రణాళికలే ఇవ్వలేదు.శివరాత్రి తరువాత వేగం పంజుకుంటుందని ప్రకటిస్తున్నారు.మరి ఏంజరుగుతుందో ముక్కంటీశునికే ఎరుక.

# సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ 'జై భారత్' పార్టీ ఆవిర్భావం

## రాష్ట్రానికి ప్రత్యేక హోదాకోసం, దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికే పార్టీ

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ సంచలన నిర్ణయం తీసుకున్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ.మానవహక్కుల సాధ, ఏపీ ప్రత్యేక హోదా లక్ష్యంగా ఒక రాజకీయ పార్టీని ఆయన స్థాపించారు.విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లక్ష్మీనారాయణ నూతన పార్టీ ఏర్పాటును ప్రకటించారు.సమస్య పరిష్కారం కావాలంటే పరిపాలన అవసరమని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారన్నారు.ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానన్నారు.2019లో విశాఖలో లోక్‌సభకు పోటీ చేసామన్నారు.మూడు లక్షలమంది తనకు అండగా నిలిచారన్నారు.ఆ తరువాత తాను రాష్ట్రమంతటా పర్యటించానన్నారు. అన్ని వర్గాల ఆకాంక్షలను తెలుసుకున్నానన్నారు.వారి ఆకాంక్షలకు అనుగుణంగా జైభారత్ నేషనల్ పార్టీ ఏర్పాటు అయిందన్నారు.ఇది పెట్టిన పార్టీ కాదు,పుట్టిందన్నారు.రాజకీయాలంటే ప్రజలను మోసగించడమనే పరిస్థితుల్లో సుపరిపాలన అని నిరూపించడానికి ఈ పార్టీ వచ్చిందన్నారు. శ్రమతో అద్భుతాలను సృష్టించాలనే ఆలోచన పార్టీలకు లేనందున రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు.రాష్ట్రంలో ప్రత్యేక హదా కోసం తమ పార్టీ కృషి చేస్తోందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదాని తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో మన ప్రత్యేక హోదాను తెచ్చుకునే అవకాశం వచ్చినా ఎవ్వరు ఆ దిశలో ఎవ్వరు స్పందించలేదన్నారు.ఒకప్పుడు డాలరుతో మన రుపాయి ఉందన్నారు.ఇప్పుడు రుపాయిపై డాలర్ పెత్తనం చేస్తుందన్నారు.ఒకరు ఒకే నగరం అభివృద్ధి పేరిట డబ్బును దుర్వినియోగం చేసింది.రాష్ట్రంలో మానవ హక్కులు సరిగ్గా లేవన్నారు.ఉంటే తాము పార్టీ పెట్టామన్నారు.మన రాష్ట్రంలో నిరుద్యోగ కల్పన కోసం ప్రయత్నిస్తామన్నారు.గ్రామాల్లో ఆహార ఆధారిత పరిశ్రమలు పెడతామనా న్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి తమ పార్టీ చర్యలు చేసుకుంటామన్నారు.పాలసీల సరిగ్గా లేనందునే తాము నూతన విధానంతో యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు.వారసత్వ పార్టీలను వ్యతిరేకిస్తామన్నారు.కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలకు సురక్ష కల్పిస్తామన్నారు .ప్రజలకు భద్రత లేని పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు.ప్రజలు సురక్షితంగా ఉండటానిక తాము అండగా కల్పిస్తామన్నారు.ప్రజల్లో రేపటిపై ఆశ కల్పిస్తామన్నారు,మన పొరుగున ఉన్న భూటాన్ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. అర్ధబలం,అంగబలం లేనందున తాము నైతిక బలంతో ముందుకు వెళ్తామన్నారు.తాము ఎవ్వరికి గత పాలకులు అప్పులు చేసారన్నారు.తాము అప్పు తప్పుచేయమన్నారు. అప్పులు తీరుస్తామన్నారు. రాష్ట్రానికి బంగారు భవిష్యతును కల్పిస్తామన్నారు. చీకటి ఉండే దీపం వెలుగించమని అమ్మ చెప్పిందన్నారు.చీకటిలో ఉన్న రాష్ట్రంలో తమ పార్టీ చిరుదీపం వెలుగిస్తోందన్నారు.ప్రజలందరు తమ



వెంట పోయినా, పెత్తందారులు మారుతున్నా, ప్రజలు బానిసలుగా ఉంటున్నారన్నారు.ఈ పరిస్థితిని తాము తప్పిస్తామన్నారు.ప్రజలందరికి తాము మంచి చేయాలనుకుంటున్నామన్నారు. ఉపాధితో సహా ఏపిని అన్నిరంగాల్లో దేశంలో ముందంజన ఉంచుతామన్నారు.రాష్ట్రంలో వీళ్ళు తిన్నారు.వాళ్ళు తిన్నారనే ఆరోపణలు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగానికి కేవలం ప్రత్యేక హోదా లేకపోవడమేనన్నారు.తమ పార్టీ కచ్చితంగా ప్రత్యేక హోదాను సాధిస్తామన్నారు.మానవత్వాన్ని రక్షిస్తామన్నారు. ఉపాధి అవకాశాలతో పాటు అన్నిరంగాల అభివృద్ధికి అండగా నిలుస్తామన్నారు. గ్రామాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెడితే మన యువత పొరుగు రాష్ట్రాలకు వెళ్ళక్కరలేదన్నారు.విశాఖ పట్టణంలో జాబ్‌మేళా పెడితే 70శాతం మంది ఇంజనీర్లు వచ్చారన్నారు.అంటే రాష్ట్రంలో ఉపాధి లేకుండా పోయిందన్నారు.

# సిఎం జగన్‌కు '40 యేళ్ల ప్రజాజీవితం" అనే స్వీయరచన పుస్తకాన్ని అందించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు



విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి: ప్రజల దగ్గరకు వెళ్ళి వారితో మమేకమై పనిచేయడం ద్వారా పలు సామాజిక సమస్యలను పరిష్కరించడానికి అవకాశం దక్కుతుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం మంచి నేటి తరాలకు మార్గదర్శనం, స్ఫూర్తిదాయకమవుతుందన్నారు. రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు తన ప్రజాజీవితంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా చట్టసభల్లో వివిధ అంశాలపై చేసిన ప్రసంగాలతో "40 ఏళ్ళ ప్రజాజీవితం" పేరుతో రూపొందించిన పుస్తకం ప్రతిని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మంత్రి ప్రసాదరావును అభినందించారు.కచ్చితంగా ఈ పుస్తకం యువతరానికి ఒక గైడ్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు.పలు అంశాలపై చట్టసభలో మాట్లాడట సహజమని,అయితే సభలో ప్రస్తావించే అంశాలపై అవగాహన కలిగి ఉండటం,అందుకు సంబంధించి అధ్యయనం చేయడం చాలా గొప్పవిషయమన్నారు.ధర్మాన మంచి వక్త,రచయిత కావడం ప్రశంసనీయమన్నారు.ఈ పుస్తకం కచ్చితంగా ప్రతి ప్రజా ప్రతినిధికి అందచేయాలన్నారు.సుదీర్ఘ రాజకీయానుభవాలను, పోరాటాల పూర్వంశాలపై ప్రతి వారు స్పందించి రచనలు చేస్తే అవి భావితరాలకు ఆదర్శనీయమవుతాయన్నారు.ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.

# ఎసిబి వలకు చిక్కిన అవినీతి చేప

## - రైతు పొలంలో బోర్ కనెక్షన్ కోసం లంచం డిమాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి చెమటోడ్చి పంటలు పండించే రైతన్న తన పంట పొలంలో వ్యవసాయ నీటి బోరు విద్యుత్ కనెక్షన్ కోసం కాళ్ళు అరిగేలా తిరగ్గా విద్యుత్ శాఖాధికారులు లంచం అడగటంతో ఆ రైతు ఏసిబి అధికారులను ఆశ్రయించి అవినీతి చేపను పట్టించిన సంఘటన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం మారేడుబాక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏసిబి అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య తెలిపిన వివరాలు ప్రకారం.. దుళ్ళ గ్రామానికి చెందిన ముల్లపూడి శ్రీనివాసరావు తన మామయ్య ముత్యాల గోపాలకృష్ణకు గ్రామంలో వ్యవసాయ భూమి ఉందని నీటిపారుదల సౌకర్యం లేకపోవడంతో తన మామ పంట పొలంలో బోర్ వేయడానికి విద్యుత్ అధికారులను ఆశ్రయించారని, వీటికి సంబంధించిన ఎస్టిమేషన్ వేయడానికి దరఖాస్తు ప్రాసెస్ చేయడానికి సబ్ ఇంజనీర్ ప్రసాద్ రూ.70వేల రూపాయలు లంచం అడగడం జరిగిందని తెలిపారు. నెలలు గడుస్తున్నా ఎస్టిమేషన్ స్లిప్ ఇవ్వకపోవడంతో ఈ విషయాన్ని రాజమండ్రి ఏసీబీ అధికారులకు రైతు శ్రీనివాస్ ఫిర్యాదు చేశారని చెప్పారు. అడిషనల్ ఎస్పీ సౌజన్య పథకం ప్రకారం శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఏసీబీ అధికారులు సబ్ స్టేషన్ వద్ద మాటు వేసి ముందుగా రూపొందించిన పథకం ప్రకారం ముళ్ళపూడి శ్రీనివాసరావు రూ.70వేల రూపాయలు నగదు సబ్ స్టేషన్‌లో ఉన్న సబ్ ఇంజనీర్ ప్రసాద్‌కు అందజేశారు. వెంటనే ఆయన తన డైరీలో ఆ నగదు పెట్టుకోవడం జరిగిందని ఊహించని రీతిలో మెరుపు దాడి చేసిన అడిషనల్ ఎస్పీ సౌజన్య రెడ్ హ్యాండెడ్‌గా లంచం తీసుకున్న ప్రసాద్‌ను డబ్బుతో సహా పట్టి వేశామని తెలిపారు. ఈ సంఘటన మండపేటలో సంచలనం రేకెత్తించింది.

వార్త

ఉపయోగపడని శాంతి కంటే, ఉపయోగకరమైన సంఘర్షణ మేలు.

-గోర్కీ

# ప్రజలు బాధితులేకాదు భాగస్వాములు కూడా!

**అధికా రుల పరిస్థితి కూడా అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవ హరిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడు ఇలాంటి అధికారులకు చుక్కలు చూపెడుతున్నారు. ఇలాడబ్బు, మద్యం లాంటి ప్రలోభాలతో రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. నేరచరితులు, మోసగాళ్లు, రౌడీలను ఎన్నుకున్న ప్రజలు బాధితులమే కాదు. భాగస్వాములం కూడా అనే వాస్తవాన్ని గుర్తిస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

మరణించిన తర్వాత అందరూ కీర్తిశేషులుకాలేరు. కీర్తించ దగిన వారే కీర్తిశేషులు. ఆ కీర్తిని సంపాదించుకోవడం కోసం అహర్నిశలు కృషి చేయడమే కాదు సర్వం త్యాగం చేసిన వారెందరో ఉన్నారు. అలాంటివారు తనువు చాలించి దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అలాంటివారినిమరచిపోలేం. కొందరు రాజకీయ నేతలైతే వారందించిన సేవలతో ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రజా సేవలోనే కాదు వారి వేషభాషల్లోనూ నడవడికలోనూ, వ్యవహారశైలి లోనూ ఎంతోహుందాగా ఉండేందుకు తాపత్రయపడేవారు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా, క్రమశిక్షణతో నడుచుకునేందుకు నిరంతరం ప్రయత్నించేవారు. బంధు, మిత్రప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారు కాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువు లకు సహాయపడాలనే కోరిక కొందరి నేతల్లో ఉన్నా బయ టకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి నేత లకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అన్ని రంగాలతోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైంది. రాజకీయాలకు ఒకఅర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఆడబ్బు సంపాదించేందుకు ఈవ్యాపారం, ఆ వ్యాపారం అనికాదు. ఎక్కడ లాభాలుంటే అక్కడే వాలిపోతున్నారు. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమే కాదు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులు అవుతారని కచ్చితంగా పాలకులు వ్యాపారాల్లో అడుగులిడరాదని చాణ క్యుడు ఆనాడే చంద్రగుప్తుడికి ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీతదాటితే ధరలు పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పు డు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలు ఉన్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతి ఏమి టనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటిప్రభువులు వ్యాపారం చేసేవారు కాదు. తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు అంతగా కన్పించదు. రాజులు పోయారు. రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపో యారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదటిరోజుల్లో రాజ కీయాల్లో విలువ పాటించేవారు. పదవివస్తే అదొక బాధ్యతగా భావించే వారు. ప్రజాసొమ్ముకు తాము కాపలాదారులమనే విష యాన్ని ఎప్పుడూ విస్మరించేవారు కాదు. అందుకే ఎంతో మంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు కీలక మైన మంత్రిపదవులు, ముఖ్యమంత్రిత్వం నిర్వహించినా జాతీయస్థాయిలో ప్రతిష్టాకరమైన పదవులను అలంకరిం చినా చివరకు తమకంటూ ఏమీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకొనిపోయారు. అలాంటి నేతలు ఎంద రో ఉన్నారు. జాతీయస్థాయిలో సర్దార్‌వల్లభ్ భాయ్‌పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి ఎందరో మహానుభావులు. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఎందరో ఉన్నా టంగుటూరి ప్రకాశం పంతులు, సంజీవయ్య లాంటి తదితరులు ముందువరసలో ఉంటారు. ముఖ్య మంత్రిగా పనిచేసినా ఎలాంటి అవినీతి, ఆరోపణలకు అవక తవకలకు అవకాశం ఇవ్వకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే సంజీ వయ్య కూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత కొందరు సీనియర్ నేతలు ఢిల్లీ నుండి సంజీవయ్య ఇంటికి వచ్చివెళ్లి ఒక చిన్న పూరిగుడిసెలో ఉన్నఆయన తల్లికి కుమారుడు సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని సమాచారం ఇచ్చి శుభాకాంక్షలు

ఒక్క మాట

తెలిపితే 'మా వాడికి జీతం ఏమైనా పెరుగుతుందా? ఈ కట్టెల పొయ్యి పోయి బొగ్గు పొయ్యి అయినా వస్తుందా' అని ఆ తల్లి అన్నమాటలతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయా రు. అంతటిస్థాయి కాకపోయినా వావిలాలగోపాల కృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటివారిని ఎందరినో ఉదహరిం చవచ్చు. ఇప్పటికి కూడా ఎందరో నేతలు కటికదరిద్రాన్ని అనుభవిస్తున్నారు. శాసనసభ్యులుగా రెండు, మూడుసార్లు ప్రాతినిధ్యం వహించినా కేవలం పెన్షన్‌తప్ప మరే ఆదాయం లేని వారు కూడా లేకపోలేదు. కానీ రానురాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. ఎన్నికలు ఒక వ్యాపారంగా రూపాంతరం చెందాయి. డబ్బు, అంగబలం లేనివారు ఆ వైపు చూసే పరిస్థితే లేకుండాపోయింది. ముందు పెట్టుబడి, ఆ తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా రాజకీయమే ఒక విషవలయంగా మారిపోయింది. రానురాను ఇది పెరిగిపో తున్నది. అసలు వ్యాపారాలను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలు దోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడా ల్సిన అధికారాలు ఉన్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారు తుందోనని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజా ప్రతినిధులకు కొన్ని నియమ, నిబంధనలు చట్టంలో పొందు పరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏపోస్టులో కానీ ఏ కాంట్రాక్టులో కానీ ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. ఆ నిబంధనలు నేటికీ అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా తీసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే అక్కడ ముందుగా వాలిపోయే ది కొందరు రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలక పదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగాకాకపోయినా మిత్రుల పేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. లాభాలు అధికంగా ఉన్నవాటినే దక్కించుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపో యినా ఇది రానురాను పెరిగిపోతున్నది. పెట్రోలు పంపులు, గ్యాస్ డీలర్‌షిప్‌లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, చివరకు మద్యం లాంటి వ్యాపారాల్లో కూడా భాగస్వాము లైపోతున్నారు. ఇక కన్‌స్ట్రక్షన్ కంపెనీలను చూడండి ఏ నాయకుడిదో ప్రజలందరికి తెలుసు. ప్రభుత్వం కేటా యించే గోదాములు తీసుకోండి అదేకాదు ఏ బడావ్యాపా రాన్ని అయినా తీసుకోండి అందులో పరోక్షంగా పెద్దల పాత్ర కన్పించకపోదు. వాటిలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేరు. విద్యాసంస్థలు ఎవరివి? ఎవరి పేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుతున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా చెప్తారు. వాటిలో అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకోగలుగుతారా? ఈధోరణి ఇలాగే పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన అపార అనుభవం ఉన్న వ్యాపారసంస్థలు సైతం వీటితో పోటీపడలేకపోతున్నాయి. రాజకీయ నేతల అండదండలు లేకుండా వ్యాపారాలు నడ వని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పోని అధికా రంలో ఉన్నవారికి దక్షిణతాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకుంటే ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం అయితే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారు లు చుక్కలు చూడాల్సివస్తుంది. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ఐడిలు, ఇన్‌కమ్‌టాక్స్‌దాడులంటూ వేధిం పులు మొదలవుతాయి. ఈ పరిస్థితుల్లో కొందరు సంపన్ను లు భారత పౌరసత్వాన్ని వదులుకొని ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బు చెల్లించి మరీ ఆదేశ పౌర సత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలన్నవారి సంఖ్య రానురాను పెరి గిపోతున్నది. 2015-19లో ఏకంగా ఆరులక్షల డెబ్బైఆరు వేల మంది మన భారతీయులు దేశపౌరసత్వాన్ని వదులు కొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ప్రకటించారు. రెండు దేశాల్లో ఏకకాలంలో కలిగి ఉండేందుకు మన రాజ్యాంగం అనుమ తించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాలను వదులుకుంటున్నారు. అధికా రుల పరిస్థితి కూడా అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్ర మాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవ హరిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడు ఇలాంటి అధికారులకు చుక్కలు చూపెడుతున్నారు. ఇలాడబ్బు, మద్యం లాంటి ప్రలోభాలతో రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. నేరచరితులు, మోసగాళ్లు, రౌడీలను ఎన్నుకున్న ప్రజలు బాధితులమే కాదు. భాగస్వాములం కూడా అనే వాస్తవాన్ని గుర్తిస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు. ●

# అప్రమత్తతే పరమౌషధం!


జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలం దరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా లక్షలాది కోట్ల రూపా యలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. నేటికీ దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరి స్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందు బాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చులో దాదాపు డెబ్బైశాతంపైగా మందుల కొనుగోళ్లకే వ్యయం చేస్తున్నారు. ఈ మందుల్లో నాసి రకం, నకిలీవీ జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకుపోతు న్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదు అవుతుంటే అంతకురెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోట్లుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఇలా నకిలీ మందులు వాడడం వల్ల ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. నాసి రకం మందులు వాడటంతో గతంలో ముంబయిలో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభా గాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూ పుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొ న్నారు. కానీ ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనను పాల కులు పట్టించుకున్నట్టు కన్పించదు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా, ఉపయోగించిన మందులు కారణమా అర్థం కాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందు లతో రోగాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దానితో రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నా డు. అసలు వైద్య, ఆరోగ్య విషయంలో నిర్దిష్ట ప్రణాళిక ముందుచూపులేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపు రిస్తున్నాయి. మొన్న మూడేళ్ల క్రితం కరోనా వ్యాధి విజృం భణ సమయంలో మనదేశంలో వైద్యవ్యవస్థ డొల్లతనం స్పష్టంగా బయటపడింది. మందుల సంగతి దేవుడెరుగు. కనీస మౌలికవసతులు లేక ప్రాణవాయువు అందక, ఎందరో అసువులు బాశారు. ఆ సమయంలో కూడా నకిలీ మందుల విజృంభణ అదుపు లేకుండా పెరిగిపో యింది. ముఖ్యంగా భారత్‌లో ఐదులక్షల మందికిపైగా ప్రాణాలను పొట్టనపెట్టుకున్నది. డెల్టావైరస్ విరుచుకు పడినప్పుడు పడకలు, ఆక్సిజన్ సిలిండర్ల కొరతతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మూడేళ్లల్లో కూడా నకిలీ మందులు వీరవిహారం చేశాయి. ఇప్పుడు మళ్లీమరో కొత్తరూపం జెఎన్-1 రకం వైరస్ వెలుగుచూడ డంతో కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ఇది అంత ప్రమాదకరం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అభిప్రాయపడుతున్నా రానురాను వ్యాధి విస్తరిస్తుం డడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ వైరస్ విషయంలో ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోకపోయినా పరిస్థితులు చేయి దాటిపోయే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. మరొక పక్క డెంగ్యూ, మలేరియా, జ్వరాలు మానవాళిపై పంజా విసురు తున్నాయి. డెంగ్యూ ద్వారానే యేటా ప్రపంచ వ్యాప్తంగా నలభైకోట్లమంది ఈ వ్యాధిబారిన పడుతున్నా రని, అందులో నలభైవేలమంది అసువులు కోల్పోతు న్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. ఈ యేడాది కూడా దాదాపు లక్ష కేసులకు పైగా నమోదయ్యా యి. వంద మందికిపైగా మరణిం చినట్లు చెప్తున్నా అది. కార లెక్కలకు అందని ప్రాణాలెన్నో ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఇక వైద్యం విషయం లో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం టీకా లేక పోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్టుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరని చెప్పొచ్చు. ఇక దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం అందుబాటులో లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చే వారు తక్కువ సంఖ్యలో లేరు. అర్హతలేని వైద్యుడు చేసే ఇలాంటి చికిత్సలతో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలి లో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరుగు తుండడం ఆందోళన కలిగించే అంశం. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులను ఎదుర్కోబోతు న్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాల కులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి. అంతేకాదు ప్రజారోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వం మీదనే వదలకుండా వ్యాధులు సోకకుండా డాక్టర్ల సలహాను పాటించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉంది. సోకిన తర్వాత చికిత్సకు పరుగులిడేకంటే అసలు ఆ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు పాటించాలి.

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.




బ్లైజ్ పాస్కల్

# కలకలం సృష్టిస్తున్న కరోనా వైరస్!

బుగ్గన మధుసూదనరెడ్డి

సరిగ్గా మూడేళ్లక్రితం మొదలైన కరోనా ఇప్పటికి ఏదో ఒక రూపంలో మానవాళిని కాటు వేస్తూనే ఉన్నది అనే మాట అక్షర సత్యం. అందుకు నిదర్శనమే ఈ మధ్య దేశవ్యాప్తంగా కరోనా వైరస్ కొత్త వేరియంట్ జెఎన్.1 రూపం లో మరో సరికొత్త వైరస్ గండం ప్రజలు కాస్తంత ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా ఇప్పటికే కేరళలో ఈ కొత్త వేరి యంట్ జెఎన్.1 బారినపడి నలుగురు బలి ఆయ్యరు. అంతే కాదు దేశవ్యాప్తంగా 341 కొత్త కొవిడ్ ఇన్ఫెక్షన్ కేసులు నమోదు కావడం అందులో ఒక్క కేరళ నుంచి 292 కేసులు రావడాన్ని బట్టి దేశంలోని ప్రజలందరికి మరోసారి అప్రమత్తత అత్యవసరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ కొత్త వేరియంట్ మరీ ప్రాణాంతకమైనదేమీ కాదని ఆరోగ్య నిపుణులు సెలవు ఇవ్వడం దేశంలోని ప్రజలకు ఎంతైనా కాస్తంత ఊరట కలిగించే విషయమే అనడంలో ఏమాత్రం అవాస్తవం లేదు. అదేవిధంగా ఈ కరోనా వైరస్ అనేది ఏ రూపంలో ఉన్న అది మన ఆరోగ్యం, ప్రాణరక్షణకు సంబం ధించినది కాబట్టి మన జాగ్రత్తలో మనం ఉండటం ఎంతైనా అత్యంత అవశ్యకం. అందులో భాగంగా ఎప్పటి మాదిరే మాస్కుధారణ, చేతుల పరిశుభ్రత, సామాజిక దూరం పాటిం చడం లాంటి కనీస జాగ్రత్తలు పాటిస్తే అది మన ఇంటికి, ఒంటికి మంచిది. ఎందుకంటే గత మూడేళ్లలో ఈ కరోనా వైరస్ అనే మహమ్మారి మూలాన దేశంలో 4.5 కోట్ల మంది కరోనాబారిన పడటమే కాదు, ఏకంగా ఈ మాయదారి మహ మ్మారి ధాటికి 5.33 లక్షల మంది అసువులు బాయడం ఎంతైన మనందరికి కూడా కడు బాధాకరమైన, విషాదకరమైన విషయమే. అంతేకాదు కేరళ రాష్ట్రంలోని పరిస్థితులు, ఈ కొత్త జెఎన్.1 వేరియంట్ కేసుల భయంతో కర్ణాటక సర్కార్ 60



యేళ్ల పైబడిన వారికి, అనారోగ్య సమస్యలు ఉన్న వారికి మాస్కు ధరించడం తప్పనిసరి అని హుకుం జారీ చేయడాన్ని బట్టి ఆ రాష్ట్రం ఈ కొత్త వేరియంట్ విషయంలో ఎంతటి ముందు జాగ్రత్తలు అవలంబిస్తున్నదో అత్యంత స్పష్టంగా మనకు అవగతమవుతున్నది. ఏదిఏమైన దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఏకతాటిపైకి వచ్చి, కరోనాపై నిరంతర నిఘాపెట్టి ఎప్పటికప్పుడు అన్ని రాష్ట్రాల ప్రజలకు సమాచా రం చేరవేస్తూ, పొంచిఉన్న ముప్పుపై యుద్ధ ప్రాతిపదికన తక్షణమే అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టాల్సిన గురు తర బాధ్యత ఆయా రాష్ట్ర పాలకులపై, ఆరోగ్యశాఖవారిపై, అందుకు సంబంధించిన సిబ్బందిపై ఎంతైనాఉంది. ముఖ్యం గా కరోనా టెస్టులు చేయడాన్ని మరోసారి ఉధృతం చేస్తేనే కరోనా వ్యాప్తిని అంత త్వరగా పసిగట్టి తదనుగుణంగా దానికి అడ్డుకట్టవేసే చర్యలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత త్వరితగతిన చేపట్టడానికి అవకాశం ఉంటుంది. ఏమైనా అసలే వ్యాధి నిరోధకశక్తి తగ్గే చలికాలం. దానికితోడు శబరిమల యాత్ర, క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి సెలవులతో ప్రయా ణాల సీజన్, పైగా వచ్చేది సార్వత్రిక ఎన్నికల సీజన్, ర్యాలీలు, బహిరంగ సభల హంగామా కాబట్టి ఇవన్నీ కూడా కరోనా వ్యాప్తికి ఇబ్బడిముబ్బడిగా దోహదపడే, పెంచి పోషించే అంశా లే కాబట్టి వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అన్ని రాష్ట్రాల ప్రజలు అప్రమత్తత అనే ఆరోగ్య మంత్రాన్ని మరోసారి తు.చ తప్పకుండా పాటించి తమతోపాటు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని, ప్రాణాలను మరోపది కాలాల పాటు కాపాడుకోవాల్సిన తక్షణ కర్తవ్యం. బాధ్యత ప్రతి ఒక్క ప్రజానీకంపై ఎంతైనాఉంది. ఈ కరోనా వైరస్ కొత్త వేరి యంట్ జెఎన్.1ఎలాంటి పరిస్థితుల్లో ప్రజలపాలిట ఓ మరణ గండంగా, ఓ పెనుశాపంగా మారకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎంతైనా ఈ కొత్త వేరియంట్ జెఎన్.1 పుణ్యమా అని ఈ దేశంలోని ప్రజలందరూ మరోమారు బహుపరాక్. పారా హుషార్‌గా ఉండక తప్పని పరిస్థితి. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. ●

# ప్రజావాక్కు



## త్వరగా పూర్తి చేయాలి

**తెలంగాణలో** రాష్ట్రంలో సమ్మక్క, సారక్క మహా జాతర రెండుసంవత్సరాలకుఒకసారి అంగరంగ వైభవంగా జరు గుతుంది. మరో రెండు నెలల్లో ఈ జాతర ప్రారంభం కా నుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్య లో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మనరాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతరమేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75 కోట్ల రూపాయ లను కేటాయించింది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడంలేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యా లు, మంచి నీటి వసతులు, ఇంకా చాలా పనులు పూర్తి కావాల్సి ఉంది. కావునా అధికారులు వీలైనంత త్వరగా అన్ని పనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామ జిల్లా

## రైతు భరోసా

**రైతు భరోసా** (రైతుబంధు) పథకం పేరుతో ప్రభుత్వం రైతు లకు పెట్టుబడి సాయాన్ని అందిస్తుంది. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఐదు ఎకరాల వరకు మాత్రమే ఇవ్వాలి లేదా ఎకరాలతో సంబంధం లేకుండా ప్రతి రైతుకి ఒక నిర్ణీత మొత్తాన్ని అందించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ పదవి అనుభవిస్తున్న వారికి, ట్యాక్స్ చెల్లించే వారికి రైతు భరోసా అందించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేయరాదు.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట

## ప్రజల్లో మార్పు రావాలి

**కాలం** వేగంగా విస్తరిస్తోంది. కాలంతోపాటు సమాజమూ మారుతోంది. అలాగే అన్ని రంగాల్లో మార్పులు, చేర్పులు వస్తాయి. ఇంగ్లీషు మీడియం చదువులు, కులాంతర, మ తాంతర వివాహాలు, దేశీయ, విదేశీ వివాహాలు, ఇతర దేశా లకు వలసవెళ్లడం, మనుషులు మిగతావారి గురించిపట్టిం చుకోకపోవడం ఇలాంటివి సహజం. అయితే జీవితం యాంత్రికం అవ్వకుండా చూసుకోవాలి. ప్రజల్లో మార్పు రావాలి. అందరు కలిసి చేసుకునే పండుగల్లో పాల్గొనడం ద్వారా ప్రజల్లో ప్రేమాభిమానాలు పెరుగుతాయి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

## గల్లీ నుండి ఢిల్లీ వరకు

**పంచాయతీ** నుండి పార్లమెంటు వరకు ఎన్నికైన ప్రజాప్రతి నిధులను, వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడ పిటిసి, జిల్లాపరిషత్ ఛైర్మన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటుసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో పాటు గా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్న ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను వినతి పత్రా ల ద్వారా స్వీకరించడానికి వారు చెప్పే సమస్యలను వినడానికి ప్రతిరోజు, ప్రతివారం, ప్రతినెల నిర్ణీత సమయంలో ప్రభుత్వ అధికార గృహంలేదా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజల సమ స్యలు తెలుసుకోవడానికి సమయపాలన కేటాయించాలి. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వాటి పరిష్కా రం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి, ప్రజల మధ్య సహాయకారిగా సేవా దృక్పథంతో కృషి చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## వైద్యుడిని సంప్రదించండి

**కొద్దిపాటి** జ్వరం, జలుబుకే చాలా మంది మందుల దుకాణా ల్లో యాంటీ బయాటిక్స్ కొని వాడేస్తుంటారు. కొందరైతే ఇం టర్‌నెట్‌లో తెలుసుకొని మందులు వినియోగిస్తుంటారు. ఇలా వాడటం అనేక రుగ్మతలకు దారి తీస్తుంది. వైద్యుల సూచనలు లేకుండా యాంటి బయాటిక్స్ వాడితే ప్రాణాల మీదకే ప్రమా దంవచ్చిపడుతుంది. వైద్యుడ్నికలిసి వైద్యుడు రాసినవే వాడాలి.

మా.శ్రీ.రాజు, పాల్వంచ

## నిరాటంకంగా కొనసాగించాలి

**విద్యావ్యవస్థలో** విప్లవాత్మక మార్పుకు నాందిపలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం వల్ల సర్కారు బడుల్లో చదువుతున్న వారందరికీ లబ్ధి చేకూరు తుంది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దునే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

# భారత్‌లో మసకబారుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మన నూతన పార్లమెంటుకు ఐదుఅంచెల పటిష్టమైన భద్రతా వలయానికి బీటలు పడ్డాయి. ఆ రక్షణ వల యాలను ఛేదించుకొని ఇద్దరు గుర్తు తెలియని దుండగులు పార్లమెంటులోనూ, మరో ఇద్దరు పార్లమెంటు వెలుపల ప్రవేశించడం విస్మయాన్ని కలిగించింది. ఆ ఆగంతకుల ఉద్దే శం ఏమైనప్పటికీ మన పార్లమెంటు సభ్యులకు, మంత్రు లకు, సభాపతికి రక్షణ కల్పించడంలో భద్రతా వైఫల్యం అనేది మరోసారి కొట్టొచ్చినట్లు కనపడింది. ఈ సభలోకి అధికారికంగా బిజెపి ఎంపి నుండి పాసులు సంపాదించి సజావుగా ప్రవేశించి విజిటర్స్ గ్యాలరీ నుండి సభలోకి దూకి, ఒక బెంచీ నుంచి మరో బెంచీపైకి లంఘించి గెం తుతూ పసుపు రంగు క్యాన్లతో పొగబెట్టి, అధికార ప్రతి పక్ష, ఎంపిలను గడగడలాడించి వీరంగం వేయడాన్ని మీడి యాలో చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయింది. ఆ సమయంలో పార్లమెంటు లోపల మార్షల్స్, ఇతర రక్షణ సిబ్బంది ఏమై నరో తెలియదు. పార్లమెంటు సభ్యులలో అధికభాగం 60 యేళ్లు పైబడిన వృద్ధులే. చివరకు వారే ఆపసోపాలు పడి ఎలాగోలాగా ఆ దుండగులను పట్టుకున్నారు. ఇంతపెద్ద దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ కానీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాకానీ, పార్లమెంటు వెలుపల టివీ ఛానల్ లో యధాలాపంగా మాట్లాడారు తప్పితే. సభా వేదికపై నోరు విప్పలేకపోవడం ఏమిటి? అన్నది ఇక్కడో పెద్ద ప్రశ్న. పైగా ఈ సంఘటన పెద్ద విషయం కాదన్నట్టుగా బిజెపి నేతలు ప్రకటనలు చేయడం మరీ విచిత్రం. రంగు క్యాన్లకు బదులుగా ఆ దుండగులు ప్రాణాంతక విషవాయువులను వెదజల్లి ఉంటే మారణ ఆయుధాలు తెచ్చి ఉంటే, మొత్తం పార్లమెంటు సభ్యుల, మంత్రుల ప్రాణాలకు ఎంత ముప్పు దాపురించేది? ఇంత సీరియస్ విషయంలో కూడా బాధ్యత గల దేశ ప్రధాని, హోంమంత్రి సభలో నిజానిజాలను ప్రక టించి, చర్చనుచేపట్టి ఉంటే బాగుండేది. ప్రతిపక్షాల ఆందో ళనపై ప్రధానమంత్రి మోడీ చాలా ఆలస్యంగా సంప్రదిస్తూ ఈ సంఘటన తీవ్రమైన ఉల్లంఘనే అని అంగీకరిస్తూనే, ఈ విషయంలో ప్రతిపక్షాల ఆందోళన అనవసర రాద్ధాంతం అని ఈసడించడం విపక్షాలపై విమర్శలతో ఎదురుదాడికి దిగటం చిత్రంగా ఉంది. ఈ అంశంపై ప్రభుత్వం సభలో ప్రకటన చేయాల్సిందిగా విపక్షాలు పట్టుపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందుకు ససేమిరా అంటున్నది. దాంతో విపక్షాలు సభలో ఆందోళనకు దిగుతున్నాయి. దీనివల్ల పార్లమెంటులో నిత్యం గలాభా జరిగి, సభా కార్యక్రమాలకు ప్రతి ష్టంభన ఏర్పడుతుంది. వాయిదాల మీద వాయిదాలతో విలు వైన సభా సమయం వృధా అయింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి విపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం రివాజై పోయింది. ఇప్పటివరకు ఉభయసభల్లో ఈ అంశంపై సస్పెండ్ అయిన సభ్యుల సంఖ్య 141 చేరుకొని రికార్డు ను సృష్టించడం ఆందోళన కలిగిస్తుంది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశం ఎదు ర్కొంటున్న అత్యంత కీలక విషయాల్లో ముఖ్యమైనవి రైతు సమస్యలు, కాశ్మీర్ సమస్య, మణిపూర్ సమస్య రాజ్యాంగ చట్ట సంస్కరణలు. ఏదైనా సరే పార్లమెంటులో చర్చలు జరపకుండానే బిల్లులు పాస్ చేసుకుంటూ తనకున్న సం పూర్ణ మెజార్టీతో నిరంకుశ పోకడలతో ప్రజాస్వామ్య విలువలను హత్య చేస్తున్నదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా విపక్షాలు క్రమశిక్షణరాహిత్యంతో వ్యవ హరిస్తున్నాయని కేంద్రమంత్రులు ప్రతివిమర్శ చేస్తున్నారు. అసలు ఈ దుండగులకు పాసులు ఇచ్చిన బిజెపి ఎంపిని ఇంతవరకు పోలీసులు విచారించలేదు. ఆ బిజెపి ఎంపి స్థానంలో కాంగ్రెస్ ఎంపి గానీ, మరో విపక్ష పార్టీ ఎంపి కానీ పాసులు ఇచ్చి ఉంటే కనుక ఈపాటికి పార్లమెంటులో భూకంపం వచ్చి, దుమ్ము రేగేది. ప్రధానీ హోంమంత్రి వీరావేశంతో, తమదైన హవా, విన్యాసాలతో చెలరేగిపోయే వారు. వీరంతా దేశద్రోహులు. ప్రజాస్వామ్య హంతకులు. అర్బన్ నక్సలైట్లు, పాకిస్థాన్ ఆల్‌ఖైదా, లేదా ఖలిస్థాన్ తీవ్రవాద ఏజెంట్లు అంటూ గంటల తరబడి ఉపన్యాసాలు దంచేవారు. వారి పార్టీ శ్రేణులు, ఇతర ఉపశాఖల వంది మాగాధులు నిరసన ర్యాలీలు, రాస్తా రోకోలు చేసి బీభత్సం సృష్టించేవారు. వారి మీడియా సంస్థలు 24 గంటలు పీకలు తెగిన మెకల్లా టీవీ చర్చల్లో అరచి, గీపెట్టి ఉండే వారు. దేశభక్తి గురించి శ్రోతల చెవులు చిల్లులు పడేట్లు మొత్తుకొని, నానాయాగి చేసేవారు. ఇక వారి సంస్థాగత సోషల్ మీడియా గ్రూపులవారి, కారుకూతలకు అడ్డూ అదుపు ఉండేదికాదు. దేశం అంతా రచ్చరచ్చ జరిగి ఉండేది. ఏదిఏమైనా పార్లమెంట్‌లో అగంతుకులు జరిపిన దాడిని నివారించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పార్లమెంటులో ఎంపిలు మాట్లాడే స్వేచ్ఛను పూర్తిగా కోల్పోయారు. ఈ విధమైన విషమ పరిస్థితులు దాపురించడం ప్రజాస్వామ్యానికి, దేశ ప్రతిష్టకు ఎంతమాత్రం క్షేమకరం కాదు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



## తమిళనాట భారీ వర్షాలకు 31 మంది మృతి

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** తమిళనాడులో ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలకు 31 మంది మృతి చెందినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ పార్లమెంటులో చెప్పారు. ఇప్పటికే కేంద్రం 900 కోట్లు వరదసాయం రెండు విడ తలుగా విడుదల చేసిందన్నారు. ప్రాంతీయ వాతావరణశాఖకు మరింతగా అధునాతన వాతా వరణ అధ్యయన సామగ్రిని ఏర్పాటు చేసామని, మూడు డాప్లర్లు కూడా వీటిలో ఉన్నాయన్నారు. ఈనెల 12వ తేదీనుండే అవి పనిచేస్తున్నాయ న్నారు. టెన్‌కాశి, కన్యాకుమారి, తిరునల్వేలి, టూనుకుటికోన్ జిల్లాల్లో మరింతగా భారీ వర్షపాతం నమోదవుతుందన్న హెచ్చరికలు టీకే అందుతున్నాయని, 12నుంచి 17వరకూ ఈ జిల్లాల్లోనే అత్యధిక వర్షపాతం నమోదయిందని మంత్రి తెలిపారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రంలో సంభవిస్తుంటే ముఖ్య మంత్రి స్టాలిన్ మాత్రం ఇండియా కూటమి సమావేశాల్లో తల మునకలవుతున్నారని ఎద్దేవా చేసారు.

## మంచుదుప్పట్లో ఉత్తరభారతం

**చండీఘర్, డిసెంబరు 22:** దేశంలోనిమూడు ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పూర్తిగాపడి పోయాయి. పంజాబ్‌లోని లూథియానా నగరంలో అయితే కనిష ఉష్ణోగ్రతలు 3.4 డిగ్రీ సెల్సియస్‌వద్ద నమోదయ్యాయి. పంజాబ్, హర్యానాల్లో కూడా భారీ ఎత్తున ఉష్ణోగ్రతలుపడిపోయాయి. పంజాబ్‌లో మంచు వాతావరణం అమృతసర్‌లో కూడా ఎక్కువకనిపిస్తు ఉంది. ఆ మహానగరంలో 4.8 డిగ్రీలు, పాటియాలాలో ఐదు డిగ్రీల సెల్సియస్ ఉంది. భటిండాలో కూడా ఆరుడిగ్రీలసెల్సియస్



నమోదయింది. ఫరీద్‌కోట్, గురుదాస్‌పూర్, ఫిరోజ్‌పూర్‌లలో కూడా భారీ ఎత్తున మంచు కురిసింది. కనిష ఉష్ణోగ్రతలు 5.4 డిగ్రీలు, 5.5 డిగ్రీలు, 5.9 డిగ్రీలుగా నమోదయ్యాయి. హర్యానాలో హిసార్ నగరం మంచుదుప్పట్లోనే కొనసాగుతోంది. 3.8 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రత నమోదయింది. కర్నాల్‌లోకూడా 5.1 డిగ్రీలు, అంబాలా, నర్నౌల్, రోహతక్ నగరాల్లో భారీ మంచుకురుస్తోంది. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు రాకపోకలకు సైతం ఇబ్బందులు తలెత్తాయి. అంబాలాలో 5.9 డిగ్రీలు, రోహతక్ 4.8 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా కొనసాగుతున్న చండీఘర్‌లో కూడా 6.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## 'సస్పెన్షన్' కోసం విపక్ష ఎంపీలే విజ్ఞప్తి చేశారు :కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** కొంతమంది ఎంపీలను సస్పెండ్ చేసిన తర్వాత.. వారి సహచర సభ్యులు కోరుతూ తమని అభ్యర్థించారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో సభా కార్యకలాపాలు సజావుగా సాగకుండా విపక్ష పార్టీలు అడ్డుకున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి విమర్శించారు. ఎంపీలను సస్పెండ్ చేయడం తమ ప్రభుత్వానికి ఇష్టం లేదని.. కానీ, పలువురు ఎంపీల సస్పెన్షన్ తర్వాత తమపైనా చర్యలు తీసుకోవాలని మరికొందరు విపక్ష సభ్యులు అభ్యర్థించారని పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందిన మూడు బిల్లులపై ఏమైనా అభ్యంతరాలుంటే న్యాయస్థానం ఆశ్రయించే స్వేచ్ఛవిపక్ష పార్టీలకు ఉందన్నారు.ఎంపీలను సస్పెండ్ చేయాలని మేము కోరుకోలేదు. కానీ కొంతమంది ఎంపీలు సస్పెండ్ చేసిన తర్వాత వారి సహచర సభ్యులు తమను కూడా సస్పెండ్ చేయాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ ఈ స్థాయికి దిగజారింద్ఙి అని ప్రహ్లాద్ జోషి విమర్శించారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన సభలోకి ప్లకార్డులను తీసుకొచ్చేవారిపై చర్యలుంటాయని ఎంపీలకు ముందే చెప్పా మన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై ప్రహ్లాద్ జోషి విరుచుకుపడ్డారు.రాజ్యాంగ బద్ధ వ్యవస్థలు అపహాస్యం చేస్తుంటే అటువంటి చర్య లను తన ఫోన్లో బందిస్తూ ఎంజాయ్ చేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్పుడు బాధ్యత ఉండదని ప్రతిపక్షంగా ఉన్న ప్పుడు అదే విధంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. పార్లమెంటు భద్రతా వైఫల్యంపై దర్యా ప్తు కొనసాగుతోందని, నివేదిక వచ్చిన తర్వాత చట్టం తన పని చేసుకుపోతుందన్నారు. దర్యా ప్తులో భాగంగా బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా వాంగ్మూలాన్నీ రికార్డు చేశామన్నారు.

## ఉత్తర అమెరికా ఆలయాల్లో 'రామమందిరం' వేడుకలు




**వాషింగ్టన్, డిసెంబరు 22:** అమెరికా మొత్తంగా ఉన్న దేవాలయాల్లో అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సప్తాహ వేడుకగా నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్తర అమెరికాలో ఈ వేడుకలు జరగనున్నాయి. అయోధ్యలోని కొత్తగా నిర్మించిన రామమందిరం వచ్చే ఏడాది జనవరి 22న ప్రారంభం అవుతున్నందున అదే రోజును పురస్కరించుకుని వారంరోజులపాటు ఈ వేడుకలు నిర్వహించాలని ఉత్తర అమెరికా దేవాలయాల నిర్వాహకులు ప్రకటించారు. అమెరికా, కెనడాల్లో ఈ భక్తిభావనలు మరింత మెండుగా ఉన్నాయి. అయోధ్యలో రామమదిరంలో రాముని ప్రతిష్టాపనను అత్యంత సత్వరమే చూడాలన్న ఆసక్తి వారిలోపెరిగింది. అమెరికాలోని హిందూ దేవాలయాల సాధికారత మండలి అక్కడ సుమారు 1100 దేవాలయాలను పర్యవేక్షిస్తోంది. ఈ వేడుకలను ఉత్తర అమెరికాలో ఉన్న పెద్దచిన్న దేవాలయాలన్నింటిలోను నిర్వహించేందుకు నిర్ణయించింది. వేలాదిగా భక్తులు ఈ వేడుకలు చూసేందుకు వస్తున్నట్లు తేజల్‌షా చెప్పారు. వేడుకల ముగింపులోనే తాము ప్రతిజ్ఞను తీసుకుంటామన్నారు.జనవరి 21వ తేదీ రాత్రి 11 గంటలకు ఈస్టన్ టైమ్ అని ఆన్‌లైన్‌లోనే మేమంతా భగవాన్ శ్రీరామ్ ప్రాణప్రతిష్ట వేడుకల్లో పాల్గొంటామని చెప్పారు. ప్రారంభానికి ముందు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక డజన్ల మందిర కమిటీలు రిజిస్టరు చేసుకున్నాయని చెప్పారు. జనవరి 15న రామనాఇమ సంకీర్తన్ ప్రవచనాన్ని ఉత్తర అమెరికా మొత్తం అర్చకులు నిర్వహిస్తారు. జనవరి 21-22 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో ప్రసారం చేయాలని అనేక వందల దేవాలయాలు ముందుకు వచ్చాయన్నారు. వాల్మీకి రామాయణంలోని 108 మంత్రాలను అర్చకులు ప్రవచిస్తారని ఆమె చెప్పారు. ఆ తర్వాతభజన కార్యక్రమాలు ఉంటాయని, ప్రముఖ కళాకారుడు వినోద్ కృష్ణన్ ఈ భజనలు ఆలపిస్తారని అన్నారు. ఆరోజు అన్ని దేవాలయాల్లోను గంటలు మోగుతాయని, ప్రసాదాలు పంపిణీచేస్తారని అన్నారు. వేడుకల్లో పాల్గొన్న ప్రతి దేవాలయానికి సర్టిఫికేట్‌తో పాటు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టునుంచి ప్రసాదం అందుతుందన్నారు. అంతేకాకుండా పోస్టర్లతో ప్రదర్శనను కూడా నిర్వహిస్తున్నామని, ప్రపంచ వ్యాప్తంగా రామాయణ అన్న నినాదంతో ప్రాణ ప్రతిష్ట ప్రారంభోత్సవ వేడుకలు ప్రసారం అవుతాయన్నారు.

## కొండల్లో నక్కి..నక్కి సైనికులపై కాల్పులు

### పూంఛ్‌సెక్టార్ ఉగ్రదాడిపై ఆర్మీ అధికారులు వెల్లడి

**జమ్ము,డిసెంబరు 22:** మాటువేసి కొండల్లో నక్కి ఆర్మీసిబ్బంది వాహనాలే లక్ష్యంగాచేసుకని దాడికి



పాల్పడిన ముష్కరులకోసం భారీ ఎత్తున గాలింపు చర్యలుచేపట్టారు. హెలికాప్టర్లు కూడా గగనతలం మీదినుంచి గాలింపు జరుపుతునానయి. జనరల్ కమాండిగ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ సందీప్‌జైన్ తెలిపారు. ఉగ్రదాడిలో ఐదుగురు ఆర్మీసిబ్బంది చనిపోగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయిన సంగతి తెలిసిందే. వైట్‌నైట్ కార్ప్స్, భారత సైన్యం అమరవీరులకు ఘననివాళి అర్పించింది. ముష్కరులు కొండలపైనుంచి కాల్పులు జరిపారని, అంతకు ముందు ఈప్రాంతంలో రెక్కీ నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. పూంఛ్ జిల్లాలోని ధేరాకి గాలి, బుఫ్లియాజ్‌లమధ్య ఉన్న ధత్యార్‌మోర్ వద్ద గురువారంమధ్యాహ్నం 3.45 గంటలప్రాంతంలో ఈదాడిజరిగిందని జిఓసి తెలిపారు. ఈ మార్గంలో ఒకప్రమాదకరమైన మూల మలుపు ఉంది. దీనితో ఈప్రాంతాన్నే టార్గెట్‌గా ఉగ్రవాదులు ఎంచుకున్నారు. అంతకుముందే కొండలపై నక్కి ఉన్నారు. ఆ మలుపువద్ద సైనిక వాహనాలు స్లో కాగానే కొండలపైనుంచి ముష్కరులు కాల్పులకు తెగబడ్డారు. భద్రతా బలగాలు అప్రమత్తం అయి ఎదురుకాల్పులు జరపడంతో అప్పటికే ఉగ్రమూకలు అక్కడినుంచి పారిపోయాయి. హెలికాప్టర్ల సాయంతో గాలింపుతోపాటు జాగిలాలనుకూడా రంగంలోకి దించారు. అలాగేడ్రోన్లకూడామరోపక్క అటవీప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. అదనపు భద్రతా సిబ్బందినిసైతం మొహరించి ముష్కరలను పట్టుకుంటామన్నారు. లష్కరే తాయిబా అనుబంధ సంస్థ పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించింది. ఈప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్న ఆర్మీ సమగ్ర గాలింపు చర్యలుచేపడుతున్నాయి. భారీ ఎత్తున ఆయుధ సామగ్రితో ఈప్రాంతంల నక్కిన ఉగ్రవాదులు నలుగురికి మించి ఉడకపోవచ్చని చెపుతున్నారు. దాడి తర్వాత ఇద్దరు సైనికుల మృతదేహాలను తగులబెట్టాలని చూసారని, వారినుంచి ఆయుధాలను లాక్కున్నారని చెప్పారు. సంఘటన ప్రాంతంలో స్టీల్ కోర్ బుల్లెట్లు లభించాయని, ఎలాంటి ఆయుధాలు వాడారన్నది కూడా అన్వేషిస్తున్నట్లు జిఓసి తెలిపారు. గడచిన రెండునెలల్లో ఇది రెండో సంఘటన అని ఇటీవలికాలంవరకూఈ ప్రాంతం ప్రశాంతంగా ఉందని, గడచిన రెండేళ్లలో 35 మంది సైనికులు ఇక్కడ చనిపోయారని ఎందుకు లా జరుగుతోందని, ఉగ్రవాదులు ప్రాబల్యం మళ్లీ ఎందుకు పెరిగిందని రక్షణరంగ నిపుణుడు కల్నల్ ఎస్ఎస్ పఠానియా అన్నారు. సెక్యూరిటీ నిపుణులు రిటైర్డ్ కెప్టెన్ అనిల్‌గౌర్ మాట్లాడుతూ పాకిస్థాన్ మళ్లీ ఉగ్రవాదాన్ని పునఃప్రారంభిస్తోందని ఆరోపించారు. ఉగ్రవాదం అణిచివేతలో కొంత లోపం ఉన్నట్లుగా తెలుస్తోందని, నిఘా వ్యవస్థను ముందు పటిష్టంచేయాలని ఆయన సూచించారు. కొన్ని చోట్ల గుహలు కూడా ఉన్నాయని,అ లాంటిప్రాంతాల్లో ముందు ముష్కరులను ఏరివేయాలని కోరారు. జమ్ములో అనేక సంఘాలు ఈ దాడిని వ్యతిరేకిస్తు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. జమ్ము రాష్ట్రహోదా పోరాట సంస్థతోపాటు అనేక సంఘాలు పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన నినాదాలు చేసారు.

## చైనా ప్రజాస్వామ్య దేశం కాదు.. ఆ దేశంతో భారత్‌ను పోల్చొద్దు : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక వృద్ధి సహా వివిధ అంశాల్లో భారత్‌ను చైనాతో పోల్చుతూ చేస్తున్న విమర్శలపై ప్రధాని నరేంద్ర మోడీ గట్టిగా బదులిచ్చారు. ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో భారత్‌ను పోల్చాలి గానీ పొరుగుదేశం చైనాతో కాదని ప్రధాని మోడీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగానే చైనా ప్రజాస్వామ్య దేశం కాదని అక్కడ నియంతృత్వ పాలన కొనసాగుతోందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఇక ఆర్థిక వృద్ధికి సంబంధించి కూడా చైనాతో పదే పదే భారత్‌ను పోల్చడాన్ని ప్రధాని మోడీ తీవ్రంగా వ్యతిరేకించారు. తాజాగా ఓ ఇంగ్లీష్ పేపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ ఈ ప్రస్తావన తెచ్చారు. ఈ ఇంటర్వ్యూలోనే దేశానికి సంబంధించిన పలు కీలక విషయాలను ప్రస్తావించారు. భారత్‌కు పొరుగున్న ఉన్న చైనాలో ప్రజాస్వామ్యం లేదని, ఆ దేశంలో నియంతృత్వం కొనసాగుతోందని తీవ్ర విమర్శలు చేశారు. ఇక మనదేశంలో నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు, నైపుణ్యాల అంతరం ఉందంటూ వ్యక్తమవుతున్న కొన్ని ఆందోళనలను కూడా ప్రధాని నరేంద్ర మోడీ కొట్టిపారేశారు. ఆర్థిక వృద్ధికి సంబంధించి మాట్లాడేటప్పుడు భారత్‌ను చైనాతో పోల్చడం సరికాదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. భారత్‌ను చైనాతో కాకుండా వేరే ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే మరింత బాగుంటుందని సూచించారు. మరోవైపు దేశంలో అవినీతి, నిరుద్యోగం వంటి అతి ముఖ్యమైన సవాళ్లు ఉంటే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ ఉండేది కాదని వెల్లడించారు.

## భర్త ఉండగా భార్య వితంతుగా ప్రవర్తిస్తే అంతకంటే క్రూరత్వం ఉందా?:ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** భర్త బతికుండగానే భార్య వితంతువు వేషధారణను కొనసాగించడం అత్యంత దారుణమని అది తీవ్రమైన క్రూరత్వం కిందకు వస్తుందని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. జీవిత భాగస్వామి వివాహ బంధాన్ని దూరం చేస్తే వివాహం మనుగడ సాగించదని, అలా చేయడం కూడా క్రూరత్వమేనని ఓ విడాకుల కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి గురై గాయాలతో ఉన్న భర్త పట్ల కనీసం జాలి,దయ చూపాల్సింది పోయి మరింత మానసిక క్షోభకు గురిచేసేలా భార్య ప్రవర్తించడం అత్యంత బాధాకరమని తెలిపింది. తాను ప్రమాదానికి గురై ఇంట్లో ఉన్నప్పుడు భార్య నుదుటిబొట్టు, చేతికి గాజులు తీసేసి, తెల్ల చీర ధరించిందని ఇది తనకు తీవ్ర మనోవేదన కలిగించిందని భర్త ఆవేదన వ్యక్తం చేశాడు. కుటుంబ న్యాయస్థానం విడాకులు మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ భార్య వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. తాను జీవించి ఉండగా భార్య వితంతువుగా నటించడం ఏ భర్తకైనా భరింపరాని అనుభవం. అదీ తాను ప్రమాదంలో తీవ్రంగా గాయపడినప్పుడు అలా జరిగితే ఇంకా మానసిక క్షోభను కలిగిస్తుంది. గాయపడి ఇబ్బందులు పడుతున్నప్పుడు భార్య నుంచి ఏ భర్తకైనా కాస్త శ్రద్ధ, దయ, జాలి ఆశిస్తాడు. ఇందుకు విరుద్ధంగా పిటిషనర్ భార్య ప్రవర్తించడం తీవ్రమైన క్రూరత్వమే అని జస్టిస్ సురేష్‌కుమార్, జస్టిస్ నీనా బన్సల్ కృష్ణల ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు భర్తకు అనుకూలంగా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేయడాన్ని సమర్థించింది. భర్తపట్ల ఆమె క్రూరంగా ప్రవర్తించిందని న్యాయస్థానం అభిప్రాయపడింది. వైవాహిక బంధం విశ్వాసం, నమ్మకం, అవగాహన, ప్రేమ, ఆప్యాతలను పూర్తిగా కోల్పోయింది. విశ్వాసం కోల్పోయిన సంబంధం క్రూరత్వం, సరిదిద్దలేని విభేదాలు, సుదీర్ఘమైన వ్యాజ్యాలతో నిండిపోయింది. ఈ సంబంధాన్ని కొనసాగించాలని పట్టుబట్టడం మరింత క్రూరత్వాన్ని కొనసాగించడమే అవుతుంది అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కాగా అక్టోబర్ 2011లో వారికి ఒక కుమార్తె జన్మించింది. బిడ్డను ప్రసవించడానికి కొన్ని రోజుల ముందు పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి భార్య తన పట్ల ఉదాసీనంగా ఉందని, ఆమె వివాహ బాధ్యతలను నిర్వర్తించడంలో ఆసక్తి లేదని ఆ వ్యక్తి ఫ్యామిలీ కోర్టులో విడాకుల పిటిషన్‌ను దాఖలు చేశాడు. ఇంటి పనులు చేయడానికి నిరాకరించడంతో తన తండ్రికి వంట చేయడం సహా సాధారణ పనులను తాను చూసుకోవలసి వచ్చిందని తెలిపాడు. అదే సమయంలో తాను ప్రమాదవశాత్తు గాయపడిన పరిస్థితుల్లోనూ కనీసం దయ, ప్రేమ చూపలేదని ఆరోపించారు.

## మానవ అక్రమరవాణాకేసులో సౌదీ దేశస్తుడి అరెస్టు




**తిరువనంతపురం, డిసెంబరు 22:** దేశం దాటించి మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాలో కీలకంగా భావించిన 11వ నిందితుడు సౌదీ దేశవస్తుడు జకీర్ అనే వ్యక్తిని అరెస్టు చేసారు. ఈ కేసు విచారణచేస్తున్న ఎన్ఐఎ అధికారులు కేరళలో జకీర్‌ను అరెస్టుచేసారు. ఈ కేసులో అరెస్టు అయిన 11వ విదేశీయుడుగా జకీర్ నిలిచాడు. బంగ్లాదేశ్ మీదుగా భారత్‌నుంచి మానవ అక్రమరవాణాకు పాల్పడుతున్నట్లుఎన్ఐఎ అభియోగాలునమోదుచేసింది. దేశవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహించిన సోదాల్లో బెంగ లూరులో ఉంటున్న జకీర్ నివాసంలో కూడాఎన్ఐఎ ఆకస్మిక తనిఖీలునిర్వహించింది. అప్పటినుంచి జకీర్ పరారీలో ఉన్నాడు. అయితేకేరళలోని కోచిలో ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇండో బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని బేనాపోల్ ప్రాంతంనుంచి అక్రమంగా దేశంలోకి వచ్చాడని, బెంగలూరు నగరంలోని బెలందూర్ ప్రాంతానికి వచ్చాడని, అక్కడ చెత్త సేకరణ, వేరుచేసే యూనిట్‌ను ఏర్పాటుచేసి ఇతర విదేశీయులను కూడా చేర్చుకున్నాడని, వీరంతా కూడా అక్రమంగా భారత్‌లోకి వచ్చిన వారేనన్నారు. ఈ ఏడాది నవంబరులో ఎన్ఐఎ మానవ అక్రమరవాణాకేసును నమోదుచేసింది. అస్సాం, త్రిపుర ప్రాంతాల్లో ఉన్న ఈ ముఠాలోని సభునయలద్వారా వీరు విదేశాలకు మానవ అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎన్ఐఎకు కీలక సమాచారం అందడంతో దాడులునిర్వహించారు. అధికారులు కూడా వీరికి బోగస్ ఆధార్‌కార్డులు మంజూరుచేస్తున్నారని అన్నారు. అంతకుముందు ఎన్ఐఎ ఈ కేసులో పదిమంది విదేశీయులను అరెస్టులు చేసింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ఐపిసి లోని వివిధ సెక్షన్లకింద వీరిపై కేసులునమోదుచేసింది.



## ఛత్తీస్‌గఢ్ కేబినెట్‌లో 9 మంది సీనియర్ల ప్రమాణ స్వీకారం

### మొత్తం 12కి పెరిగిన రాష్ట్ర మంత్రివర్గం

**రాయ్‌పూర్, డిసెంబరు 22:** ఛత్తీస్‌గఢ్‌లోని విష్ణుదేవ్‌సాయి ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో తొమ్మిది మంది కేబినెట్‌మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు. దీనితో మొత్తం మంత్రివర్గం 12కు పెరిగింది.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తొమ్మిది మంది ఎమ్మెల్యేల చేత ప్రమాణాలు చేయించారు. వీరిలో ఒక మహిళా ఎమ్మెల్యే కూడా ఉంది. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో మంత్రులందరూ ప్రమాణం చేసారు. ఇద్దరు డిప్యూటి ముఖ్యమంత్రులు అరుణ్‌సావో, విజయ్ శర్మలు కూడా అంతకుముందే ప్రమాణాలు చేసారు. విష్ణుదేవ్‌సాయి మొదటగా ప్రమాణం చేయడంతో ఇపుడు కేబినెట్ మొత్తం 12కు పెరిగింది. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బ్రిజ్ మోహన్ అగర్వాల్, సీనియర్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు రామ్‌విచార్ నేతమ్, కేదార్ కశ్యప్, దయాల్‌దాస్ భాగెల్, ఐఎఎస్‌గా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన ఒపి చౌదరి, టానయంక్‌రామ్ వర్మ, లక్ష్మీరాజ్‌వాఢే వంటివారున్నారు. వీరంతా మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచినవారే. రెండోసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన శ్యామ్ బిహారిజైస్వాల్, లఖన్‌లాల్ దేవాంగన్‌లు కూడా మంత్రులుగా ఎంపికయ్యారు. సీఎం సాయితోపాటు ఆయన ముందు పనిచేసిన భూపేష్ భాగెల్,అ సెంబ్లీ స్పీకర్ రామణ్‌సింగ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం కేబినెట్‌లో ఇపుడు ఆరుగురు ఒబిసి కేగిరీకి చెందినవారు కాగా ముగ్గురు ఎస్టీ , ఒకరు ఎస్సీ కేటగిరీకి చెందినవారున్నారు. మరో ఇద్దరు జనరల్ కోటాలో ఎంపికయ్యారు. కేబినెట్‌లో రాజ్‌వాడే ఒక్కరే మహిళా మంత్రి కాగా వీరికి పోర్టుఫోలియోలు కూడా సత్వరమే కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఛత్తీస్‌ఘర్ కేబినెట్‌కు 13 మంది మంత్రులు ఉండవచ్చు. రాష్ట్ర అసెంబ్లీలో 90 స్థానాలున్నాయి. బిజెపి 54 స్థానాలు, కాంగ్రెస్ 35 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో 68 స్థానాలు వస్తే ఈసారి 35కి పడిపోయింది.

## మాజీ ఎమ్మెల్యే సహా తొమ్మిదిమందిపై లైంగిక దాడి కేసు నమోదు

**జోధ్‌పూర్, డిసెంబరు 22:** ఒక మాజీ ఎమ్మెల్యే సహా తొమినమది మంది తనపై లైంగిక దాడి చేసారని ఒకమహిళ ఫిర్యాదులు చేసింది.వీరిలో బార్మర్ మాజీ ఎమ్మెల్యే మేవారామ్‌జైన్, ఆర్‌పిఎస్ అధికారి ఆనంద్‌సింగ్ రాజ్‌పురోహిత్‌లు తనపై అత్యాచారం చేయడంతోపాటు తన కుమార్తెపైనా లైంగికదాడికి పాల్పడ్డారని ఆరోపించింది. ఈ సంఘటనలు రెండేళ్లక్రితం జరిగాయి. ఇందుకు సంబంధించి జోధ్‌పూర్‌లోని రాజీవ్‌గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసారు. ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు తన వివరాలు ఇస్తూ నిందితులు తనకు స్నేహితురాలయిన ఒక పిన్న వయస్కురాలిని రేప్‌చేయడంతోపాటు మరికొంత మంది యువతులను తీసుకురావాలని తమను వేధించారని ఆరోపించింది. బాధితురాలు మరో ఇద్దరుపోలీస్ అధికారులపేర్లను కూడా చెప్పింది. బార్మర్ ఎస్‌హెచ్ఒ గంగారామ్ ఖావా, ఎస్ఐ దౌద్‌ఖాన్, ప్రధాన్ గిరద్దారిసింగ్‌సోధాలు కూడా వీరిలో ఉన్నారని అన్నారు. ఎస్‌హెచ్ఒ షకిల్ అహ్మద్ ఫిర్యాదు రిజిస్టరుచేసిన మాట వాస్తవమేనని జైన్‌తోపాటు మరో ఎనిమిది మందిపై సామూహిక అత్యాచారం భయభ్రాంతులకు గురిచేయడం వంటి సెక్షన్లతో కేసులునమోదు చేసారు. 2021 నుంచి తనపై వారు ఈ అక్రత్యానికి పాల్పడు తున్నారని, రామ్‌స్వరూప్ అనే వ్యక్తి తనను జైన్‌కు పరిచయం చేసారని ఆయన కూడా ఐదే ళ్లనుంచి తనపై అత్యాచారం చేస్తూనే ఉన్నాడని వివరించింది. తన తండ్రి అనారోగ్యం కారణంగా తాను రామ్‌స్వరూప్‌కు చేరవగా వచ్చానని ఐదేళ్లక్రితం పరిచయం అయిన రామ్‌స్వరూప్ తనకు సాయం చేస్తానని హామీ ఇచ్చాడని తెలిపింది. ఇదే సాకుగా తీసుకుని తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమె చెప్పింది. ఆ తర్వాత ఆమెను అప్పటి బార్మర్ ఎమ్మెల్యే జైన్‌కు పరిచయం చేసాడని ఇద్దరూ కలిసి తనపై అత్యాచారంచేసారని తెలిపింది. అప్పటినుంచీ తనపై లైంగిక దాడులు కొనసాగిస్తున్నారని ఆమె తన ఫిర్యాదులో వివరించింది. అంతేకాకుండా యుక్త వయసుకు వచ్చిన తన కుమార్తెతోపాటు, తన స్నేహితులను కూడా రేప్ చేసారని ఆరోపించింది. పోలీస్ అధికారులు, ఇతర నిందితులు ఎవ్వరికైనా సంతకం చెపితే జైలుకుపోతావని చెపుతూ ఖాళీ కాగితాలపై తమతో సంతకాలు చేసుకున్నారన్నారు.

రామ్‌స్వరూప్‌కూడా గత ఏడాది నవంబరులో ఐదుగురిపై ఫిర్యాదులు చేసారు. లైంగిక దోపిడీ చేస్తానని తనను బెదిరి స్తూ 50 లక్షలు డిమాండ్ చేసారని తెలిపారు. పోలీసులు ఈకేసులో ఐదుగురిని అరెస్టు చేసారు. జైన్‌పై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌లోకూడా కేసులు నమోదు అయ్యాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధి లో కేసులున్నట్లు తేలింది. ఈ కేసులో ఐదు కోట్లు అక్రమంగా చేతులు మారాయన్న ఆరోపణలు పెరిగాయి.

## పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న దర్యాప్తు

### మైసూరు బిజెపి ఎంపి ప్రతాప్‌సింహ స్టేట్‌మెంట్ నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన కేసు దర్యాప్తులో భాగంగా బిజెపి లోక్‌సభ సభ్యుడు ప్రతాప్‌సింహ వాంగ్మూలాన్ని రికార్డు చేశామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 13న పార్లమెంట్‌లో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై దర్యాప్తు కొనసాగుతున్నదని అన్నారు. నివేదిక సమర్పించిన తర్వాత చట్టం తన పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ నెల 13న లోక్‌సభలో సందర్శకుల గ్యాలరీ నుంచి సభ్యుల టేబుళ్లపైకి దూకిన ఇద్దరు ఆందోళనకారులు పసుపుపచ్చని గ్యాస్‌తో ఉన్న డబ్బాల మూత తెరిచిన విషయం విదితమే. అయితే వీరు



పార్లమెంట్‌లో ప్రవేశించడానికి పాసులను బిజెపి ఎంపి ప్రతాప్‌సింహ కార్యాలయం సిఫారసు మేరకు జారీ చేసిన సంగతి కూడా తెలిసిందే. కాగా, ప్రతాప్‌సింహ కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు నుంచి రెండోసారి లోక్‌సభ సభ్యుడుగా వ్యవహరిస్తున్నారు.

## ఇమ్రాన్‌కు బెయిలు..అయినా జైలులోనే..



**ఇస్లామాబాద్, డిసెంబరు 22:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు బెయిల్‌మంజూరు అయినా మరిన్ని కేసులు నమోదయి ఉండటంతో ఆయన జైలులోనే ఉండాల్సి వస్తోంది. ఇమ్రాన్‌తోపాటు మాజీ విదేశాంగమంత్రి షా మహమూద్ ఖురేషిని సైఫర్‌కేసులో అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. పిటిఐ నాయకులు పూచీకత్తు బాండ్లను పాకిస్థాన్ రూపాయలు పదిలక్షలుచొప్పున చూపించాలని ఆదేశించింది. ముగ్గురుసభ్యుల ధర్మాసనం జస్టిస్ సర్దార్ తారిక్ మషూద్, జస్టిస్ అథర్ మినల్లా, సయ్యద్‌మన్సూర్ ఆలీషాలు సంయుక్తంగా ఈ ఉత్తర్వులను జారీచేసారు. అంతకుముందు ఆగస్టులో మాజీ ప్రధానికి మూడేళ్ల జైలుశిక్ష లక్షరూపాయల జరిమానాను విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్‌జడ్జి హుమాయూన్ దిలావర్ తీర్పుచెప్పారు. ప్రభుత్వ అధిపతిగా వచ్చిన బహుమతులను 4,90 లక్షల డార్లకు అమ్ముకున్నారన్న అభియోగాలపై విచారణజరిపిన కోర్టు జైలుశిక్ష విధించింది. సుప్రీంకోర్టు ఇమ్రాన్‌కు బెయిల్‌మంజూరు చేసిన తర్వాత ఈబెయిల్‌ను శిక్షగా భావించ కూడదని అన్నారు. వచ్చేఎన్నికల్లో పోటీచేసే లక్ష్యంతో ఉన్న ఇమ్రాన్‌కు వివిధ కేసులు ప్రతిబంధకంగా మారు తున్నాయి. అనేక కేసులు ఎదుర్కొంటున్నందున బెయిల్ వచ్చినా ఆయన జైలులోనే కొనసాగాల్సి వస్తోంది. పాకిస్థాన్‌లో రాజకీయాలు రోజురోజుకూ మారిపోతున్నాయి. మాజీ ప్రధానమంత్రి నవాజ్‌షరీఫ్‌ను మళ్లీ పాక్‌లోకి వచ్చేందుకు అనుమతించారు. ఆయనపై నమోదయిన అవినీతి ముడుపుల కేసులన్నీ హటాత్తుగా కొట్టివేయ బడ్డాయి. ఖాన్స్ తీర్పును ఉన్నతస్థాయి న్యాయ స్థానాలు కొట్టివేస్తే ఆయన వచ్చే ఎన్నికల్లో నవా జ్‌షరీఫ్‌పై పోటీకి సిద్ధపడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

## ప్రధాని అభ్యర్థిగా ఖర్గేనే..నితీశ్‌కు రాహుల్ ఫోన్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** ఇండియా కూటమి ప్రధానంగా అభ్యర్థిగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఎంపిక చేసే అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టత నిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ కూడా మద్దతునిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌కు ఫోన్ చేశారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌లు ఖర్గే పేరును ప్రధాని అభ్యర్థిగా ప్రకటించారు. దేశానికి తొలి దళిత వ్యక్తిగా పీఎంగా ప్రకటించిన ఘనత కూడా దక్కుతుందని అభిప్రాయ పడ్డారు.ఈ ఘటనను ఎమ్‌డీఎమ్ నేత వైకోతో సహా పలు ఇండియా కూటమి నేతలు మద్దతు పలికారు. ఫోన్ కాల్ సందర్భంగా ఇండియా కూటమి బలాబలాలపై రాహుల్, నితీశ్ చర్చించుకున్నారు. ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరు ప్రస్తావన తనకు తెలియదని నితీశ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఇదే క్రమంలో బీహార్ కేబినెట్‌లో కాంగ్రెస్ సభ్యుల



సంఖ్యను పెంచుతానని నితీశ్ హామీ ఇచ్చారు. కాగా 2024 లోక్‌సభ ఎన్నిలకు తమ అభ్యర్థులను నిర్ణయిస్తామని కాంగ్రెస్ తెలిపింది.ఢిల్లీలో ఇటీవల కాంగ్రెస్‌సీడబ్ల్యూసీ మీటింగ్ నిర్వహించింది. 2024 సార్వత్రిక ఎన్నికల సమ రానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు నిచ్చింది.

23-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:54 AM Page 1



# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 22 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు పెద్ద పండుగగా భావించే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జనవరిలో సంక్రాంతి పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 28 నుంచి జనవరి 25 వరకు కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07653 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి గురువారం రాత్రి 8:30 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శుక్రవారం ఉదయం 8:00 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07654 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ న ఎల 29 నుంచి జనవరి 26 వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5:10 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయల్దేరి శనివారం తెల్లవారు జామున 4:50 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ నెల 28 నుంచి జనవరి 25 వరకు ప్రతి గురువారం హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే నెంబర్ 07609 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు గురువారం సాయంత్రం 7:25 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరే శుక్రవారం ఉదయం 8:20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07510 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29 శనివారం ఉదయం 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, శనివారం ఉదయం 8:40 గంటలకు చేరుకుంటుంది. అలాగే జనవరి 01 నుంచి 29 వరకు ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 07609 ఎక్స్‌ప్రెస్ ఉదయం 10:25 గంటలకు పూర్ణా బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 10:45 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి పూర్ణావెళ్లే నెంబర్07610 ప్రత్యేక వీక్లీ ఎక్స ప్రెస్ రైలు జనవరి 02 నుంచి 30 వరకు ప్రతి మ oగళవారం మధ్యాహ్నం 3:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం మ ధ్యాహ్నం 02:30 గంటలకు పూర్ణా చేరుకుంటుంది. జనవరి 01 నుంచి 31 వరకు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కికానాడ టౌన్ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్07445 ప్రత్యేక రత్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 8:10 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 9:15 గంటలకు లింగంపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్ వె ళ్లే నెంబర్ 07446 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి మంగళ, గురు, శనివారాల్లో సాయంత్రం 6:25 గంటలకు లింగంపల్లి నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 07:10 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. జనవరి 05 నుంచి 26 వరకు తిరుపతి నుంచి అకోలా వెళ్లే నెంబర్ 07605 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శు క్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుపతి న ఉంచి బయల్దేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12:15 గంటలకు అకోలా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అకోల నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07606 ప్రత్యేక వీక్లీ ఎక్ స్ప్రెస్ జనవరి 07 నుంచి 28 వరకు ప్రతి ఆదివారం ఉదయం 8:10 గంటలకు అకోల నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 6:25 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. జనవరి 06 నుంచి 27 వరకు హైదరాబాద్ డెక్కన్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి శనివారం రాత్రి 11:15 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉ దయం 8:35 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి హైదరాబాద్ డెక్కన్ వెళ్లే నెంబర్ 07632 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం రాత్రి 8:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి మరుసటిరోజు ఉదయం 8:30 గంటలకు హైదరాబాద్ డెక్కన్ చేరుకుంటుంది. జనవరి 07 నుంచి 28 వరకు తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07481 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం రాత్రి 7:50 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 8:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07482 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 08 నుంచి 29 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 5:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

# జైత్రయాత్ర.. చరిత్ర సృష్టించిన జగన్




## - సామాజిక న్యాయం వైఎస్సార్సీ ఆయుధం

### - మండపేటలో బిసి సాధికారిక బస్సుయాత్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** బడుగులకు అధికార పగ్గాలు అప్పగించి ముఖ్యమంత్రి జగన్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ, వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు పేర్కొన్నారు. మండపేటలో శుక్రవారం నిర్వహించిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సాధికారిక బస్సు యాత్ర జైత్రయాత్రలా సాగింది. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండపేట నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో మండపేట కలువ పువ్వు సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జూపూడి మాట్లా డుతూ నిరుపేదలు దళితులు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందడం చంద్రబాబుకు పవన్ కళ్యాణ్‌కు కంటగింపయ్యిందన్నారు. వీరిద్దరూ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలందరూ అధోగతి పాలవుతున్నారన్నారు. పవన్‌కళ్యాణ్ రాష్ట్రంపై ప్రయోగం చేసు ్తన్నాడని దుయ్యబట్టారు. ఎన్ని ప్రయోగాలు చేసిన టిడిపి జనసేన పార్టీలు అధికారంలోకి రావన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అందరూ జగన్‌నే పూర్తిగా బలపరుస్తున్నారని పేర్కొన్నారు. మండపేట పట్ట ణంలో పట్టణ నడిబొడ్డున తన సొంత ఖర్చుతో ప్రపంచ మేధావులైన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాలను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఏర్పాటు చేయడం రాష్ట్రంలో దళితులందరూ ఆనందపడుతున్నారని తెలియజేశారు. దళిత వాడలకు పరిమితమవుతున్న ఇరువురి మహనీయులను పట్టణ నడిబొడ్డుకు తీసుకురావడం ఎంతో ఆనంద దాయకమన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. గత నాలుగున్నర ఏళ్లలో రెండు కోట్ల 35 లక్షల కోట్ల రూపాయలు డీబీటీ ద్వారా అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. దేశ వ్యాప్తంగా ఐదు లక్షల నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాలా మెరుగైన స్థితికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీసుకొచ్చారని ఈ విషయం కేంద్రప్రభుత్వం నిర్వహించిన ఒక సర్వే ద్వారా తేటతెల్లమైందన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ జోగి రమేష్ మాట్లాడుతూ మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పేదలకు పెత్తందారులకు మధ్య పోటీ ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, ఈనాడు రామోజీరావు, టీవీ5 నాయుడు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణలు హైదరబాద్ నగరంలో నివసిస్తూ ఉంటారని వారికి ఆంధ్ర రాష్ట్రం పట్ల శ్రద్ధ గాని ఇష్టం గాని లేవని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం తమ పబ్బాలు, వ్యాపారాలు గడపడానికి రాష్ట్రం గురించి మాట్లాడుతుంటారన్నారని ఎద్దేవా చేశారు. హైదరబాదులో ఉంటూ ఆంధ్ర రాష్ట్రంపై విషం చిమ్ముతూ ఉంటారని విమర్శించారు. 5 కోట్ల మంది ప్రజల సంక్షేమాన్ని విస్మరించి అధికారం వస్తే అమరావతి వాటి ద్వారా 33 ఎకరాలు ఎలా కాపాడుకోవాలన్నదే వారి విధానమన్నారు. వారు అధికారంలోకి వస్తే నవరత్నాలు అన్నింటినీ రద్దు చేస్తారని చేయూత, పెన్షన్, జగనన్న సాయం, కాపు నేస్తం, అమ్మఒడి వంటి పథకాలు టిడిపి అధికారంలోకి వస్తే అమలు జరగవన్నారు. భవిష్యత్తుకు బాబు గ్యారంటీ అంటున్నారని అసలు చంద్రబాబుకు గ్యారంటీ ఉందా అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు జైల్లోకి వెళ్లారని ఆయన ఎద్దేవా చేశారు. నారా లోకేష్ చేసింది పాదయాత్ర కాదని ఆయన వ్యాఖ్యానించారు. లోకేష పాదయాత్రకు ఎంతమంది వస్తారని ఆయన ప్రశి ్నంచారు. వంగవీటి మోహనరంగాను హత్య చేసిన టిడిపికి ఓట్లు వేయెద ్దని ఆయన రంగా అభిమానులకు పిలుపునిచ్చారు. రంగా ఆత్మ శాంతించాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రాకూడదని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాటా ్లడుతూ పురపాలక సంఘ ఎన్నికల స్ఫూర్తితో పనిచేయాలని మండపేట ఓటర్లకు పిలుపునిచ్చారు. మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో కుల ప్రస్తావనలు ఉండకుండా గతంలో జరిగిన పురపాలక సంఘ ఎన్నికల స్ఫూర్తితో పనిచేసి ప్రజలు ఓట్లు వేయాలని కోరారు. అమలాపురం ఎంపి చింతా అనురాధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించిన నవరత్న పథకాలు నిరుపేదలకు ఓ వరమన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎంతో కష్ట పడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు. నిరుపేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసు ్తన్న కృషి అమోఘమన్నారు. వచ్చే ఎన్నికల్లో తోట త్రిమూర్తులును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్ జిల్లాలో 67 రోజులు పాటు పాదయాత్ర చేశారని లోకేష్ కేవలం 10 రోజుల్లో జాగింగ్ మాదిరి పాదయాత్ర చేపట్టారని ఎద్ ్దవా చేశారు. ఈ సభలో ఎమ్మెల్సీ కురూపుడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్మన్ పతివాడ నుకదుర్గా రాణి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, టౌన్ వైసిపి కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఆలీఖాన్ బాబా, మీగడ శ్రీనివాసరావు, ముక్కా సుబ్రహ్మణ్యం, సిరిపురపు శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం - నవశకం సభకు తరలివచ్చిన జన సునామి



## - ముగింపు సభ చూసిన సిఎంకి మంత్రులకు మైండ్ బ్లాంక్

## - పరిణతి చెందిన రాజకీయ నాయకుడిగా లోకేష్

## - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర బంగారు భవిష్యత్తును కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిలా ్ల పోలేపల్లిలో నిర్వహించిన నవశకం బహిరంగ సభ జన సునామీని సృష్టించిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టి ంచిన ఆర్టీసీ బస్సు లు ఇవ్వకుండా అడు ్డకున్న వాహనాలను అడ్డుకున్న రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ఏది దొరికితే అది ఎక్కి రాష్ట్రం నలుమూలలా నుంచి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలిరావడంతో సభా ప్రాంగణం అశేష జన వాహినితో కిక్కిరిసి పోయిందని చెప్పారు. కుప్పం నుండి విశాఖపట్నం వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని ముగింపు సభలో ప్రసంగించిన తీరు చూస్తుంటే లోకేష్ ఒక పరిణితి చెందిన రాజకీయ నాయకుడిగా వెలుగుతున్నారన్నారు. నవశకం ముగింపు సభకు వచ్చిన జనాన్ని చూసి ముఖ్యమంత్రికి మంత్రులకు మైండ్ బ్లాక్ అయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. జగన్మోహనరెడ్డి నాలుగు సంవత్సరాలు 8 నెలల కాలంలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కు నెట్టారని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, విజనరీతో సంపద సృష్టించి రేపు రాబోయే టిడిపి పరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా రంజిక పథకాలను అందిస్తామన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ, యువనేత నారా లోకేష్ వంటి మహామహులు ఈ సభకు హాజరు కావడంతో చరిత్రలో ఇంతకుముందు జరగని రీతిలో యువగళం నవశకం బహిరంగ సభ పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యిందన్నారు. టిడిపి, జనసేన అధినేతలు సూచించిన విధంగా ఇరు పార్టీల నుండి ఉమ్మడి మేనిఫెస్టో విషయాలపై చర్చించి, ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పతనమే లక్ష్యంగా ఇరుపార్టీలు ఉమ్మడి నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిపై వ్యతిరేకత ఉంటే ఎమ్మెల్యేలు మారుస్తున్నారని వై నాట్ 175 అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడిగా 160 సీట్లు సాధిస్తామని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, రేఖబుల్లి రాజు, పైడిపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్వశిక్షాభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు పరిష్కరించాలి!



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు ఎస్ఎస్ఎ కాంట్రాక్టు ఉద్యోగులు సిఆర్ఎంటిలకు, ఎంఐఎస్, సిఓలకు ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలని, తక్షణమే గ్రాస్ పే, ఎంటిఎస్, డీఏ, హెచ్ఆర్ఏ అమలు చేసి, వేతనం పెంచాలని, పార్ట్ టైం ఉద్యోగుల హోదా పెంచి ఫుల్ టైం ఉద్యోగుల విధానాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, ప్రతి నెల ఒకటో తేదీ వేతనాలు చెల్లించి, సంవత్సరానికి సరిపడే బడ్జెట్ ఒకేసారి విడుదల చేయాలనే 16 న్యాయ మైన డిమాండ్ల సాధన కోసం, జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్స్ మరియు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదురుగా మూడవ రోజు శుక్రవారం నిరవధిక సమ్మె దీక్షను చేపట్టారు. వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని, మెరుగైన హెల్త్ స్కీములు అమలు పరచాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను, ఉద్యోగ విద్యాశాఖలో విలీనం చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా 19 మండలాల నుంచి సుమారు 300 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టియు జిల్లా అధ్యక్షుడు జె.డానియల్ బాబు, జిల్లా ఉద్యమ నాయకులు డివి కృష్ణంరాజు, ఎం.రఘునాథ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, ఎస్ఎస్ మూర్తి, జిల్లా కోశాధికారి కెఎస్ఎస్‌వి రామచంద్రరావు, జిల్లా నాయకులు పవన్, బి.రాజులోవ, హాస్పిటల్స్ యూనియన్ కార్యదర్శి శ్రీను, అంగన్వాడీ కార్యకర్తలు సునీత, డి. రామలక్ష్మి, తదితర సంఘాల అధ్యక్ష, కార్యదర్సు లు ఈ కార్యక్రమంలో పాల్గొని సమ్మె శిబిరానికి సంఘీభావాన్ని తెలిపారు. న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని, ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లు నెరవేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమగ్ర శిక్ష వివిధ శాఖల ఉద్యోగులు ఎం.రఘునాథ్, ఎం.మిరపరాజు, ఆర్ వెంకట్రావు, కె.చంద్రకుమార్, ఏ.వీరపండు, జి.బాలకృష్ణ ప్రసాద్ పభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో ఆకాశవాణి ఎనలేని కృషి

### సామాజిక, ఆర్థికాభివృద్ధితో పాటు శక్తి వంతమైన సాంస్కృతిక వారసత్వంపై అవగాహన

### ఆకాశవాణి విజయవాడ కేంద్రం 75 వసంతాల అమృతోత్సవ వేడుకల్లో...

### ఆకాశవాణి ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్తా

**సచివాలయం. డిసెంబర్ 22. ప్రభాతవార్త.** ఆకాశవాణి విజయవాడ కేంద్రం 75 వసంతాల అమృతోత్సవ వేడుకలు శుక్రవారం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయని ఆకాశవాణి, విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు హెడ్ ఆఫ్ న్యూ స్ సాయి వెంపాటి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆకాశవాణి ప్రిన్సి పల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్తా ముఖ ్య అతిధిగా హాజరయ్యారన్నారు. అమృతోత్స వ వేడుకలకు చిహ్నంగా పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి ప్రిన్సి పల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్తా మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రాత్స హించడంతో పాటు శక్తి వంతమైన సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కల్పించడంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం ముఖ్య పాత్ర పోషించిందన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో ఆకాశవాణి ఎనలేని కృషి చేసిందన్నారు. ప్రధానమంత్రి మన్ కీ బాత్ దేశంలోని 100 కోట్ల మందికి పైగా శ్రోతలకు చేరువవుతోందని, దీనిని తెలుగులో ఆం ధ్రప్రదేశ్ ప్రజలకు తీసుకెళ్లడంలో ఆకాశవాణి విజయవాడ కేంద్ర ం ముందంజలో ఉందన్నారు. ప్రాంతీయ వార్తలు, శాస్త్రీయ సంగీతం, వ్యవసాయ కార్యక్రమాలు ఆకాశవాణి విజయవాడ కేంద్రానికి ప్రజల్లో ఎనలేని గుర్తింపు తెచా ్చయన్నారు. అమృతోత్స వాలను పురస్కరించుకొని ఆకాశవాణి విజయవాడ సిబ్బందితో పాటు శ్రోతలందరికి డాక్టర్ వసుధా గుప్తా శుభాకాంక్షలు తెలిపారు. 1948వ సంవత్స రం డిసెంబర్ 1 నాటి నుంచి ఆకాశవాణి విజయవాడ కేంద్ర ంలో వివిధ విభాగాలలో విశేష సేవలు అందించి తమ ప్రతిభాపాటవాలతో జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకొని తద్వారా ఆకాశవాణి కేంద్రానికి విశేష ఖ్యాతిని సముపార్జించిన పలువురు వి శ్రాంత ఉద్యోగులను, ఆకాశవాణి విజయవాడ కేంద్ర ం ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం.సోమేశ్వరావులతో పాటు ప్రముఖ వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామి, కర్ణాటక గాత్ర సంగీత కళాకారులు మల్లాది సూరిబాబు, అనౌసర్లు డాక్టర్ బి.జయప్రకాష్, ఎస్బీ శ్రీరామ్‌మూర్తి, కలగా కృష్ణ మోహన్, కె.విజయకుమారి, మాడుగుల రామకృష్ణ, పన్నాల సుబ్రమణ్యం భట్టు, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌లు పులగూర విజయ కుమార్, ఎం,కృష్ణకుమారిలతో పాటు తదితరులను డాక్టర్ వసుధా గుప్తా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. యడవల్లి శ్రీదేవి బృందం బుర్రకథ, ఎ.కెంకట్ శిష్య బృందం కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి విజయవాడ, విశాఖపట్నం కేంద్రాల ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం.సోమేశ్వరావు, సి.సుబ్బారావు, కార్యక్రమాల విభాగాధిపతి బి.వెంకటేశ్వర్లు, వార్తా విభాగాధిపతి సాయి వెంపాటి, విజయవాడ సెంట్రల్ బూ ్యరో ఆఫ్ కమ్యూనికేషన్ జాయింట్ డైరెక్టర్ పి.రత్నాకర్, ప్రెస్ ఇన్ఫరే ్మషన్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ హాలికెరే, దూరదర ్శన్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి డాక్టర్ జి.కొండలరావు, ఆకాశవాణి విజయవాడ కేంద్ర ం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చంద్రబాబు నివాసంలో చండీయాగం

**అమరావతి, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని ఆయన నివాసంలో శుక్రవారం చండీయాగం, సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరిగే శతచండీ పారాయణ ఏకోత్తర వృద్ధి మహాచండీ యాగం, సుదర్శన నారసింహ హోమంలో భాగంగా తొలిరోజున యజ్ఞ క్రతువులు చేశారు.. ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు జరిపారు.. ప్రజలందరికీ మేలు జరగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు ప్రార్థించారు.. గుంటూరుకు చెందిన వేదపండితులు శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో 40 మంది రుత్వికులు యాగం చేపట్టారు. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు పార్టీ నేతలు కుటుంబ సభ్యులు యాగంలో పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి రాగానే భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ

## - ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు



**అమరావతి, డిజెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార వైకాపా ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తున్న టిఎన్‌టియుసి నాయకత్వం తీరు అభినందనీయమని ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిఎన్‌టియుసి ఇన్‌చార్జి దువ్వారపు రామారావు అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయకార్యాలయంలో రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షుడు గొట్టిముక్కల రఘురామరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది... ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిఎన్‌టియుసి ఇన్‌చార్జి దువ్వారపు రామారావు మాట్లాడుతూ, టిడిపి కార్మిక విభాగం టిఎన్‌టియుసి అధికార వైకాపా ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలపై నిరంతరం పోరాటం చేస్తున్నందుకు టిఎన్‌టియుసి నాయకత్వాన్ని అభినందించారు.. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భవన నిర్మాణ రంగం నిర్వీర్యం అయిపోయిందన్నారు.

సంక్షేమ బోర్డును తీసేశారని, గత టిడిపి ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధికి పాటుపడిందన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో కార్మికుల్లో చైతన్యం తీసుకొచ్చి, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని తెలిపారు. కావున నిరంతరం కార్మికుల్లో ఉంటూ అందరి సంఘటిత, అసంఘటిత రంగాల్లోని అపికప విభాగాల్లోని యూనియన్లను బలోపేతం చేసుకోవాలని అన్నారు.. కార్మికులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వ విధానాలను కార్మికులలోకి తీసుకెళ్లాలని అన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనానికి పటిష్ట ఏర్పాట్లు

## ప్రశాంతంగా దర్శన టోకెన్లు జారీ

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9ప్రాంతాల్లో కేటాయించిన సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు సామాన్యభక్తులు అందుకున్నారు. ఈ టోకెన్ల కోసం గురువారం మధ్యాహ్నానికే తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్ల వద్ద తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల భక్తులతో బాటు తిరుపతి పరిసరాల్లోని భక్తులు, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు భారీగా చేరుకున్నారు. సాయంత్రం 6గంటలకు వణికిస్తున్న చలికి సామాన్యభక్తులు టోకెన్లు కౌంటర్ల వద్ద భారీగా బారులు తీరారు. దీంతో టిటిడి నిర్ణయించిన సమయం కంటే 14గంటల ముందుగానే గురువారం రాత్రి 11.30గంటలకే శని,ఆదివారానికి సంబంధించిన టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు 90వేలు జారీ చేశారు. శుక్రవారం



ఉదయానికి రెండురోజులు టోకెన్లు పూర్తిగా కేటాయించేశారు. ఈ కౌంటర్ల వద్ద పక్కావ్యూ హంతో, పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు కార్యాచరణ రూపొందించి , క్యూలైన్లు ఏర్పాటు, పోలీసు,టిటిడి విజిలెన్స్ సిబ్బంది నియామకంతో రద్దీని నియంత్రించారు. ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలను పటిష్టంగా నిర్వహించడంతో ఎక్కడా ఏ చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా టోకెన్లు జారీచేశారు. శుక్రవారం సాయంత్రం 6గంటల వరకు 1.75లక్షల టోకెన్లు జారీచేశారు. బుధవారం 27వతేదీకి సంబంధించి టోకెన్లు రాత్రి కేటాయించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శ నాలకు సంబంధించి టిటిడి 4,23,500టోకెన్లు అందుబాటులో ఉంచింది. టిటిడి అత్యుత్సాహం, ముందుగానే రద్దీని ఊహించి ప్రకటనలు చేయడంలో చాలావరకు భక్తులు దర్శనానికి రావడానికి సాహసం చేయలేదు,

శుక్రవారం సాయం త్రానికి తమిళనాడు భక్తులు తరలివచ్చి వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు అందుకోవడానికి ఉత్సాహం చూపారు. తిరుపతి పరిసరాల్లోని స్థానికులు కూడా రాత్రి తమతమ ఆధార్‌కార్డులతో ఈ దర్శన టోకెన్లు పొందారు. సాయంత్రం తరువాత వచ్చిన భక్తులకు జనవరి 1వతేదీ వరకు ఏ రోజు భక్తులు కోరితే ఆ రోజు దర్శన టోకెన్లు కౌంటర్లలో సిబ్బంది కేటాయించారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా బిసిల రథయాత్ర

**విజయవాడ, డిసెంబర్ 22, ప్రభాతువార్త' :** రాజ్యాధికారమే లక్ష్యంగా మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్రను ప్రారంభించినట్లు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చిట్టినగర్ కొత్త అమ్మవారి గుడి నుంచి రథయాత్ర ర్యాలీ అనంతరం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సభ నిర్వహించారు. ఈ సభా సమావేశంలో మచిలీపట్నం మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్, మహిళా విభాగం రాష్ట్ర ఇన్‌చార్ ్జ వై.నూకాలమ్మ తదితరులు పాల్గొని వేదికపై ప్రసంగించారు. స్వాత్యంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా, బిసిల తలరాతలు మారలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో 90 అసెంబ్లీ, 13 పార్లమెంట్ స్థానాల్లో బిసిలకు రాష్ట్ర రాజకీయ పార్టీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీలు 275 ఎంపి సీట్లను కేటాయించాలని, ప్రకటించిన మహిళా రిజర్వేషన్ల బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బిసిలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఈ రథయాత్రలో అన్ని పార్టీల్లో బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రథయాత్ర శ్రీకాకుళం నుంచి విజయవాడ మీదుగా



మొదటి అడుగు కింద పరిగణించారు. విజయవాడ నుండి సూళ్లూరుపేట వరకు రెండో అడుగుగా, మూడో అడుగు రాయలసీమ ప్రాంతాల్లో ఈ యాత్ర కొనసాగుతుందని వివరించారు.



జివిఎంసి 86వ వార్డులో జరుగుతున్న 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు, 86వ వార్డు వైసీపీ ఇంచార్జి దామా సుబ్బారావు, గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం. ఈసందర్భంగా వారు దువ్వాడ రోడ్డు పనులను పూర్తిగా, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

## పెత్తందారీ పాలన పోయి-పేదల పాలన రావాలి : ముత్తంశెట్టి



10లో

## విశాఖలో ముగ్గురికి కరోనా పాజిటివ్

### - ఆందోళన చెందొద్దంటున్న వైద్యాధికారులు



(విశాఖపట్నం-ప్రభాతవార్త)

రాష్ట్రంలో మళ్ళీ పురివిప్పిన కరోనా ఎపికి వ్యాప్తి చెందింది. విశాఖనగరంలో ముగ్గురికి కరోనా పాజిటివ్ లక్షణాలు కనిపించడంతో జనం ఆందోళన చెందుతున్నారు. జలుబు, గొంతు నొప్పితో భాధపడుతున్న ముగ్గురు వ్యక్తులు తొలుత స్థానిక ఆసుపత్రుల్లో సంప్రదించగా వారికి ర్యాపిడ్ టెస్టులు నిర్వహించిన వైద్యులు కెజిహెచ్‌కు రిఫర్ చేసారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆదేశాల మేరకు కెజిహెచ్‌లో ఇప్పటికే 100 పడకల ప్రత్యేక విభాగం ఏర్పాటయ్యింది. దీంతో మొత్తం 24 మంది అనుమానితులకు వైద్యులు ఆర్‌టిపిసిఆర్ టెస్టులు నిర్వహించగా వారిలో ముగ్గురికి కరోనా లక్షణాలు బయటపడ్డాయి. మధురవాడలోని వాంబే కాలనీకి చెందిన 40 ఏళ్ళ వ్యక్తితోపాటు మాధవధార, దస్పల్లా హిల్స్ ప్రాంతాలకు చెందిన మరో ఇద్దరికి కూడా కరోనా పాజిటివ్ ఉందని తేలింది. దీంతో కరోనా ధృవీకరణకు ఆ వివరాల్ని ల్యాబ్‌కు పంపించారు. అయితే ఎవరూ ఆందోళన చెందవద్దని, జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తం కావాలని వైద్యులు సూచిస్తున్నారు. కరోనా పాజిటివ్ సోకిన ముగ్గురి 'జర్నీ హిస్టరీ'పై ఆరా తీస్తున్నామన్నారు. గతంలో వచ్చిన కరోనాపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అనేక మంది కరోనాకు గురయిన సంగతి తెల్సిందే. అందువల్ల ప్రజలంతా కరోనా విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ముందు జాగ్రత్తగా మాస్కులు ధరిస్తే కరోనా వ్యాప్తికి అడ్డుపడగలదని వైద్యులు తెలిపారు. ఎటువంటి అనుమానాలు వద్దన్నారు.

## జగన్‌ది నిజమైన ప్రజాప్రభుత్వం : ఎంపి



జగదాంబ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నిజమైన ప్రజాప్రభుత్వం అని వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.300 లకు పెంచుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చారని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. వృద్దులు, వితంతువులు, వస్త్రకా రులు, కల్లుగీతకార్మికులు, చర్మకారులు, మత్స్యకారులు, ఇతర లబ్దిదారులు, రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల మంది కళ్ళల్లో ఆనందం నింపారన్నారు.

**-జాతీయ ప్రాముఖ్యత పొందిన భోగాపురం ఎయిర్‌పోర్ట్**

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో నేషనల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ రూ.675 కోట్లు పెట్టుబ డితో ప్రాజెక్టు జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకుందని విజయసాయిరెడ్డి అన్నారు. గతంలో అద్భు తమైన రీతిలో హైదరాబాద్ విమానాశ్రయం నిర్మాణం చేపట్టి విశ్వవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న జిఎంఆర్ సంస్థ అదే పంథాను భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలోను కొనసాగిస్తుందని గట్టిగా నమ్ముతున్నానన్నారు.

**-చంద్రబాబు హామీలిస్తే రాష్ట్రం శ్రీలంక కాదా?**

జగన్మోహనెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంకగా మారిపోతుందని గగ్గోలు పెట్టిన పచ్చమీడియాకు ఏదోలా అధికారం చేజిక్కించుకోవాలన్న దురభిప్రాయంతో ఇప్పుడు ఇస్తున్న దానికన్నా మూడింతలు ఇస్తామన్నచంద్రబాబు హామీలతో రాష్ట్రం శ్రీలంకగా మారదా? అని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రశ న్నకు పచ్చ మురా సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

## సమస్యలు తెలుసుకుంటూ... ఆప్యాయంగా పలకరిస్తూ

### - కొనసాగుతున్న ఎంపి పాదయాత్ర - అడుగడుగునా ప్రజల ఆశ్వీరాదాలు





10లో

## 22వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలిలో ఎంవివి



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పిఠాపురం కాలనీ కళాభారతి వద్ద సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 22వ వార్డులో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఆవిష్కరణ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో గడిచిన 4 1/2 ఏళ్ళుగా విశాఖ ఎంతో అభివృద్ధి చెందిందని అదేవిధంగా ఈ ప్రాంతములో కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాల గెడ్డల ఆధునికరణ పనులు, వైద్య కేంద్రాలు నాడునేడు పనుల్లో భాగంగా పాఠశాలల అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. రానున్న కాలంలో మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించి గెలిపించాలని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, జెసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి సచివాలయం కన్వీనర్లు బిఎల్‌ఏలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వైకుంఠ ఏకాదశి



విశాఖసిటీ డిసెంబర్ 22, ప్రభాతవార్త

హిందువులకు అతి పవిత్రమైన రోజుగా భావించే వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం శనివారం నిర్వహిస్తున్నారు. వేకువజామునుండి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అభిషేకాలు చేసి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. అనంతరం ఉత్తరద్వారం గుండా వచ్చిన భక్తులకు స్వామివారు ప్రత్యేక దర్శనం ఇస్తారు. ఈ ఏడాదిలోనే రెండు వైకుంఠ ఏకాదశి వచ్చింది. మొదటి ఏకాదశి జనవరి 2 న తిరిగి ఏడాది చివరిలో శనివారం వచ్చింది. ప్రతి ఏటా సూర్యడు దక్షిణయానం నుంచి ఉత్తరయానంలోకి ప్రవేశించడానికి ముందు వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అని అంటారు. పురాణాల ప్రకారం శ్రీ విష్ణుమూర్తి - మిగతా 10లో

## పాఠశాలలో స్వచ్ఛ ప్రమాణ్ నిర్వహణ



10లో

## ప్రజా సౌకర్యార్థమై రోడ్డు విస్తరణ

### - జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ 5వ జోన్ పరిధిలోగల మాధవధార మెయిన్ రోడ్డు నుంచి అక్కయ్యపాలెం నరసింహనగర్ రైతు బజార్ వరకు రోడ్డు విస్తరణ పనులు నేపథ్యంలో 5వ జోన్ పరిధిలోగల మ్యారేట్ హోటల్ జంక్షన్ నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ఉన్న 60 అడగుల రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులకు కొంత ఇబ్బందులు కలిగించినప్పటికీ ప్రజల సౌకర్యార్థమై ఈ విస్తరణ పనులు చేపట్టామని 5వ జోన్ టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో విస్తరణ పనులు సాగుతున్నాయని కమి షనర్ తెలిపారు. ఈవిషయం పై స్థానికులు అభ్యంతరం తెలిసినప్పటికీ వారందరికీ నచ్చచెప్పి విస్తరణ పనులు ప్రజా సౌకర్యార్థమై చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు విస్తరణలో 22భవనాలు ఉండగా వీటిలో ముగ్గురు కోర్టును - మిగతా 10లో

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

### - సీఎం బాక్సింగ్ స్టేట్ ఛాంపియన్ పోటీలు నిర్వహణ - ముఖ్యఅతిథిగా మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరు





విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వై.యం.సి.ఏ. సమీపంలో సీఎం బాక్సింగ్ స్టేట్ ఛాంపియన్ షిప్ పోటీలను మేరీటైం బోర్డు చైర్మన్ వెంకట్ రెడ్డి నిర్వహించారు. ఈపోటీలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోటీలలో పాల్గొనేందుకు కనీసం 35లక్షల మంది తమ తమ పేర్లను నమోదు చేసుకుంటూరని ముందు భావించాం తాజా సమాచారాన్ని బట్టి కోటి 20లక్షల మంది ఆడుదాం ఆంధ్రలో వివిధ క్రీడలలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరుస్తూ తమ పేరు నమోదు చేసుకున్నారని మంత్రి అమర్నాధ్ చెప్పారు. అంతకుముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పార్టీ నాయకులు శ్రేణులు, ఇక్కడ ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను మంత్రి అమర్నాధ్ కట్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వీరంతా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## పోలమాంబ ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

10లో




# నేడు అప్పన్న వైకుంఠ ద్వారదర్శనం

సింహాచలం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మనసా, వాచ, కర్మణా భగవంతునిపై విశ్వాసంతో ముందుకు నడిస్తే సంతృప్తికరమైన దర్శనం అభిస్తుందని ,భగవంతుడు అందని వాడని.. ఎవరు ఎలా మొక్కినా అందరిని ఒకేలా కటాక్షిస్తాడని,మనం ఎంత ప్రశాంత చిత్తంతో స్వామి దర్శనానికి వచ్చామన్నదే ముఖ్యం అంటూ దేవస్థానం ఈఓ.ఎస్శ్రీనివాసమూర్తి, ఏసిపి అన్నెం నరసింహమూర్తి అన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా సింహచలేశుని ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు శుక్రవారం పరిశీలించిన అధికారలు విలేఖరులతో మాట్లాడుతూ వేదాంత ధోరణిలో భక్తులకు హితోపదేశం చేశారు. ఈ ఏడాది జరిగిన చందన యాత్ర సందర్భంగా చోటుచేసుకున్న దురదృష్టకర పరిణామాలు నేపథ్యంలో అధికారలు సరికొత్త పంతాలలో భక్తులను జాగృతి పరిచేలా సందేశమిచ్చారు. ముఖ్యంగా ఏసిపి నరసింహమూర్తి తనదైన శైలిలో భక్తులకు పిలుపునిచ్చారు. అన్ని ప్రభుత్వ శాఖ సహకారంతో దేవస్థానం ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ముక్కోటి ఏకాదశి విశిష్టతను కూడా చెప్పిన ఏసిపి భక్తులు సంవ్యమనంతో ఉవడాలని సూచించారు. అధికారలు నిర్దేశించిన సూచనలు పాటిస్తూ భగవంతుడి దర్శనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉట్టిపడేలా అందరం కలిసి ముందును వెళ్లాలని సూచించారు. 400 మంది పోలీసులతో అటు ట్రాఫిక్లో ఇటు శాంతిభద్రతలు పరిరక్షించడం జరుగు తుందని ఆయన అన్నారు. బక్తులు వేలాదిగా తరలివచ్చినప్పుడు స్వీయ నియంత్రణ అవసరమని హితవుపలికారు. మీ భద్రత మాది భరోసా ప్రశాంతంగా వచ్చి అప్పన్న స్వామిదర్శనం చేసుకోవాలని ఏసిపి పిలుపునిచ్చారు. భగవంతుడి ఉత్సవం అంటే అందరి పండుగ అని ఈఓ శ్రీనివాసమూర్తి అన్నారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. రద్దీ దృష్ట్యా అంతరాలయం దర్శనాలు రద్దు చేసినట్లు ప్రకటించారు.ఉదయం ఐదున్నర నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్తరద్వారం భక్తులు దర్శన భాగ్యం కల్పిస్తామని ఎవరూ తొందర పడాల్సిన అవసరం లేదని చెప్పారు.

# ఏఎంసి డైరెక్టర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



అరకులోయ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం పరిదిలో ఏఎంసి డైరెక్టర్ మరియు వైసిపి సీనియర్ నాయకుడు కిరసాని రాందాస్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనిలో బాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురష్కరించుకుని గురువారం అరకులోయ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద కిరసాని రాందాస్ విశాఖ ఏయు ప్రొపెసర్ పి అర్జున్, మాజీ సర్పంచ్ సమర్ధి రఘునాధ్,తదితరులతో కలిసి నిరుపేదలకు రగ్గులు, చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కిరసాని రాందాస్ మాట్లాడుతూ కిరసాని శ్యాం సుందరం సేవా ఆర్గనైజింగ్ సంస్థ ఆధ్వ ర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి జగనన్న పుట్టిన రోజు సందర్భంగా అరకులోయ లో పేదలకు రగ్గులు, చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. సిఎం పుట్టిన రోజున పేదలకు రగ్గులు, చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసిపి కి మద్దతు తెలిపి ఓటు తో ఆశ్వీరదించాలని కోరారు. నవరత్నాల అమలు తో అర్హులైన పేద ప్రజలందరికీ పధకాలు దరి చేరాయని చెప్పారు. అలాగే వైసిపి పాలనలో గిరిజన గ్రామాలకు మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చాయని, విధ్య, వైద్యం, తాగునీరు వంటి సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. అలాగే రహదారులు అందుబాటులోకి రావడం వలన గిరిజన ప్రాం తంలో రవాణా సమస్య కొంతమేరకు పరిష్కారం అయ్యిందన్నారు. కాగా గిరిజన ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం తన అదృష్టంగా బావిస్తున్నాని చెప్పారు. భవిష్యత్లో ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని స్పష్టం చేసారు. వైసిపి అరకులోయ నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

# గిరి సమస్యలపై సిఎం ప్రస్తావించకపోవడం తగదు

## - గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో

అరకులోయ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:




చింతపల్లిలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో గిరిజన సమస్యలపై ప్రస్తావించకపోవడం తగదని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అన్నారు. శుక్రవారం దీనిపై గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద రాస్తారోకో, నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదివాసీ ప్రాంతం లో పర్యటిస్తున్నారని, ఈ పర్యటన తో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో ఎదురు చూసిన ఆదివాసీలకు నిరాశే మిగిలిందన్నారు. చింతపల్లి పర్యటనలో సిఎం కనీసం గిరిజన సమస్యలపై ప్రస్తావించలేదని, దీంతో గిరిజనులందరూ నిరాశ చెందారన్నారు. జీవో నెంబర్ 3 రద్దయి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని, ట్రైబల్ అడ్వైజర్ కమిటీ లో జీవో నెంబర్ మూడును చట్టబద్ధత కోసం తీర్మానం చేసామని ప్రకటించిన ప్రభుత్వం ఆదివాసులను నమ్మించి మోసం చేసిందన్నారు. శత శాతం ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వలన పాడేరు ఐటిడిఏ పరిధిలోని గురుకులం, ఏకలవ్య పాఠశాల, కళాశాలల్లో మరియు శిశు సంక్షేమ శాఖల్లో ఒక్క ఆదివాసీకి కూడా అవకాశం లేకపోవడం పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ప్రకటన చేస్తారని ఆదివాసి యువతీ, యువకులు ఆశించారన్నారు. కాఫీ రైతుల 60 కోట్లు బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. ఆర్గానిక్ కాఫీ కి నిలయమైన పాడేరు ఏజెన్సీలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే వేలాది మంది ఆదివాసీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కాగా గిరిజన ప్రాంతంలో అనేక సమస్యలు దీర్ఘకాలిక సమస్యలుగా మిగిలిపోతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షులు జి బుజ్జిబాబు, మండల నాయకులు కె జగన్నాధం, కె బుజ్జిబాబు, సత్యారావు, అప్పలస్వామి, చిట్టిబాబు, భావాని, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో అంగన్వాడీల రాస్తారోకో



రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో జరుగుతున్న అంగన్వాడీల నిరవధికసమ్మె 11 రోజుకు చేరింది. శుక్రవారం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రాస్తారోకో దీక్షా శిబిరం వద్ద జరిగింది. గౌరవ వేతనం వద్దు కనీస వేతనం కావాలని, గ్రాట్యూటీని ఇవ్వాలని, రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలంటూ నినాదాలు చేసారు.రాస్తారోకో సందర్భంగా వాహనాలు చాలాసేపు నిలిచిపోయాయి. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు దిన్నా నృత్యాలు, కోలాటం వేసారు. ఈసందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ 2019సం.లో ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చక సమ్మెకు దిగవలసి వచ్చిందన్నారు. సిఐటియు నాయకులు పుల్లా రామారావు మాట్లాడుతూ తెలంగాణా కంటే అదనంగా వేతనం వెయ్యిరూపాయలు పెంచుతామని చెప్పిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టు కోవాలన్నారు. సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని రామారావు వెల్లడించారు. చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, పుల్లా రామారావు, తాటితూరి శ్రీనివాస్, అంగన్వాడీ యూనియన్ నాయకులుఎల్.సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి,చిన్నమ్ములు, రమణి, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, అన్ని అంగన్వాడీ కేంద్రాలు వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# ఉపాధి పథకం హామీ మేట్లకు శిక్షణ

రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ మీటింగ్హాలులో శుక్రవారం ఉపాధిహామీ మేట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏపిఓ సురేష్కుమార్ మేట్లు పాటించాల్సిన విధులు, కొలతలులో జాగ్రత్తలు, మస్టర్లు నమోదు వంటి అంశాలను వివరించారు.

# గ్రూప్-1 సాధించిన శ్రీ విద్యను అభినందించిన పిఓ



చింతూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

చింతూరు మండలం కుమ్మూరు గ్రామానికి చెందిన శ్రీవిద్య గ్రూప్-1లో ఇటీవల ఎం పికైంది. ఏలూరు జిల్లాలో ఎటిఓగా నియమించబడింది. దాంతో శుక్రవారం చింతూరు ఐటిడిఏ కార్యాలయంలో శ్రీవిద్యను చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ఆమె ను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ శ్రీవిద్యను ఆదర్శంగా తీసుకొని గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఐటిడిఏ ద్వారా అందిస్తు న్న సివిల్స్,గ్రూప్1 శిక్షణ తరగతులను సద్వి నియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కొయ్యూరులో ఆర్టీసీ కాంప్లెక్స్ అవసరం!

## - సిఎం జగన్కు మండల సమస్యలు విన్నవించిన ఎంపిపి రమేష్

కొయ్యూరు, డిసెంబర్22, ప్రభాతవార్త



మండలంలోనేకాక మండలేతరలోని చుట్టుపక్కల వందల గ్రామాలకు కేంద్రంగా ఉన్న మండల కేంద్రమైన కొయ్యూరులో ఆర్టీసిబస్కాంప్లెక్సు అవసర ఎంతైనా ఉందని, ప్రజల ప్రయోజనం దృష్ట్యా మంజూరుచేయాలని సిఎం జగన్కు ఎంపిపి బడుగు రమేష్బాబు విన్నవించారు. ఈనెల21న చింతపల్లి విచ్చేసిన సిఎంజగన్ను కలిసిన ఎంపిపి రమేష్ ముందుగా మండలప్రజానీకం తరపున సిఎంకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అటుపై మండలంలోని ప్రధానసమస్యలను సిఎందృష్టికి లిఖితపూర్వకంగా తీసుకెళ్లి మంజూరుచేయాలని అభ్యర్థించారు. వీటిలో ముఖ్యంగా మండలకేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, వందమందికిపైగా విద్యార్థులుగల రేవళ్లగ్రామంలో ప్రభుత్వప్రాథమిక పాఠశాల మంజూరుచేయాలని, కాకరపాడు హైవే నుంచి మండలకేంద్రానికి రోడ్డు విస్తరణ చేయాలని, అలాగే మద్యలోగల రెండు వంతెనలు ఆధునీకరించాలని, మండలకేంద్రం నుండి జిల్లాకేంద్రానికి గల వీలుగా గల బూదరాళ్ల-పెదవలస ఘాట్రోడ్డులో అధికంగా ప్రమాదాలు సంభవి స్తున్నందున ఆ రోడ్డును విస్తరించాలని, మండలకేంద్రంమైన రాజేంద్రపాలెం నుండి శనివారపు పాడు మధ్యలో కాలువపై వంతెన నిర్మించాలని, వందల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే కింవచవా నిపాలెం రిజర్వాయర్ మరమ్మతులు చేయాలని కోరారు. వీటిపై సిఎర్ సానుకూలంగా స్పందించినట్టు ఎంపిపి బడుగురమేష్ తెలిపారు. ఈ సమయంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కూడా అక్కడే ఉన్నారు.

# జగన్ జన్మదినం..అవ్వాతాతలకు సాయం!



కొయ్యూరు, డిసెంబర్22, ప్రభాతవార్త

తన అభిమాన నేత జన్మదినం సంధర్భంగా ఏదోఒక సేవాకార్యక్రమం చేయాలని భావించిన వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రీమెలగంగాధర్ శుక్రవారం తనస్వగ్రామమైన అంతాడ పంచాయితీ కొత్తపల్లిలో స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు చేతులమీదుగా 50మంది వృద్ధులకు రగ్గులు పంపిణీచేసారు. అవ్వాతాతలతో సిఎంజగన్ జన్మదిన కేక్కట్ చేయించిన రీమెలగంగాధర్ ఈ సంధర్భంగా గంగాధర్ మాట్లాడుతూ-జగన్ జన్మదినం సంధర్భంగా ఏదోఒక సేవాకార్యక్రమం నిర్వహించి తద్వారా జగన్పై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలన్న తపనతో తన మిత్రుడైన వైసిపినేత గౌస్ సూచనతో ఈ రగ్గుల పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. జగన్కు అవ్వాతాతలంటే ప్రత్యేకాభిమానం కాబట్టి వారిచేతే కేక్ కట్చేయించినట్లు తెలిపారు. వార్డుమెంబర్ పాంగిసత్యవతి, పాంగిపోతురాజు, వైసిపినాయకులు సరమండ అగ్గిరాముడు, వాలంటీర్లు పాంగి కన్నబాబు, అల్లంపల్లి కనకమహాలక్ష్మి, కొర్రువీర్రాజు, తదితర కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# 'ఆశ్రమ'లో పిక్నిక్ "సందడే సందడి'



కొయ్యూరు, డిసెంబర్22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొయ్యూరులోని గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమోన్నతపాఠశాల-1, అలాగే బాలుర-2లలో శుక్రవారం వనభోజనాల సందడి కనిపించింది. ఎదురెదురుగా ఉన్న ఈ రెండు ఆశ్రమ పాఠశాలల్లో ఒకేరోజు పిక్నిక్లు ఏర్పాటుచేయడంతో శుక్రవారం ఈ ప్రాంతమంతా పండగ వాతావరణం చోటుచేసుకుంది. బాయ్స్-1లో హెచ్ఎం ఎస్బివిమూర్తి, హెచ్డబ్ల్యుఓ రానామోహన్, ఉపాధ్యాయులు అంబటిరామారావు, అంబటి రాము, మొట్టడం త్రిమూర్తులు, ఎస్.అశోక్కుమార్, శ్యామల వీర్రాజు తదితర సిబ్బంది, విద్యార్థుల ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించగా, బాయ్స్-2లో హెచ్ఎం దట్టెంబాలమురళీకృష్ణ, హెచ్డబ్ల్యుఓ దుమంతి వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థుల నేతృత్వంలో పిక్నిక్ సందడి సాగింది. ఈ సంధర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అతిధులను అమితంగా అలరించాయి. బాలుర-2లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# అదృశ్యమైన ఇద్దరు వలస కూలీలు..?

కొయ్యూరు, డిసెంబర్22, ప్రభాతవార్త



పొట్టకూటికని మండలం నుండి వలసవెళ్లిన ఇద్దరు కూలీలు గత 20రోజులుగా అదృశ్యమైనట్టు బాధిత కుటుంబీకుల ద్వారా తెలిసింది. మండలంలోని అంతాడ పంచాయితీ, మునసల గ్రామానికి చెందిన పొటుకూరి వెంకటస్వామి, అలాగే బంగారంపేట పంచాయితీ, బలుసుకూరపాకలు గ్రామానికి చెందిన కురుజురాంబాబు అనే ఇద్దరు కూలీలు జామాయిల్చెట్లు నరుకుడు పనినిమిత్తం గతనెల2వ తేదీన తెలంగాణాలోని గద్వేలుకు స్వగ్రామాలనుండి మద్యవర్తుల సమక్షంలో బయలుదేరి వెళ్లారు. అయితే ఈ కూలీలు ఇరువురూ అక్కడ పనిప్రదేశానికి చేరుకోనట్టు రెండు,మూడు రోజుల తరువాత మండలంలోని కుటుంబీకులకు తెలియడంతో అప్పటినుండి గద్వేలు పరిసర ప్రాంతాల్లో వారి ఆచూకీకోసం ప్రయత్నించినప్పటికీ ఫలితం దక్కనట్టు తెలిసింది. దీనితో శుక్రవారం వెంకటస్వామి కుమారుడైన దారమల్లేసు కొయ్యూరు పోలీసులకు ఈ అదృశ్యవిషయమై ఫిర్యాదుచేసినట్టు తెలిపారు.

# నృత్యాలు,మానవహారాలు..'అంగనవాడీ' నిరసనలు



కొయ్యూరు, డిసెంబర్22, ప్రభాతవార్త

గతకొన్ని రోజులుగా వివిధ రూపాలలో నిరశన కార్యక్రమాలు చేపడుతున్న అంగనవాడికార్యకర్తలు ఇందులో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలో మానవహారం నిర్వహించి, నృత్యాలు చేసి తమ నిరశనను తెలియజేసారు. సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అంగనవాడి యూనియన్ నేత అచ్చియమ్మ, జిపిరమ్యలత, రాజేశ్వరి, డివిరమణమ్మ తదితరుల నేతృత్వంలో రాజేంద్రపాలెంలో గుడ్లపల్లి జంక్షన్లో కొంతసేపు మానవహారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో కొయ్యూరు సిఐ బాజీలాల్, కొయ్యూరు, మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్, సిబ్బంది అక్కడకు చేరుకుని ట్రాఫిక్కు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టారు. అటుపై అంగనవాడినిరశన శిబిరంవద్ద వర్కర్లు, హెల్పర్లు నృత్యాల రూపంలో తమకు న్యాయం చేయాలంటూ, తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ ప్రభుత్వాన్ని కోరారు.

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆపన్న హస్తం

పాడేరు,డిసెంబర్2,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మరో సారి అప్పన్నులకు అండగా నిలిచారు.అల్లూరి జిల్లా చింతపల్లిలో గురువారం తన పర్యటనలో భాగంగా ఆయన పలువురు నుంచి వినతులు స్వీకరించారు. వివిద అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి మందులు,వైద్యం ఇతర అవసరాల కోసం వచ్చిన వినతులు పట్ల సానుకూలంగా స్పందించిన జగన్మోహన్రెడ్డి బాదితులు పట్ల మానవత్వంతో స్పందిం చాలని ఉదారంగా ఆదుకోవాలని అక్కడ ఉన్న జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్ను ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ముగ్గురు బాధితులకు లక్ష రూపాయలు చొప్పున మూడు లక్షల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలకు ఆర్ధిక సహాయంగా జమ చేసారు.సిఎం ఆదేశించిన 24 గంటల్లో ఈ ఆర్ధిక సహాయం అందజేయడం గొప్ప విషయమని లబ్దిదారులు సిఎం వైఎస్ జగన్కు కృతజ్ఞతలు తెలియజేసారు.ఆర్ధిక సహాయం అందుకున్న వారిలో చింతపల్లి మండలం గుమ్మడిగొండ గ్రామానికి చెందిన అడిగర్ల రమ్యశ్రీగత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన కండరాల వ్యాధితో మంచానికి పరిమితం అయి ఉంది దీంతో సిఎంను ఆర్ధిక సహాయం కోరడంతో లక్ష రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు.చింతపల్లి గ్రామానికి చెందిన పంపోతి కొండబాబు గత కొన్నాళ్లుగా బ్రేయిన్ క్యాన్సర్తో బాధపడుతూ మంచాన పడి ఉన్నాడు దీంతో సిఎంను ఆర్ధిక సహాయం చేయాలని కోరడంతో లక్ష రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు.చింతపల్లి మండలం దిబ్బగరువు గ్రామానికి చెందిన మోరి కృష్ణవేణి పక్షవాతం వ్యాదితో బాధపడుతూ మంచానికి పరిమితం కావడంతో సిఎం ఆదేశాలు మేరకులక్ష రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు.ఈ మేరకు సంబందిత చెక్ను వారివారి ఖాతాలకు నేరుగా జమ అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేసి లబ్దిదారులకు సమాచారం అందించారు.

# ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త




విశాలాక్షినగర్ సవేరా హెచ్.పి. గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద శుక్రవారం ఉచిత గ్యాస్ కనెక్షన్ లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకం ద్వారా వీటిని చేసినట్లు ఏజెన్సీ అధినేత మొల్లి నిర్మలకుమారి తెలిపారు. తొలి విడతగా 20 మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసామని తెలిపారు. మేనేజర్ నమ్మిగణేష్, కె.వరలక్ష్మి, కె. విజయ, ఒమ్మి రాజు, గొలగాని కుందన్ పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ధరలు వెంటనే తగ్గించాలి

## - పాడేరు సబ్స్టేషన్ వద్ద బిజెపి నేతల ధర్నా



పాడేరు,డిసెంబర్22,ప్రభాతవార్త:

రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేసారు.శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలు మేరకు పాడేరు ఈపిడిఎల్ సబ్స్టేషన్ ఎదుట పాడేరుఅసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసనగా అక్రమ విద్యుత్ కోతలు నివారించాలని,పెంచి విద్యుత్ చార్జీల ధరలను తగ్గించాలని,వైసిపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను విడనాడాలని నినాదాలు చేస్తూ సబ్స్టేషన్ ప్రధాన గేటును మూసివేసి ధర్నా చేస్తూ నిర్భందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాంగిరాజారావు మాట్లాడుతూ ప్రతీ పేద,మద్యతరగతి ప్రజలపై విద్యుత్ చార్జీల పెంపు నడ్డి విరిచిందన్నారు.వైసిపి అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి మాటతప్పారని పాంగి రాజారావు విమర్శించారు.బిజెపిసీనియర్ నాయకురాలు కురుసాపార్వతమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పేదలకు అందిస్తున్న పథకాలను సిక్కర్లు వేసుకుంటూ ప్రచారం చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఫధకాలను నీరుగార్చుతున్నారని పార్వతమ్మ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జిల్లా కార్యదర్శులు సల్లారామకృష్ణ,డా.రాఘవేంద్రరావు,బిజెపి మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రవికుమార్ పెనుమాక,నాయకులు కె.రాజారావు,నందోలి ఉమ,గోపాల్పాత్రుడు,జోనల్ ఇన్చార్జిలకే భాస్కర్,మోర్చ మండల పార్టీ అధ్యక్షులు అనంతయ్య,మైనార్టీ జిల్లా అధ్యక్షులు పాపాటిరాజు,ఉపాధ్యక్షులు ఎం.రమణ బిజెపి మహిళా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11వ రోజుకు చేరకుకున్న అంగన్వాడీల సమ్మె

పాడేరు,డిసెంబర్22,ప్రభాతవార్త:



అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ పాడేరులో నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారంకు 11వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా అంగన్వాడీ సమ్మె శిభిరానికి టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గిడ్డి వలరక్ష్మి సందర్శించి సమ్మెకు టీచర్స్ యూనియన్ సంపూర్ణమద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలోఅంగన్వాడీల సంఘం నాయకులు,సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా నూతన కార్యవర్గం




పాడేరు,డిసెంబర్22,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రధమ మహాసభలు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.జీవన్,పి.చిన్నారావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా అధ్యక్షులుగా కొర్రా కార్తీక్,కార్యదర్శిగా పాంగి జీవన్కృష్ణ,ఉపాధ్యక్షులుగా ఎస్.ఐసుబాబు,సాంబ, నవీన్,సహాయ కార్యదర్శులుగా సురేష్,రాణి,సింహాద్రి ఎన్నికయ్యారు.నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై భవిష్యత్లో ఉద్యమం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# వాలంటీర్ల సమస్యలు పరిష్కరిస్తా

పాడేరు,డిసెంబర్22,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లాలో వాలంటీర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని చింతపల్లిలో పర్యటించిన రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి వినతి పత్రంఅందజేసినట్టు వాలంటీర్ల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ముసురేష్బాబు తెలియజేసారు. వాలంటీర్లకు న్యాయం చేస్తానని వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటులో తాను చెప్పిన మాటను కట్టుబడి ఉంటానని సిఎం జగన్ తనతో చెప్పారని ఆయన తెలిపారు.సిఎం జగన్ను కలిసిన వారిలో వాలంటీర్ల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు కొమ్మరాంబాబు,చింతపల్లి మండల అధ్యక్షులు వేములపూడి పరమేశ్వరరావు,ఉపాధ్యక్షులు అరడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# నేడు శాంతాక్లాస్ ర్యాలీ

## -పోస్టర్ ఆవిష్కరించిన డా.రతన్రాజు, డా.మాథ్యూపీటర్

జగదాంబ, డిసెంబర్ 22,ప్రభాతవార్త

ఈనెల 23వ తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి చిన్న వాల్తేర్ వైఎంసిఎ దగ్గర నుండి ఆర్క బీచ్ దగ్గర ఫిష్ ఎక్వేరియం వరకు క్రిస్మస్ పండుగ సందర్భంగా స్కూల్ పిల్లలచే గ్రేటర్ విశాఖ శాంతాక్లాస్ర్యాలీని యాక్మి స్వచ్ఛంద సేవా సంస్థ, ఆర్ఆర్టీం ఫ్రీడమ్, ఐటిసి గ్లోబల్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్టు యాక్మి సంస్థ అధినేత యాక్మి ప్రతాప్కుమార్ వెల్లడించారు.శుక్రవారం నగరంలోని హోటల్ జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను కల్వరిబాప్టిస్టు చర్చి ట్రస్టు సెక్రటరీ జి.మాథ్యూపీటర్, డా.పొలమరశెట్టి రతన్రాజు తదితరులు ఆవిష్కరించారని తెలిపారు. గత 20 సంవతసరాలుగా ఎన్నో విన్నూత్న కార్యక్రమాలు చేపట్టి నిర్వహించి అందరి మన్ననలు పొందుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శాంతాక్లాస్ దుస్తులు ధరించి స్కూల్ ఆఫ్ వండర్కిడ్స్ చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.యాక్మి సెక్రటరీ ఆనంద్కుమార్, తిలక్,సెమిత్రి అధ్యక్షులు జార్జి ఛీడి ,తదితరులు పాల్గొన్నారు.


# మన్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

చింతూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

చింతూరు మన్యంలోని గూడూరు,కొత్తపల్లి గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప ప్రచార యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమము ద్వారా ప్రధాని మోడి నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.కార్యక్రమంలో మండల అద్యక్షులు డివి రమణరెడ్డి,ఎపిఎం నాయుడు,నీలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో

చింతూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



అంగన్వాడిలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గత 11 రోజులుగా ఆందోళన చేస్తున్నారు.అయినా ప్రభుత్వం నుంచి పెద్దగా స్పందన లేకపోవటంతో శుక్రవారం చింతూరులో అంగన్వాడిలు సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమములో సిఐటియు నాయకులు వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడిలు గొంతెమ్మ కోరికలు అడగటం లేదని,తమ న్యాయమై డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నారని అయినా ప్రభుత్వం స్పందించటం లేదని,ఈనెల 25 వరకు వేచి చూసి ఆందోళన మరింత ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. సిఐటియు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్,యంపిటిసి వేక రాజ్కుమార్,జయ,నూకతర్నం,పార్వతి,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# సమరసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం

కూనవరం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :




మండలంలో సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది హిందువులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పవనగిరి స్వామి పాల్గొని సనాతన ధర్మం గురించి వివరించారు. మరో ముఖ్య అతిథిగా గోదావరి జోన్ ప్రచారక్ శ్రీ జగన్నాథం శ్రీ అయోధ్య రామ మందిరం నుండి తీసుకొచ్చిన అక్షింతలను అందరికీ పంపిణీ చేశారు. శ్రీ చిత్తరంజన్, మండల కమిటీ సభ్యులు, డివిజన్ కమిటీ నోముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నటి మేఘనా లోకేష్ సందడి



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

స్టెల్లారో బ్రాండ్స్‌కు చెందిన ప్రముఖ డైరెక్ట్ టు కన్స్యూమర్ భారతీయ ఫ్యాషన్ బ్రాండ్ రంగిత, విశాఖలోని సీఎంఆర్ సెంట్రల్ గాజువాకలో తన మొదటి ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్‌లెట్‌ను ఘనంగా ప్రారంభించింది. ఇది ఏపీలోని కోస్తా ప్రాంతాల ప్రజల ఫ్యాషన్ అవసరాలను తీర్చడం ద్వారా, ఆన్‌లైన్ బ్రాండ్ నుంచి భౌతిక రిటైల్ ఉనికితో రంగిత ఒక మైలురాయి ని నెలకొల్పింది. ప్రారంభోత్సవానికి నటి మేఘనా లోకేష్ హాజరయ్యారు. సమకాలిన డిజైన్ ల ప్రత్యేకమైన సమే ్మళనానికి ప్రసిద్ది చెందిన రంగిత కలెక్షన్, అనేక రకాల ఎథినిక్ దుస్తులను అందిస్తుంది. ప్రతి షాపర్ తమ వ్యక్తిగత స్టైల్ ను ప్రతిబింబించే వాటిని పొందవచ్చని ఇది నిర్ధారిస్తుంది. కొత్త స్టోర సౌకర్యవంతమైన ఫిట్టింగ్ జోన్‌లు దుస్తులు మార్చుకునేందుకు గదులు, చక్కని షాపింగ్ వాతావరణాన్ని కలిగి ఉందన్నారు. రంగిత విస్తృతమైన ఆన్‌లైన్ ఉనికిని కలిగి ఉంది. అమెజాన్ అజియో, ఫ్లిప్‌కార్ట్ మింత్రా, టాటా క్లిక్ వంటిఫ్లాట్ ఫారమ్‌లలో అందుబాటులో ఉంది. దక్షిణాది మార్కెట్‌పై వ్యూహాత్మక దృష్టితో ప్రారంభంనుంచి భారతదేశం వ్యాప్తంగా విస్తృత విస్తరణకు వెళ్లాలని బ్రాండ్ భావిస్తుంది. రంగిత అభివృద్ధి చెందుతూ విస్తరిస్తూనే ఉంది. విశాఖలో తరమొదటి స్టోర ఫ్యాషన్ ప్రియులకు మైలురాయిగా మారనుంది. భారతీయ ఫ్యాషన్ పరిశ్రమలో బ్రాండ్ పెరుగుతున్న వారసత్వానికి నిదర్శనంగా నిలిస్తుంది.

# అమేజాన్ ఫ్రెష్‌లో వింటర్ స్టోర్

జగదాంబ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

శీతాకాలం సమీపించడంతో ప్యాంట్రీకి అవసరమైన కిరాణా సరుకులతో నింపడం ప్రాధన్యతగా మారిందని,ఈ అవసరాలను తీర్చడానికి అమేజాన్ ఫ్రెష్ ఒక సౌకర్యవంతమైన విధానంగా మారింది. మీ ఇంటియొక్క సౌకర్యంలో వెచ్చగా ఉండండి, హాట్ చాకొలెట్, సూప్స్, గ్రనోలాబార్స్, తాజా పండ్లు, కూరగాయాలుస్ట్రాబెర్రీస్, స్వీట్‌కార్న్,గుమ్మడికాయ వంటి తాజా పండ్లు వంటి ఉత్పత్తులు సహా మీ కిరాణా అవసరాలు అన్నింటిని పౌషకాహార భోజనాలు తయారుచేయడానికి అమేజాన్‌ఫ్రెష్ వింటర్ స్టోర్ నుండి మీ ఇంటివద్ద పొందండి.నివియా, వేజ్‌లైన్, ల్మాంటే, ఏరియల్, ఐటిసి, సఫోలా వంటి ప్రసిద్ది చెందిన బ్రాండ్‌స నుండి కస్టమర్‌స సింగిల్ ఆన్‌లైన్ గమ్యస్థానం నుండి సౌకర్యవంతమైన డెలివరీ ఆప్షన్‌తో కొన్ని ఉత్తేజభరితమైన ఆఫర్‌స కూడా అన్వేషించవచ్చు.కొత్తకస్టమర్స్ తమ మొదటి నాలుగు ఆర్డర్స్ పై రూ.400 క్యాష్ బాక్ ఆఫర్స్‌ను ఆనందించండని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# పివిటిజి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం

గూడెంకొత్తవీధి, డిసెంబర్22, ప్రభాతవార్త



మారుమూల గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగు ఎల్.మహేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం మండలంలో ఆయన పలుగ్రామాలను సందర్శించారు. చింతపల్లి, జికెవీధి సబ్‌స్టేషన్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-60బృందాలతో 1470 పివిటిజి గిరిజనగ్రామాలకు గాను 112గ్రామాలలో సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన 368గ్రామాలకు సర్వేపూర్తిచేసి రాబోయే ఫిబ్రవరి నెలలో అన్ని పివిటిజి గ్రామాలకు పూర్తిస్థాయి విద్యుత్ సౌకర్యం అందిస్తామన్నారు. ప్రతీగ్రామానికి విద్యుత్ సౌకర్యం అందించడమే లక్ష్యంగా తమ శాఖ విధులు నిర్వహిస్తుందని, విద్యుత్‌శాఖ వినియోగదారులందరూ సకాలంలో బిల్లులు చెల్లించి, సహకరించాలన్నారు. కార్యక్రమంలో చింతపల్లి సబ్‌డివిజన్ డిఇ ఇ.సూర్యప్రకాష్, చింతపల్లి సెక్షన్ లైన్‌ఇన్‌స్పెక్టర్, జికెవీధి లైన్‌మేన్ పాల్గుణ, జెఎల్‌ఎం శివరామరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జీకెవీధి ఆసుపత్రిలో అన్యమత ప్రచారం..!



గూడెంకొత్తవీధి, డిసెంబర్22, ప్రభాతవార్త

రోగులకు దేవాలయంగా ఉన్న ఆసుపత్రిలో అన్యమతప్రచారం కలకలం రేపుతోంది. రోగులను పక్కనబెట్టి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. స్వయంగా వైద్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగడం విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వసంస్థల్లో మతప్రచారం నిషేధం ఉండటంతో ఏ మతానికి సంభంధించిన కార్యకలాపాలు నిర్వహించరాదు. ముఖ్యంగా రోగులు ఉండే వైద్యాలయాల్లో వారికి అత్యవసర సేవలు అందించవలసి ఉంటుంది. అలాంటిచోట క్రిస్మస్ వేడుకలకు తావుండదు. అయితే జికెవీధి ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఆసుపత్రిలో ప్రత్యేకంగా వేడుకలు ఏర్పాటుచేసి వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులకు ఆహ్వానం అందించి వైద్యులు ప్రార్ధనలు జరిపి, భోజనాలు ఏర్పాటుచేసారు. రోగులకు అనుగుణంగా వ్యవహరించాల్సిన వైద్యులు, సిబ్బంది అందుకు భిన్నంగా వ్యవహరించి, వారిని పట్టించుకోకుండా క్రిస్మస్ వేడుకల్లో మునిగిపోవడం విమర్శలకు దారితీస్తోంది. వైద్యుల తీరుతో ఈ ఆసుపత్రి వివాదాలకు కేంద్రమవుతోంది. ఈ అంశంపై డిఎంహెచ్ఒను వివరణ కోరగా ప్రభుత్వ కార్యాలయాలైన ఆరోగ్యకేంద్రాలలో ఎటువంటి మతప్రచారాలకు తావులేదని, ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. తక్షణమే విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# రేపు హనుమత్ వ్రతం ఉత్సవం

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



విశాఖ మెయిన్‌రోడ్డులో వేంచేసిన ఆంజనేయస్వామి వారి దేవాలయం లో ఈనెల 24వ తారీఖున శ్రీ హనుమత్ వ్రతం నిర్వహించనున్నారని తెలిపారు ఆరోజు ఉదయం శ్రీస్వామివారికి ప్రభాత సేవ, ఉదయం 6గంటలకు పంచామృతాభిషేకం , సహస్రనామార్చన నిర్వహిస్తారని తెలిపారు. ఆరోజు ఉదయం నుంచి శ్రీ అంజనేయస్వామి దర్శనములు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు స్వామి వారి దర్శనాలు అని, సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని గోత్రనామాలు చెప్పిరూ. 216లు దేవస్థానం కౌంటరు వద్ద చెల్లించాలని రశీదు పొందాలని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ




విశాఖసిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజేపి దానికి మద్దతుగా నిలిచే పార్టీలకు రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన శాస్తి చేయాలని ఇండియా వేదిక నాయకులు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వ నిరంకుశత్వం , 146మందిల ఎంపీల సస్పెన్షన్, ప్రజాస్వామ్యంపై దాడిని ఖండిస్తూ ఇండియా వేదిక ఆధ్వర్యంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు. కాంగ్రెస్ నగర కార్యదర్శి జి.గోవింరావు ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సీతల్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్షనీ జిల్లా కార్యదర్శి వై.కొండయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో విపక్ష పార్టీలకు చెందిన 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేసిందని దుయ్యబట్టారు. ఈ నెల 13 పార్లమెంటులో ఇద్దరు ఆగంతుకులు ప్రవేశించి కెమికల్ కేన్లతో పొగదాడి చేసారు. కార్యక్రమంలో ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి కె.శంకరరావు, సిపిఐ నాయకులు విమల, రాంబాబు, సిపిఎం నాయకులు వి.కృష్ణారావు, ఎం.బుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# 23 నుంచి క్రెడాయ్ ప్రోపర్టీ షో

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త




ఈనెల 23వ తారీఖు నుంచి మూడ్రోజులు పాటు బీచ్‌రోడ్డులోని గాదిరాజు ప్యాలెస్‌లో క్రెడాయి వైజాగ్ ప్రాపర్టీ ఎక్స్‌పో 2023 పేరిట షో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణాల్లో నూతన సంకేతికత వినియోగదారులకు అవగాహన కల్పించడం ఖాతాదారులకు బ్యాంకు రుణ సదుపాయం కల్పించే విషయంలో ఏటా క్రెడాయ్ ఈ షో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే ఈ ఏడాది కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్రెడాయ్ విశాఖ చాప్టర్ చైర్మన్ కె ఎస్ ఆర్ కె రాజు (సాయి) అధ్యక్షులు ధరేంధర్ వరదా గౌరవ కార్యదర్శి ఎక్స్‌పో కన్వీనర్ వి. శ్రీను తెలిపారు.

# ఫ్యాక్టరీ ధరలతో వి జ్యూయలర్స్ మాల్ గొప్ప ప్రారంభం!

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



విశాఖ నగరంలో ప్రముఖ మేఘాలయ ప్రక్కనున్న నవరత్న ట్రేడ్ సెంటర్ 6వ అంతస్థు లో వి జ్యూయలరీ మార్ట్ ను శుక్రవారం రోజున మేనేజింగ్ డైరెక్టర్ నవరత్న ఎస్టేట్స్ సురేష్‌కుమార్ జైన్ ముఖ్య అతిధిగా పాల్గొని షోరూమును ప్రారంభించారు. మంచుకొండ శ్యామ్, డైరెక్టర్ నవరత్న ఎస్టేట్స్ , శ్యామ్ జవేరి జ్యూయలరీ అధినేత మొదటవి కొనుగోలును చేశారు. వైశ్యరాజు జ్యూయలరీ ప్రవేట్ లిమిటెడ్ చైర్మన్ వైశ్యరాజు ఫల్గుణరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. బంగారు ఆభరణాలను ఫ్యాక్టరీ ధరలకు అధించటమే కాకుండా వివిఎస్ గ్యాలరీ ఈఎఫ్ కలర్ గల డైమండ్స్ క్యారెట్ రూ. 49,900/-నుంచి ప్రారంభం వాటిపై తరుగు మజూరి లేదు జిఎస్‌టి కూడా కస్టమర్ల తరుపున మేము చెల్లిస్తాము అని అన్నారు. అలాగే రెగ్యూలర్ వెండి వస్తువులపై కూడా కస్టమర్ల తరుగు మజూరి లేదు. జిఎస్‌టి కూడా మేము చెల్లిస్తాము అని ఈ అత్యుత్మఐన డిజైనరీ ఆభరణాలను ఫ్యాక్టరీ ధరకు ఎవ్వరూ యివ్వలేదని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వి-జ్యూయలరీ మార్ట్ బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ ఖాదర్ తెలియజేశారు. ఫ్యాక్టరీ ధరలకే ఆభరణాలు అందించడంతో షోరూమ్ అంత సందడి సందడిగా వుందన్నారు.

# విశాఖ కేర్‌లో విజయవంతమైన ఎక్మో చికిత్స

జగదాంబ, డిసెంబర్ 21,ప్రభాతవార్త



ఊపిరితిత్తుల సమస్యతో అత్యంత విషమంగా ఉన్న 54 సంవత్సరాల వ్యకి ్తకి కేర్ హాస్పిటల్‌స విశాఖపట్నంలో ఎక్మో ద్వారా చికిత్సను విజయవంతంగా అందించారు. క్రిటికల్ కేర్‌వైద్యులు డా.శ్రీనివాస్‌మోసంగి అన్నారు.రోగి వెంటిలేటర్ సపోర్ట్,అత్యధిక రక్తపోటు,హెచ్3,ఎన్2 సంబంధిత ఊపిరితిత్తుల సమస్యతో భాధపడుతుఆసుపత్రిలో చేరారని,డా.టిఎల్ రాణి నేతృత్వంలో క్రిటికల్ కేర్‌వైద్యులు డా.రాముసభ్యులుగా ఉన్నఈ వైద్య బృందం డాక్టర్ శ్రీనివాస్ మోసంగి ఆధ్వర్యంలో అత్యంత సంక్లిష్టమైన చికిత్సను అందించినట్టు హాస్పిటల్ పరిపానాధికారి శ్రీనివాస్ వద్దిపర్తి తెలియచేసారు. ఎక్మో సేవలు చాలా అరుదుగా అందుబాటులో ఉన్నాయని పేషంట్ తమ వద్దకు వచ్చేసరికే అత్యంత విషయమంగా ఉన్నారన్నారు. ఎక్మో గురించి సుదీర్ఘంగా వివరించి, చికిత్స వలన ఉన్న ఉపయోగాలను కుటుంబ సభ్యులకు తెలియచేసామని, ఎక్మోపై 14 రోజుల సుదీర్ఘ చికిత్స తర్వాత రోగి కోలుకున్నారని డా.శ్రీనిఇవాస్ చెప్పారు. పేషంట్ మాట్లాడుతు తనకు పునర్జన్మనిచ్చిన వైద్యులు డా.యంశ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు చికిత్సనందించి ప్రాణాలు కాపాడిన వైద్యులకు, ఆధునిక చికిత్సా విధానం అందుబాటులో ఉంచిన మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వైద్యులు డా.యం.శ్రీనివాస్, డా.టిఎల్‌రాణి, డా.యం.రాము. డా.హరీష్, పరిపాలనాధికారి శ్రీనివాస్ వద్దిపర్తి, ఇతర క్రిటికల్ కేర్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# 24న తమలపాకు పత్రితో ఆదివాసీ మహోత్సవం



జగదాంబ, డిసెంబర్ 21,ప్రభాతవార్త

ఓం భువనేశ్వరి సంస్థాన్ ట్రస్టు శ్రీభువనేశ్వరిదేవి ఆరాధనా పీఠం మణిపురం, చెల్లయ్యమ్మతోట చాతపాలెం గ్రామం ఆరిపాక పంచాయతీ, సబ్బవరం మండలంలో ఈనెల 24వ తేదీ శ్రీభువనేశ్వరి అమ్మవారికి తమలపాకు పత్రితో అధివాసమహోత్సవంను నిర్వహించనున్నట్లు ఓం భువనేశ్వరి ట్రస్టు నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. అమ్మవారికి పంచమి, స్వాతినక్షత్రం, శుభయోగాన గాదిచెట్టు పత్రితో అధివాస మహోత్సవంను జరిపేందుకు దివ్యజులైన పండితులు, పెద్దలు నిర్ణయించారన్నారు. భక్తులు యధావిధిగా అమ్మవారికి మంగళస్నానం, దివ్య పంచామృతాలతోను సుగంధి, గంధాదులతో చేయించి అమ్మవారికి ఆశీస్సులు పొందాలని కోరారు. పూజలకు విచ్చేసే భక్తులు చీర, జాకెట్టు, పసుపు, కుంకుమ తదితర పూజాసామాగ్రితో విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేసారు.

# ఉత్తరాంధ్రలో 11,164 గృహాలు సిద్ధం కావాలి

## ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

విశాఖసిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించిన లక్ష్యాల మేరకు 2024 జనవరి నెలాఖరు నాటికి 1 లక్షా 50 వేల గృహాలను నిర్మించి లబ్దిదారులకు అందజేయాల్సి ఉందన్నారు. అందులో భాగంగా ఉత్తరాంధ్రలోని 11,164 టిడ్కో గృహాలు రాబోయే జనవరి నాటికి సిద్ధం కావాలని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో పూర్తి చేసుకుంటున్న 4,082 టిడ్కో గృహాలను జనవరిలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం టిడ్కో సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు , డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ ప్రతినిధులతో టిడ్కో గృహనిర్మాణాలపై అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించారని , అందుకు తగిన విధంగా ఇంజనీరింగ్ అధికారులతో చర్చించిన చైర్మన్ ప్రభుత్వ ఆదేశల మేరకు నిర్ణీతకాల వ్యవధిలో ఇళ్ళ నిర్మాణాలను త్వరిగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందజేసేలా సమిష్ట కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ ఎం.వెంకటేశ్వరరావు. టిడ్కో సూపరంటెండింగ్ ఇంజనీర్స్ డి.శ్రీనరసింహ మూర్తి, రామిరెడ్డి,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ సుధాకర్, జ్యోతి , డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఉమామహేశ్వరి , ఉమెన్ ఎంపవర్మెంట్ స్పెషలిస్ట్ అశ్విని, మూడు జిల్లాల సి.ఎల్.టి.సి సభ్యులు, డిస్ట్రిక్ట్‌లో ఆర్డినేటర్స్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ , కాంట్రాక్టింగ్ విజెన్సీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు వైసీపీపై నమ్మకం లేదు : మాజీమంత్రి



విశాఖసిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గిరిజనులు వైసీపీని నమ్మడంలేదని టీడీపీ అరుకు పార్లమెంటరీ నియోకవర్గ అధ్యక్షులు కిడారి శ్రావణ్ అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలు ఎవ్వరూ కూడా శుక్రవారం వైసీపీ సమ్మేటువంటి పరిస్థితి లేరని అన్నారు. ఎస్సీ యువకుడ్ని హత్య చేసిన అనంత బాబును సిఎమ్ జగన్ తన పక్కనే ఎలా కూర్చోబెట్టుకున్నారు అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో పుట్టినరోజునాడు వచ్చి కనీసం గిరిజన సమస్యల మీద స్పందించకపోవడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. 2014 నుంచి 2019 వరకు ఖర్చు పెట్టినటువంటి సబ్‌ప్లాన్ నిధులు ఏరకంగా ఖర్చుపెట్టమో మేము చెప్పగలం మీ హాయాంలో ఆ నిధులు ఏమయ్యాయో చర్చ కు రాగలరా అని దానిపై శ్వేత పత్రం విడుదల చేయగలరా అని సవాల్ చేసారు. బాక్సైట్ తవ్వకాల్ని పూర్తిగా వ్యతిరేకించి జీవో నెంబర్ 97రద్దు చేసినటువంటి ఘనత చంద్రబాబునాయుడు కే దక్కుతుంది అని అన్నారు. జగన్ పాలనలో అక్రమ మైనింగ్ ఏజెన్సీలోనే జరుగుతుందని లేటరైట్ మైనింగ్ విచ్చల విడిగా సాగుతోందని చెప్పారు. చింతపల్లి, రైతులపూడి, రంపచోడవరం, పాడేరు, అరుకుఏరియాలో అక్రమమైనింగ్ మీద పోరాటం చేస్తూనే ఉన్నాము స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు నూటికి నూరుశాతం ఇవ్వాలన్న జీవో నెం 3ను రద్దు చేశారు. జీవో నెంబర్ త్రీకి చట్టబద్ధత కల్పించే బాధ్యత టిడిపి తీసుకుంటుందని చెప్పారు.

# వైజాగ్‌లో ఇన్వెస్టర్స్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన ఎన్ఎస్ఇ

ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలోని సెక్యూరిటీస్ మార్కెట్ ఇన్వెస్టర్ల అవసరాలను తీర్చడానికి, సెబితో పాటు స్టాక్ ఎక్స్చేంజీలు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలతో కలిసి వైజాగ్‌లో ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్‌ని స్థాపించారు. ఎన్ఎస్ఇ నిర్వహించే పెట్టుబడిదారులు సేవా కేంద్రాన్ని సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. వి. మురళీ ధర్‌రావు ఈ నెల 20 వతేదిన ఎన్ఎస్ఇ లిస్టింగ్ అండ్ ఇన్వెస్టర్ కంప్లయిన్స్ చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్ అంకిత్ శర్మ మరియు రీజనల్ రెగ్యులేటర్ సంతోష్ మోహన్ దాస్ సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఇ హెడ్, సెబీ, ఎన్ఎస్ఇ నుంచి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎవల్యూటిజ్ విశేషమైన వృద్ధి

ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఎవల్యూటిజ్ విశేషమైన వృద్ధి భవిష్యత్తు ఆదాయ లక్ష్యాలను ప్రకటించింది. రాబోయే 24 నెలల్లో ఆదాయంలో రూ. 650 కోట్లను దాటాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విశాఖ ప్రధాన కార్యాలయంగా ఉన్న ఐటి ఆధారిత సేవలు ఐటీ ఉత్పత్తుల కంపెనీ ఎవల్యూటిజ్ తన సంవత్సరానికి రెండంకెల వృద్ధిని ప్రకటించింది. దేశంలో 650 మంది నిపుణులతో బలమైన శ్రామికశక్తిని కలిగి ఉంది. ఈ సంస్థ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, మెషన్ లెర్నింగ్ బిగ్‌డేటా ఇతర డీప్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లపై అధునాతన తన ఉత్పత్తులు నిర్మిస్తోంది.

# పీపీఎల్ పాటలకు కాపీరైట్

ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ (పీపీఎల్) ఇండియా 70 లక్షల పాటల విస్రృతమైన కేటలాగ్‌ను రక్షించేందుకు సిద్దమైంది. దానికి కారణం కాపీరైట్ ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఢీల్లీగౌరవ హైకోర్టు డిహెచ్‌సి అద్భుతమైన నిర్ణయాన్ని అందించిందని ఆ సంస్థ మీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. దీని వలన అవసరమైన లైసెన్స్ లేకుండా పిపిఎల్‌కు సంబధించిన కాపీరైట్ పాటలను ప్లే చేసే అవకాశం ఉండదన్నారు. కాపీరైట్ మ్యూజిక్ రంగంలో పీపీఎల్ ఇండియా 80 ఏళ్లగా సేవలు అందిస్తుందన్నారు. నాలుగు వందల ప్లెస్ మ్యూజిక్ లేబుల్‌లచే కేటాయించబడిన స్పీడ్ రికార్డ్‌లు పాటలు శ్రేణిని నిర్వహిస్తుందన్నారు.

# సంప్రదాయ వివాహ కలెక్షన్ ఆవిష్కరణ

ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

వేదాంత్ ఫ్యాషన్ లిమిటెడ్ తన వెడ్డింగ్ కలెక్షన్‌లో భాగంగా అందరికీ గౌరవాన్ని తెచ్చిపెట్టే వేష్ట పంచకచమ్ లను పరిచయం చేసిందని బ్రాండ్ అంబాసిడర్ అయినటువంటి మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ ద్వారా ఈ అనుబంధాన్ని దక్షిణ భారతదేశంలో ఆవిష్కరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. వివాహా వేడుకల్లో వరుడు ధరించే వస్త్రాలు ప్రతీ పండుగ సందర్బంగా పురుషులు ధరించే సంప్రదాయ వస్త్రాల విభాగంగా ఉన్న సంస్థ మాన్యవర్ అని ఇప్పటికే ఎన్నో అద్భుతమైన వేడుకలకు సంబంధించిన వస్త్రాలను ప్రపంచానికి అందించిందని తాజా వివాహా కలెక్షన్ లో భాగంగా పంచకచం వేష్టికి సంబంధించిన వస్త్రాలను దక్షిణ భారతదేశంలో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. ఈ ప్రారంభానికి గుర్తుగా మాన్యావర్ తైయార్ హెూకే ఆయే బ్యానర్పై ఒక ఆకర్షణీయమైన క్యాంపెయిన్ ఫిల్మ్ ను ఆవిష్కరించిందని ఈ ఫిల్మ్ లో బ్రాండ్ అంబాసిడర్ రామ్‌చరణ్ తన వివాహా వేడుక కోసం పంచకచం ధరించి కనిపిస్తారని ఆయనతో జోడీగా శోభిత దూళిపాళ్ల నటించిందన్నారు.

# వృద్ధి చెందిన మీషో యాప్

ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మీషో ఆన్ లైన్ వ్యాపార యాప్ గణనీయమైన రికార్డులను సాధించినదని దేశం నాలుగు చెరగుల మీషో అద్వితీయమైన వ్యాపారం నిర్వహించినదని మీడియా ప్రతినిధి తెలిపారు. మీషో ఆన్ లైన్ వ్యాపారం మరింత బలోపేతం చేయుటలో 14 కోట్ల వినియోగదారులు తమ వ్యాపార లావాదేవాలు నిర్వర్తించారని సుమారు 80శాతం ఆర్డర్లు టైపు 2 మార్కెట్ల నుండి రావటం గమనార్హమని 2023వ సంవత్సరంలో సుమారు 14.5 కోట్ల మంది ఖాతాదారులు ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని రికార్డు నెలకొల్పిందని అందుకు నిదర్శనంగా సూరత్, గుజరాత్‌లోని నగలపైన అభిమానంతో, మీషో వేదిక ద్వారా 20వేల పైగా ఆర్డర్లు అందించి, రియల్ బాజీగర్ గా టైటిల్ గెలుచుకునేలా చేసారన్నారు. అదేవిధంగా ఇంఇ అలంకరణ కోసం ఫర్నీచర్, ఫిక ్చర్స్ వంటివి, తోరణాల నుండి దివ్వెల వరకు క్రిస్మస్ పవిత్రదినోత్సవం నకు భాగల్పూర్, దిండిగల్ జోర్హాట్ లలోనో దుకాణాలే అలంకరణ సామాగ్రి అందుబాటులో ఉన్నాయన్నారు.

# ఏలియన్స్ కాలేజీలో ఘనంగా తాండవ్ ఉత్సవాలు

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త




నగరంలో ఏలియన్స్ కాలేజీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అక్కయ్యపాలెం పోర్టు కళావాణి స్టేడియంలో ఘనంగా తాండవిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈనేపధ్యంలో కళాశాల కరస్పాడెంట్, సెక్రటరీ కె సతీష్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కాలేజీ ప్రత్యేక్షంగా గాని పరోక్షంగా గాని విద్యార్ధులకు ఉజ్వలభవిష్యతు కల్పించాలని సంకల్పముతో ఈ కళాశాలను 2003లో స్థాపించబడిందన్నారు. ఈ కళాశాల దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. కళాశాల అభివృద్ధికి మా అధ్యాపక బృందం కృషి చాలా వరకు వుందని వివరించారు. మేము మా కళాశాలలో చదివిన విద్యార్ధులకు ప్లేస్‌మెంట్ కల్పించకలుగుతున్నాము, మావిద్యార్ధులు దేశ విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారని మంచి ప్రణాళికా బద్దంగా పనిచేస్తున్నారని కళాశాలలో అత్యధునిక సౌకర్యాలు కలి ్పస్తున్నామని డిజిటల్ లైబ్రరరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్లేస్‌మెంట్ విషయంలో ప్రతి స్టూడెంట్ కి కల్పించబడుతుందన్నారు.కార్యక్రమంలో అనేక అధునిక పాటలకు స్టేప్స్ వేయడం, విద్యార్ధలందరూ తమ తమ టాలెంట్ చూపించారు.

# సెవెన్త్‌డే స్కూల్లో క్రిస్మస్ వేడుకలు



జగదాంబ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

నగరంలోని ఎంవిపి సెక్టార్1లో గల సెవెన్త్‌డే హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆనందించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా శాంతాక్లాజ్ దుస్తులలో చిన్నారి ఇతర చిన్నారులకు చాక్లెట్లు, బిస్కట్లు, కేక్‌లు పంచిపెడుతూ నృత్యాలు చేసాడు.ఈ సందర్భంగా క్రీస్తు జననాన్ని తెలియచేస్తు ఏర్పాటు చేసిన పశువుల పాక అందరిదృష్టిని ఆకర్షించింది. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయని ఉమామహేశ్వరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**YELAMANCHILI MUNICIPALITY**
**SHORT TENDER NOTICE**

Yelamanchili Municipality invited following tenders via 'e'-procurement Platform for taking up development works under GGMP, 15th FC Grants & General Funds.

| | |
|---|---|
| ❖Total No of Works | : 44 Works |
| ❖Total Estimates value | : Rs. 237.00 Lakhs |
| ❖Total ECV | : Rs. 195.78 Lakhs |
| ❖BID Starting Date & Time | : 21-12-2023 by 11:00 AM |
| ❖BID Ending Date & Time | : 29-12-2023 by 03:30 PM (41 Works) |
| ❖BID Ending Date & Time | : 06-01-2024 by 03:30 PM (3 Works - 1st Call) |

For details logon to **www.apeprocurement.gov.in**
Contact Ph. No. **7337224401, 7334224407.**

**Sd/- K.A.KONDALA RAO**
COMMISSIONER, YELAMANCHILI MUNICIPALITY

వార్త VAARTHA CLASSIFIEDS **CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, CHOKKALA DEMUDU NAIDU** S/o Chokkakula Sri Ram Murthy R/o 30, Nagayyapeta, Devarapalli, Anakapalli, changing my name from Chokkala Demudu Naidu to Chokkakula Naidu S/o Chokkakula Sri Ram Murthy henceforth being called as **CHOKKAKULA NAIDU** for all purposes.

(Ro.No.41609)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగాపాఠకులకుసూచించ డమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# సంప్రదాయానికి ప్రతీక
# గురువందన్ ఛాత్రావినందన్



జగదాంబ, డిసెంబర్ 22, ప్రభాతవార్త

భారత్ వికాష్ పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్లో గురువందన్ ఛాత్రాభినందన్ ఘనంగా జరిగింది. శ్రీకృష్ణ విద్యామందిర్ ప్రిన్సిపల్ వి.నర్మదాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎయు మాజీ రెక్టార్ ఆచార్య ఎ.ప్రసన్నకుమార్ ప్రసంగిస్తు మనం ఆచరించే ధర్మానికి ప్రతీకగా గురువందన్ ఛాత్రాభినందన్ నిలుస్తుందన్నారు. గురుశిష్యపరంపరలో ఎంతో ప్రాముఖ్యత ఉందని విశిష్టతను తెలిపారు. గౌరవ అతిధులుగా వి.సన్యాసి రాజు, ఆర్సీజైన్, ప్రత్యేక ఆహ్వానితులుగా పి.రమణమూర్తి ఎంవివి సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను, ఉత్తమ విద్యార్ధులను ఘనంగా సత్కరించారు. విశాఖ శాఖ అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.భాస్కరరావు, ప్రోగ్రాం కన్వీనర్ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, కోశాధికారి జిఎస్వీమాణిక్యాలరావు, సీనియర్ సభ్యులు విద్యార్ధులు వారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారీ పాలన పోయి-పేదల పాలన రావాలి : ముత్తంశెట్టి

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా వార్డు ప్రెసిడెంట్ పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో 5వ వార్డులో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ముత్తంశెట్టి చేతులు మీదుగా కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆధికారులు అందించిన నివేదిక ప్రకారం ఈ నాలుగున్నర ఏళ్ళు లో పంచాయితీలో సంక్షేమం అభివృద్ధి క్రింద జగనన్న పాలనలో ప్రజలకు వార్డు ప్రెసిడెంట్ పోతిన హనుమంతురావు వివరించడం జరిగింది. అనంతరం ఆయన చేతుల మీదుగా పంచాయితీ లో ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన ప్లెక్సీ ని ప్రారంభోత్సవం చేసి పార్టీ జెండాను ఎగుర వేయడం జరిగింది. అనంతరం రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయాన్ని ముత్తంశెట్టి ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను గెలిపిస్తే రాష్ట్ర ంలో ముఖ్యమంత్రిగా జగన్, అవుతారని ఆయన పాలనలో మరల నేను మీ అందరికి మంచి సేవలు అందిస్తామని ప్రచారం చేయడం జరిగింది.అనంతరం ముత్తంశెట్టి వాలంటీర్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు, ఈకార్యక్రమాన్ని ప్రజల్లోకి వెళ్ళేలా గడప గడపకు చేరేలా నాయకులు కార్యకర్తలు తీసికొని వెళ్ళాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 5వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాదిరాజు ప్యాలెస్ పై మేడమ్ కన్ను

## - ముఖ్యమంత్రి సతీమణి భారతీరెడ్డికి కావాలంటా.. ప్యాలెస్ యజమాని నిరాకరించడంతో ...కదిలిన యంత్రాంగం - మాజీమంత్రి చింతకాలయ అయ్యన్నపాత్రుడు

విశాఖసిటీ డిసెంబర్ 22, ప్రభాతవార్త



బీచ్‌రోడ్డులోని అప్పుఘర్ సమీపంలో అన్ని హంగులతో ,చూపులకు కన్ను విందుగా నిర్మించిన గాదిరాజు ప్యాలెస్‌ను తనకు అప్పగించాలంటూ ప్యాలస్ యజమానిపై ముఖ్యమంత్రి సతీమణి భారతీ రెడ్డి ఒత్తిడి తెచ్చారని ఆయన నిరాకరించడంతో ఆయనపై రెవెన్యూ అధికారులు కూడా నోటీసులు జారీ చేసారంటూ మాజీ మంత్రి టీడీపీ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరంలో ఘనంగా వివాహాలు చేసుకోవాలని అనుకోనేవారికోసం అన్ని హంగులతో మైసూర్ ప్యాలస్ తరహాలో గాదిరాజు ప్యాలెస్ ను పదేళ్ల క్రితం నిర్మించారని ఆయన తెలిపారు. కొన్ని వారాల క్రితం భారతీరెడ్డి ఆమే నగరానికి వచ్చారని అప్పుడు ఆ ప్యాలస్‌ను చూసారని ఎంతో బాగుందని ఇది తనకు కావాలని యజమానితో మాట్లాడాలని తనతో ఉన్నావారికి సూచించారు. తక్షణమే భారతీరెడ్డి మనుషులు రంగంలోకి దిగి ఫ్యాలెస్‌ను విక్రయించాలని ప్యాలస్ యజమానికి పట్టుబట్టారు. దీంతో యజమాని అమ్మడానికి నిరాకరించి తాను ఏప్పటినుండో ఈ తరహాలో కట్టుకోవాలని తన ఆశయమని దీనిని అమ్మడానికి తానకి ఇష్టం లేదని ఆయన స్పష్టం చేసారు. ఈ ఘటన జరిగిన వారం రోజులకే గడవక ముందే గాదిరాజు ప్యాలెస్ కి ప్రభుత్వం భూమిలో ఉందంటూ 22ఏ నోటీసులు కలెక్టర్‌తో జారీ చేయించారని ఆయన చెప్పారు. ఈ నోటీసులపై ఆందోళన చెందిన భూయజమాని కలెక్టర్ కలసి తనగోడు వెళ్ళబుచుకున్నారని పదేళ్ల క్రితం కట్టిన భవనానికి ఇప్పుడు నోటీసులు ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారని తెలిపారు. దీంతో కలెక్టర్ తాను ఏమీ చేయ్యాలేనని మీరు రాష్ట్ర ప్రభుత్వఅధికారులతో మాట్లాడితే బాగుంటుందని సూచించినట్లు తెలిసిందన్నారు. 22ఏ లో ఉన్నాందుకు నోటీసులు ఇచ్చామని యజమానికి కలెక్టర్ బదులిచ్చారన్నారు. బాధితులకు అండగా ఉండాల్సిన కలెక్టర్ మధ్యవర్తిగా ఉండటమేంటి పెద్దవాళ్లతో మాట్లాడాని సూచించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

# సమస్యలు తెలుసుకుంటూ... ఆప్యాయంగా పలకరిస్తూ

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారు. 5వ రోజు విశాఖ ఆరిలోవ శ్రీకాంత్ నగర్ లక్ష్మీనగర్ గణేష్‌నగర్ కొనసాగిన ఈ పాదయాత్ర గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తో కలిసి శుక్రవారం 5వ రోజు 7కిలోమీటర్లు కొనసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందించారని, కుల మత విచక్షణ లేకుండా కూడా ప్రతి అక్కరికి సంక్షేమ పథలకాలు వందశాతం అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా అమ్మవడి విద్యవైద్య రంగాల్లో కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి సంక్షేమానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేశారనానరు. రానున్న ఎన్నికల్లో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ఆశీర్వదించలన్నారు. ఎంవివి సత్యనారాయణ కు స్థానికులు ప్రజలు అడుగడుగునా పూలమాలలు వేస్తూ హారతులు పట్టారు. అదేవిధంగా వాడ వాడలా గగడపగడపకు వెళ్లి స్థానిక మౌలిక వసతుల సమస్యలను ఎంవివి సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉదయం 7గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన 5వ రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా నీరాజనాలు పలికారు. నియోజకవర్గంతలో ప్రజా సమస్యలే ధ్యేయంగా వాటిని పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని రానున్న కాలంలో మరల ఆంధ్ర రాష్ట్రానికీ ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా ఆశ్వీరదించాలని వెల్లడించారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వీధి వీధికి పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను వెంటనే సత్వర పరిరక్షణ కోసం ఎల్లవేళలా ప్రజలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, చొక్కర శేఖర్ రావు సాగరిక, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# పాఠశాలలో స్వచ్ఛ ప్రమాన్ నిర్వహణ

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

స్వచ్ఛ విశాఖే లక్ష్యంగా ఎకో వైజాగ్ కార్యక్రమం నిర్వహణ నేపథ్యంలో జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అదేశాల మేరకు పాఠశాల లోని విద్యార్థులకు పరిశుభ్రత, పారిశుధ్యం , క్లీన్ టాయిలెట్స్ అనే అంశాలపై జివిఎంసీ, రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంధ సంస్థ స్వచ్ఛ ప్రమాన్ పేరిట అవగాహన కార్యక్రమం ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జివిఎంసీ అదనపు కమిషనర్ డాక్టర వి.సన్యాసిరావు తెలిపారు. శుక్రవారం ఆయన విశాఖ వ్యాలీ స్కూల్లో నిర్వహించిన ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్‌తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం పరిశుభ్రత, క్లీన్ టాయిలెట్స్ అనే అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించుటకు శుక్రవారం ఒక్క రోజులోనే నగరంలో గల 800ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యను అభ్యసిస్తున్న 2,50,000 మంది విద్యార్థినీ విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు స్వచ్ఛ ప్రమాన్ పేరిట లేఖలను రాసి వారిలో పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛభారత్ ధ్యేయంగా జాతీయ స్థాయిలో జరుగుతున్న క్లీన్ టాయిలెట్స్ క్యాంపైన్ పైన, ఎకో వైజాగ్ క్యాంపియన్ పైన (ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకో ప్లాస్టిక్ ఎకో పొల్యూషన్ అంశాలపై) పూర్తిగా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు పరిశుభ్రత చెంది స్వచ్ఛ సర్వేక్షణ పోటీలలో విశాఖ నగరం ఉత్తమ స్థానం సాధించడమే కాకుండా ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ స్వచ్ఛ ప్రమాన్ కార్యక్రమంలో నగరంలో గల పలు పాఠశాలలోని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె విశ్వనాథం, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, పలు వార్డులో గల పాఠశాలలో స్థానిక కార్పొరేటర్లు, ఈ స్వచ్ఛ ప్రమాన్ కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# గీతంలో గణిత శాస్త్ర దినోత్సవం



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస్ రామానుజం జయంతి సందర్భంగా జాతీయ గణిత శాస్త్ర గణిత శాస్త్ర దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యం శు క్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐఐటి ముంబై గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె ఎస్ మల్లికార్జునరావు ముఖ్యఅతిధిగా హాజరై గణిత శాస్త్ర ప్రాధాన్యతను వివిధ రంగాలలో గణిత శాస్త్ర ఉపయోగాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి గణిత శాస్త్ర విభాగం అధిపతి సదస్సు కన్వీనర్‌లు డాక్టర్ వి శిరీష, కోఆర్డినేటర్ ఎమ్ వి ఆర్ కామేశ్వరి తదితరులు పాల్గొని ప్రసంగించారు. విశాఖ నగరంలోని వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# వైఎస్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ ఎంవివి




విశాఖపట్నం , డిసెంబర్ 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం పురష్కరించుకొని ఎంపీ , తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ విశాఖ ఆర్కే బీచ్ వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మోగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తన సంక్షేమంగా భావించే నేటితరం అరుదైన రాజకీయ నాయుడు ముఖ్యమంత్రి అని రాష్ట్రానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 2024ఎన్నికల్లో మళ్ళీ జగనే ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిని చేయటమే ధ్యేయంగా పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. సంక్షేమం వెల్లి విరుస్తోందని తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడిగా అనునిత్యం ప్రజలతో మమేకమై అఖండ మెజారిటీ ఏపీ ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న మహోన్నత వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 21,22 వవార్డుల వైసీపీ ఇన్చార్జిలు, మధు పాడ రవికుమార్, పీతల గోవిందు, అధికసంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ మహిళల చెస్ పోటీలకు గీతం జట్టు

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



చెన్నైలోని డాక్టర్ అంబేద్కర్ న్యాయ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 26నుంచి 29వరకు జరగనున్న దక్షిణాధి రాష్ట్రాల విశ్వవిద్యాలయం మధ్య జరిగే చందరంగం పోటీలలో (సౌత్ జోన్) పాల్గొనే గీతం విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినటుల క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ యు విజయకుమార్ తెలిపారు. జట్టు మేనేజర్‌గా డాక్టర్ పి విజయలక్ష్మీ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గీతం జట్టుకు కె సాత్విక, ఎస్ ప్రియ, డి శ్యామల జోషి, బి సాయిశ్రేయ నాయుడు, కె భవ్యశ్రీ ఎమ్ ఆర్ ఇంచారా ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. గీతం జట్టుకు ముందస్తు శిక్షణ ఇచ్చినట్లు క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు.

# 24న ఖారవేల ఎడ్యుకేషన్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఖారవేల ఎడ్యుకేషన్ కల్చరల్ అండ్ సోషల్ వేల్ఫేర్ అసోసియేషన్ (వైజాగ్ సిటీ కళింగ కమ్యూనిటీ) జనరల్ బాడీ సమావేశాన్ని డిసెంబర్ 24 ఆదివారం ఉదయం 10గంటలకు గోపాలపట్నం కుమారి కళా ్యణ మండపంలో పెట్రోల్ బంక్ దగ్గర నిర్వహించాలని ప్రతిపాధించబడింది. వైజాగ్ సీతమ్మధారలోని కళింగ ఫంక్షన్ హాల్ భవనం అందుబాటులో లేకపోవడం వల్ల ఇది ఇప్పటికే కొన్ని ఇతర ఈవెంట్స్‌ల తో ముందే బుక్ చేయబడింది. అసోసియేషన్ కోసం కొత్త బాడీ ని ఎన్నుకోవడం కోసం కావున సభ్యులందరూ హాజరై నూతన కమిటీ ఎంపికలో పాల్గొనాలని కోరారు.

# నేడు వైకుంఠ ఏకాదశి

7వ పేజీ తరువాయి..

గరుడ వాహనంపై ముల్లోకాల నుంచి ముక్కోటి దేవతలతో కలిసి భూలోకంలోకి అడుగు పెట్టి భక్తులందరికీ దర్శనమిస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని అంటారు. వీటి అష్టాదశ పురాణాల్లో స్పష్టంగా వివరించబడింది. ఈ పవిత్రమైన రోజున స్వర్గానికి మార్గం తెరచుకుంటుందని చాలా మంది విశ్వాసం ఈ పర్వదినం ఉపవాసం ఉంటే వేల సంవత్సరాల పాటు చేసిన తపస్సు ఫలితాలొస్తాయని చాలా మంది నమ్ముతారు.

**వైకుంఠ ఏకాదశి అంటే ....**

ఎవరరైనా మోక్ష ం పొందాలంటే ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలని పండితులు చెబుతారు. మార్గశిర మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే ఏకాదశినే ఉత్తర ద్వారా దర్శన ఏకాదశి, ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారు. ఈ పవిత్రమైన రోజున అన్ని దేవాలయాల్లో ఉత్తర వైపు ఉన్న ద్వారం నుంచి భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తారు . ఇలా దర్శించుకున్న వారికి మోక్షం లభిస్తుందని అందుకే దీన్ని మోక్షద ఏకాదశిఅని కూడా అంటారు. ఏకాదశి అంటే 11 అనే అర్థం , అంటే ఐదు కర్మేద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, మను కలిపి మొత్తం 11, వీటిపై నియంత్రణ ఉంచుకుని వ్రత దీక్షను చేయడమే ఏకాదశి అర్థం .

# ప్రజా సౌకర్యార్థమై రోడ్డు విస్తరణ

7వ పేజీ తరువాయి..

ఆశ్రయించడంతో వారికి ఇన్ జంక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ వారితో కూడా సంప్రదింపులు జరుపుతున్నాయని త్వరలో ఆ భవనాలను కూడా తొలగింపు చర్యలు చేపడతామని తెలిపారు 32భవనాలు ఉన్నాయని ఈ రోడ్లో ఒక భవనం మినహా అందరికీ నష్టపరిహారం చెక్కులు ఇప్పటికే సిద్ధమయ్యాయిని కమిషనర్ తెలిపారు.

# పోలమాంబ ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పెదవాల్తేరులోని శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శ్రీ అమ్మవారికి కళ్యాణ మండపం వైపు ఉన్న మార్గాన్ని వెడల్పు చేసి ఆర్చి నిర్మించేందుకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఈకార్యక్రమంలో దాతలు యంపాడ రాజేశ్వరరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు మాధు, మంగరాజు, నీలాపు నైటమ్మ, నందూరి కృష్ణామోహన్ గొంప సతీష్‌కుమార్, మరడ నాగమణి, మారెడ్ల సత్యవెంకటరమణమ్మ బిడుమూరి భారతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె గాయిత్రి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి అన్ని చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కలి ్పస్తున్నామని ఆలయ ఆదాయం పెంపుతోపాటు పోలమాంబ ఆలయ ప్రతిష్టను మరింతగా ఇనుమడింప చేస్తున్నట్లు వివరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు మరింతగా సహకరించాలని కోరారు. ఈసందర్భంగ దాతలను సనా ్మనించి జ్ఞాపికలు అందజేశారు.

# తుఫాను బాధితులకు న్యాయం చేయండి



కూనవరం, డిసెంబర్ 22, ప్రభాతవార్త ః

మీచౌంగ్ తుఫాన్ దాటికి దెబ్బతిన్న మండలంలోని రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య అన్నారు. దెబ్బతిన్న పంటలను ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ అనసూయకు వినతిపత్రం అందజేశారు. దెబ్బతిన్న పంటల రైతులకు కొంతమేరకే సర్వే చేశారని , పూర్తిగా చెయ్యలేదని ఆరోపించారు.మళ్ళీ రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల ఇప్పటికే నష్టపోతున్న రైతులను ఆదుకోవాలన్నారు. పోలవరం పరిహారం తీసుకున్న భూములకు నష్ట పరిహారం ఇవ్వనని ప్రభుత్వం చెప్పడం తగదని హితవు పలికారు. నష్ట పరిహారం ఇచ్చిన భూములకు పరిహారం ఇవ్వకూడదని ప్రభుత్వం ఇచ్చిన జీఓ ఉంటే తమకు చూపించాలని డిమాండ్ చేశారు. లేదా పోలవరం పరిహారం ఇప్పించి ఈ ప్రాంత వాసులను తరలించాలన్నారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టిన రైతులు భారీగా నష్టపోయారని వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస ్తుందని ఏదే ్దవా చేశారు. తక్షణమే ప్రతీ రైతుకి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే రైతులతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, వైఎస్ ఎంపిపి కొమరం పెంటయ్య, ఎంపిటీసీలు అమ్మాజీ, జయసుధ, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, ఆవుల మురళి, ఉపేంద్ర, కర్నాటి శ్రీనివాసరావు, బాబు బొర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన డా.జాన్‌వెస్లీ

జగదాంబ, డిసెంబర్ 22, ప్రభాతవార్త



విజయవాడ గుణదల పుణ్యక్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. ఈనెల 20వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేమున్సిలప్ స్టేడయంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు అధిక సంఖ్యలో తరలివచ్చిన క్రైస్తవులనుచూసి చంద్రబాబు నాయుడికి వెన్నులో వణుకు మొదలయ్యిందని, క్రైస్తవులతా జగన్మోహన్‌రెడ్డికి మద్దతు తెలియచేస్తున్నారనే విషయాన్ని జీర్ణించుకోలేక ఈర్ష్యతో, ద్వేషంతో జగన్మోహనరెడ్డి మీద విషంచిమ్మడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో ఈన్ని ఇరవ్గాల ప్రజలను మోసం చేసిన చంద్బబాబు ఒక అడుగు ముదుకు వేసి పుణ్యక్షేత్రాల పర్యటన పేరుతో దేవుళ్ళను కూఏడా మోసం చేస్తుచిర్చలలోను, దేవాలయంలోను రాజకీయాలు చేస్తు దేవుని ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. ఇప్పటికే చంద్రబాబు కర్మసిద్దాంతం ప్రకారం ఆయన చేసిన పాపాలకు జైలు శిక్ష అనుభవించి ప్రజల దృష్టిలో దోషిగా నిలబడ్డాడని అందుకే ఈ విధమైన తప్పుడు ప్రకటనలు చేస్తు ప్రజలను మభ్యపెడుతున్నాడని డా.జాన్‌వెస్లీ పేర్కొన్నారు.టిడిపి హయాంలో అన్యాక్రాంతమైన క్రైస్తవుల ఆస్తులన్ని జగన్మోహనరెడ్డి మరలా ఆయా సంస్థలకు అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నారని వివరించారు.చంద్రబాబు 14 సంవత ్సరాల కాలంలో క్రైస్తవులకోసం 150 కోట్లు రూపాయలు ఖర్చుచేయలేదని, జగన్మోహనరెడ్డి రమారమి 400కోట్లు క్రైస్తవుల సంక్షేమానికి వెచ్చించా రన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోమన్‌రెడ్డిని మరలా రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపిస్తాయని చెప్పడంలో సందేహం లేదని ఢంకామీద దెబ్బకొట్టి చెప్పగలమన్నారు.

# 11వ రోజుకుఅంగన్వాడీల సమ్మె



విశాఖసిటీ డిసెంబర్ 22, ప్రభాతవార్త

అంగన్వాడీల సమ్మె ప్రారంభమై 11 రోజులు అయింది. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని పైగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా చరణ్ మాట్లాడుతూ వేతనాలు పెండం .సమ్మె విరమించడం అని చెప్పడం చాలా అన్యాయం అన్నారు. మంత్రి ఈ రకంగా నిర్లక్ష్యమైన వ్యాఖ్యలు చేయడం పట్ల తాము తీవ్రంగా అసంతృప్తి చెందుతున్నామని తెలిపారు, ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా శు క్రవారం ఉదయం రాస్తారోకోలు చేయాలని నిర్ణయించుకున్నాం అని దీంట్లో భాగంగా జీవిఎంసీ గా ంధీ విగ్రహం ఎదురుగా ఉన్న రోడ్డుమీద సుమారు అరగంటసేపు రాస్తారోకో నిర్వహించామని తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.తులసి మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని వేతనాలు పెంచాలని గ్రాడ్యూటి అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం స్పందించిన పక్షాన ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మంత్రి ఉషా చరణ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.మణి, కే.నూకరత్నం, ఆర్.శోభారాణి, ఉమా, పార్వతి, ఈశ్వరమ్మ,రాధా, నాగేశ్వరి, శాంతి , కుమారి నాయకత్వం వహించారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు జీతాలు ఎందుకు పెంచరు : సిఐటియు

విశాఖసిటీ డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అంగన్‌వాడీల జీతాలు పెంచం అని చేసిన ప్రకటనను సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నది. మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మొండి వైఖరి అవలభిస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని లేకుంటే కార్మిక సంఘాలన్నీ కలసి ఉద్యమిస్తామని విశాఖ ఉక్కుపరిరక్షణ పోరాట కమిటీ సిహెచ్.నరసింగరావు అన్నారు. ప్రభుత్వం మెడలు వంచుతామని 11 రోజుల నుంచి అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నారని అంగన్‌వాడీలు 6 సంత్సరాలు లోపు పిల్లలకు చదువు, పౌష్టికాహారం అందించడం , బాలింతలకు, గర్భిణీలకు ఆరోగ్యం ,పౌష్టికాహారం అందించడంలో ఎనలేని కృషి చేస్తోన్నారు. 1,03,000 వేల మంది అంగన్‌వాడీలందరూ మహిళలే ,వీరిలో 90శాతం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీల మహిళలే అని తెలిపారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచేవరకు పోరాడతామని అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం గ్రాడ్యూటీ పెంచేవరకు పోరాడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్,కె.ఎస్ కుమార్, అంగన్‌వాడీ యూనియన్‌ల జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి, అధ్యక్షురాలు, వై.తులసి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శోభారాణి పాల్గొన్నారు.



## కనక మహాలక్ష్మి అమ్మవారి సారే ఊరేగింపు కార్యక్రమం



యలమంచిలి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసం శుక్రవారం కనక మహాలక్ష్మి అమ్మవారి సారే ఊరేగింపు కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం భక్తిశ్రద్ధలతో సారే ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అమ్మవారిని పల్లకిలో పట్టణ వీధులలో సారె ఊరేగింపుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలను నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తుల తరలివచ్చి అమ్మవారి దర్శనము తీసుకుని ప్రసాదాలు సేకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## బుల్లయ్య కళాశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్-ఈవీ ల్యాబ్ ప్రారంభం



పీఎం పాలెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, టీవీఎస్ ట్రైనింగ్ అండ్ సర్వీసెస్ సంయుక్తంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ – ఈవీ ల్యాబ్‌ను శుక్రవారం కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బుల్లయ్య కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ జి మధుకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా ఎలక్ట్రిక్ వెహికల్ ల్యాబ్ ప్రారంభించేందుకు ఇరువురు ఎంవోయూపై సంతకాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వెహికల్ విభాగంలో అవసరమైన సైద్ధాంతిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కేంద్రం అందిస్తుందని తెలిపారు. అలాగే ఈవీ విభాగంలో తాజా పరిణామాలను తెలుసుకోవడానికి వినియోగ పడుతుందన్నారు. ల్యాబ్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఇతర ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు చేరడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇందులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో టీవీఎస్ టీఎస్‌కు చెందిన నిపుణులైన శిక్షకులు శిక్షణ ఇస్తారని ఆయన వెల్లడించారు. టీవీఎస్ టీఎస్ సీఈఓ జి. నారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను బహిర్గతం చేయడం, వివేకం గల విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దడం కేంద్రం ప్రధాన లక్ష్యంఅని స్పష్టం చేశారు. ఇంకా కార్యక్రమంలో బుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య దీపక్ చౌదరి, డాక్టర్ జి ఆనంద్, డాక్టర్ వి రాధాదేవి, కళాశాలల ప్రిన్సిపల్స్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం




మాధవధార, డిసెంబర్ 22, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టియు జీవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విజయనగరంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ మాథమెటిక్స్ డా.డీవి పాపారావు విచ్చేశారు. మొదటిగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి సరస్వతి ప్రార్ధన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు గణితం ప్రాముఖ్యతను గ్రహించి భవిష్యత్తులో దాని వినియోగాన్ని తెలుసుకొని చాలా ఇష్టంతో గణితం నేర్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి సాయి దేవమణి మాట్లాడుతూ గణితం ఒక సబ్జెక్టు మాత్రమే అది ఎన్నుకున్న విద్యార్థులు ఒక్కటే చదివేది కాదని మన నిత్య జీవితంలో అడుగడుగునా మనం ఉపయోగించేది అని పేర్కొన్నారు. పాపా రావు మాట్లాడుతూ గణితం ఒక్క మూడు శాతం మాత్రమే మనం ఉపయోగిస్తున్నాం అని, విద్యార్థులు ఈ సబ్జెక్టును చాలా సరదాగా ఇష్టంగా నేర్చుకోవాలని, శ్రీనివాస రామానుజన్ సాల్వ్ చేయనివి ఇంకా ఎంతోమంది సాల్వ్ చెయ్యటానికి ప్రయత్నం చేస్తున్నారని అంటే అ ప్పటిలోనే రామానుజన్ గణితంపై ఎంత వర్క్ చేశారో దీనిని బట్టి తెలుస్తోందని, ప్రతి సబ్జెక్టులో గణితం వినియోగం వుందని గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు కూడా శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషిని గురించి మాట్లాడారు. గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు కె.వి.రామ్ ప్రసాద్, బి.దేవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు ఆపేది లేదు



### సిఐటియు నేతలు రంగమ్మ, రాజేశ్వరి

ఎ.ఎల్.పురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల నిరసనలు, ఆందోళనలపై స్పందించి, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు, తాము చేపట్టిన నిరసనలు, ఆందోళనలను విరమించేది లేదని, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సున్నం రంగమ్మ, మండల అధ్యక్షులు నాగమణి, మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరిలు స్పష్టం చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ చేపట్టిన చేపట్టిన నిరసన 11వ రోజుకు చేరింది. శుక్రవారం రేఖపల్లి జంక్షన్ వద్ద అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం నాయకులు సోయం చిన్నబాబు, సి.హెచ్ సుబ్బారావు, చల్లా హజ్రత్, వీర్ల నాగేశ్వరరావు తదితరులు సందర్శించి, అంగన్ వాడీలకు మద్దతు తెలిపారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి : ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజశర్మ



పర్లిపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పర్లిపట్నంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఉత్తరాంధ్ర అభివృద్ధి కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మందికి పైగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఈ నెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే రూ.1000లు అదనంగా వేతనం పెంచుతామని గతంలో జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, కేంద్రంతో ముడిపడిన కనీస వేతనం రూ.26 వేలు, అందరికీ పెన్షన్, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్లు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లపై చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించాల్సింది పోయి చర్చలకు అని పిలిచి ప్రభుత్వం వారిని బెదిరించడానికి పూనుకుందన్నారు. దీంతో నిరసిస్తూ కూడా అంగన్వాడీ సెంటర్ల తాళాలు బద్దలు కొట్టించి బయటి వారితో అక్కడ పనులు చేయించడానికి పూనుకుంటున్నారు. తమ సమస్యలను పరిష్కారం చేయకపోవడం, బెదిరించడం, తాళాలు బద్దలు కొట్టించడం వంటి చర్యలతో అంగన్వాడీలలోను, సాధారణ ప్రజల్లోను, లబ్ధిదారుల్లోను తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. అనేక చోట్ల లబ్ధిదారులే స్వచ్ఛందంగా వచ్చి బలవంతంగా తాళాలు బద్దలు కొట్టడాన్ని అడ్డుకుంటున్నారని చెప్పారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా అంగన్వాడీలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం వారి వేతనాలను మాత్రం పెంచలేదన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, సిఐటియు కన్వీనర్ టి.ఈశ్వరరావు, అంగన్వాడి నాయకులు వి.సామ్రాజ్యం, మహాలక్ష్మి, శోభ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ప్రధాని మోదీ : బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక, డిసెంబర్ 22,ప్రభాతవార్త

నడుపూరు గాంధీ పార్కు దగ్గర మైదానంలో ప్రధాని మోది వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం గాజువాక జోనల్ కమీషనర్ సింహాచలం అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా కేంద్ర ప్రభుత్వ తరపున నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హతగల ప్రతిఒక్కరికీ అందే విధంగా చేయడానికి వికసిత భారత్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రధాని మోదీ పేదల పక్షపాతి అన్నారు. విశాఖలో దువ్వాడ రైల్వే స్టేషన్ ఆధునీకరణకి ఐదొందల కోట్లు, సింహాచలం రైల్వే స్టేషన్‌కి పది కోట్లు కేటాయించారని అన్నారు. పద్దెనిమిది రకాల చేతివృత్తి కళాకారులకు పియం విశ్వకర్మ పథకం ద్వారా ఎటువంటి హామీ లేకుండా ఋణాలు అందజేస్తున్నారని అన్నారు. పోస్టాఫీసుల్లో తక్కువ ప్రీమియంతో పదిలక్షల రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించారని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య బీమా కార్డులను లబ్దిదారులకు అందజేసారు. ముద్ర లోన్ తీసుకొని సొంతంగా వ్యాపారం చేసుకుంటూ మరికొంతమందికి ఉపాధి కల్పించవాలని పలువురు మహిళలు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత, నాయకులు సియ్యాద్రి అప్పలరాజు,జీలకర్ర, భువనేశ్వరి, కోకర్పోనర్ సొంబాబు, నాగేశ్వరరావు, రోహిణి, పద్మ, గూటూరు శంకరరావు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ డ్రైవర్లపై కొరడా

### ఒకరికి 7 రోజుల జైలు శిక్ష -178 మందికి రూ. 7,69,000ల జరిమానా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవర్లపై పోలీసులు కొరడా ఝులిపించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న విచారిని పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరిచారు. ఈ మేరకు పోలీసులకు చిక్కిన వారిలో ముగ్గురికి జైలు శిక్ష మరికొంత మందికి అపరాధ రుసుము విధిస్తు న్యాయమూర్తి తీర్పునిచ్చారు నగర పోలీసు కమిషనర్ ఏ.రవిశంకర్ అదేశాలతో నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం తప్ప కుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు శుక్రవారం కంచరపాలెం, గోపాల పట్నం, పెందుర్తి, మల్కాపురం, ఎమ్మార్ పేట, వన్ టౌన్, టూ టౌన్, త్రీటౌన్, ఫోర్త్ టౌన్, ద్వారకా, ఆరిలోవ, గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వారిని కోర్టు వారి ఎదుట హాజరుపరిచారు. ఈ నేపద్యంలో సంబంధిత మేజిస్ట్రేట్ ఒకరికి 7 రోజుల జైలు శిక్ష, 178 మందికి రూ.7,69,000ల జరిమానా విధించారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబ సభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని, వాహనదారులు, వాహనములు నడుపునప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు, పాదచారుల భద్రత కాపాడాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నగర పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## ఆసుపత్రిలో రోగులకు పరామర్శ..



నక్కపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని ఉన్న యాభై పడకల ఆసుపత్రిలో రోగులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరామర్శించి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పాలు, రొట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, పార్టీ నాయకులు చంద్ర రావు, గొర్ల నరసింహమూర్తి, గొర్ల బాబురావు, బొల్లం బాబ్జి, జనపరెడ్డి శేషారత్నంతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## జనంలో నుంచి పుట్టుకొచ్చిన నాయకుడు మన ముఖ్యమంత్రి జగనన్న : వీసం రామకృష్ణ

### అట్టహాసంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..



నక్కపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పరోపకార చింతనతో, ఉదార బుద్ధితో సామాజిక సేవ చేయాలన్న తపనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తూ, రాష్ట్రానికి విస్తృత స్థాయిలో సేవ చేస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రి వెయ్యేలు వర్ధిల్లి మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ మీసం రామకృష్ణ అంటూ సీఎం జగన్‌కి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని నక్కపల్లి కేంద్రంగా రామకృష్ణ నాయకత్వంలో నక్కపల్లి పట్టణ కేంద్రంలో వైసీపీ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పాల్గొని భారీ కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు భారతదేశంలో ఏ ఒక్కరు చేయని విధంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు చికిత్స పొందే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందంటే ఇది చరిత్రని అన్నారు. ముందుగా జగన్మోహన్ రెడ్డికి మంచి ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామకృష్ణ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పండ్లు పంచి పెట్టారు అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటూ చూడా లంటే ఏ ఒక్కరైనా ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా తయారు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని భవిష్యత్తు తరానికి ప్రజల ఆయనే కోరుకుంటున్నారని అన్నారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ ఒక మంచి కార్యక్రమాన్ని కొనియాడారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, జిల్లా పార్టీ కార్యదర్శి తుమ్మ కల్పన, ఉప సర్పంచ్ వీసం రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు సురేష్ వర్మ, వెదుళ్ళ రమణ, గంటా తిరుపతిరావు, మండల వైకాపా నాయకులు పొడగట్ల పాపారావు, వెంకటేశ్వం్రావు, చెందిన కొండలరావు, ఎల్లేటి సత్యనారాయణ, కంబాల అమ్మోరయ్య, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగా ్రాజు, కర్రి బాబ్జి ముద్దా శ్రీను కోలాటి నానాజీ, సురేష్, సకురు రమణ, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, రోకల్ల శ్రీను, కాకర వెంకట్రావు, జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు, మన బాలు తాతారావు సత్తి కొండ, కొల్లాటి తాతాజీ, తూము అప్పారావు, నవర నూకరాజు, శర్మ పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

### రక్తదాన శిబిరానికి స్పందన...



నక్కపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని సారిపల్లి వారి పాలెం వద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు నాయకత్వంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మొదటిగా పార్టీ అధ్యక్షుడు నరసింహమూర్తి రక్తం ఇచ్చి శిబిరంలో పాల్గొనగా కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించింది.కార్యకర్తల సమక్షంలో నరసింహమూర్తి పుట్టినరోజు కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగిలేని సీఎం గొల్ల బాబురావు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పాలు రోడ్లు పళ్ళు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ పార్టీ జిల్లా మండల నాయకులు లోడగల చంద్రరావు, ఎలమంచిలి తాతబాబు, జనపరెడ్డి శేషారత్నం, గొర్ల నరసిం హమూర్తి, అంగరాజు రామరాజు, బొల్లం బాబ్జి, గొర్ల బాబురావు, బచ్చలరాజు, కర్రీ చిన్నబ్బాయి, మేరుగు కొర్లయ్య, ఎరిపెల్లి ముసలయ్య, కరణం ఈశ్వరరావు, కురందాసు నానాజీ, కిల్లాడ కృష్ణ, ఎరుపల్లి నగేష్, అల్లాడ రమణ బాబు, అల్లు రమణ, నల్లల రామకృష్ణ తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



నక్కపల్లి, డిశంబరు 22, ప్రభాతవార్త

స్థానిక బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులకు జగనన్న అందించిన బైజూస్ ట్యాబ్ లను స్థానిక వై.సీ.పీ. సీనియర్ నాయకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్.పీ.టీ.సీ. సభ్యులు గోసలకాసులమ్మ, ఎం.పీ.పీ. వై.రత్నం, వైస్ ఎం.పీ.పీ.వీసం నానాజీ సర్పంచ్ నేతల జయ రత్న కుమారి, తదితరుల చేతులమీదుగా గురువారం మధ్యాహ్నం చిన్నారులకు అందజేశారు. హెచ్.ఎమ్. సుందరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీసం రామకృష్ణ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని చిన్నారులందరూ ఆయన ఆశయం సాధించేదిశగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. ఇప్పటికే నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చిన ఘనత ప్రభుత్వానిదేనన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చాలన్నారు. స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ నోడల్ ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, సుందర్ రావు, పాఠశాల చైర్మన్, అమలకంటి దేవి, వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాబుల ద్వారా విద్యార్థులకు ఉత్తమ అభ్యాసన

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త

ట్యాబుల సరఫరా వలన విద్యార్థులకు ఇంటికి వెళ్ళిన తరువాత పాఠాలు అభ్యసన చేయడానికి వీలవుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. గురువారం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులకు ట్యాబులు అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, అభ్యసనలను సరళీకరించే ఉద్దేశంతో విద్యార్థులకు ట్యాబులను ఇస్తున్నట్లు చెప్పారు. గత సంవత్సరం ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జిల్లాలో విద్యార్థులకు 16494 ఉపాధ్యాయులకు 3,194 ట్యాబులను సరఫరా చేశారన్నారు. ఈ సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు 15,201 ట్యాబులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. దీని మూలంగా విద్యార్థులకు ఉత్సాహం గ్రాహకశక్తి పెరిగి తెలివితేటలకు పదును పెట్టే అవకాశం వస్తుందన్నారు. మరింత విజ్ఞానం నాణ్యమైన విద్య నేర్చుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. కార్పొరేటర్లు జె.ప్రసన్నలక్ష్మి, ఎం.సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మకమైన అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పుడు విద్యార్థులకు వినూత్నమైన కానుక అందిస్తున్నారని చెప్పారు. 8వ తరగతి నుండే సాంకేతిక రంగాన్ని విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకువచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మాజీ అధ్యక్షత వహించగా జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి సుజాత, విద్యాశాఖ ఏడి రవిబాబు ఎలమంచిలి డిప్యూటీ డిఇఓ అప్పారావు ఎంఈఓలు చిట్టిబాబు, కోటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయిలో పెదబోదుగల్లం విద్యార్థినికి ప్రథమస్థానం



నక్కపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త

గత నెలలో సత్యసాయిబాబా సేవా సంస్థ వారు మండలస్థాయిలో ఆచార్యదేవోభవ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పెదబోదుగల్లం హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని షేక్ తాజున్నీషాబేగం మండల మరియు పాఠశాల స్థాయిలో ప్రథమస్థానం కైవసం చేసుకున్నట్లు నక్కపల్లి సత్య సాయి బాబా భజనమండలి నిర్వాహకులు ఎన్.విశ్వేశ్వరరావు, కొత్త భగవాన్‌లు తెలియజేశారు. పాఠశాల సహాయ ప్రధానోపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రములు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులలో విద్యార్థిదశనుండి నైతిక విలువలను పెంపొందించడానికి ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని మండలస్థాయిలో ప్రథమస్థానంలో ఉండడం విశేషమని వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, రమేష్ బాబు, చిన్నారావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఆకట్టుకున్న గణిత ప్రదర్శనలు



నక్కపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త

మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌లో శుక్రవారం సహాయ ప్రధానోపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్. కుమారి ఆధ్వర్యంలో రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన గణిత ప్రదర్శనలు పలువురునాకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పెదగుమ్ములూరు హెచ్.ఎమ్.ఆళ్ళ సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు ప్రదర్శించిన గణితాంశాలను తిలకించారు. నిత్యజీవితంలో గణితానికి ప్రాధాన్యత పెరిగిందని, గణితమును ఒక శాస్త్రంగా చదవడమే కాకుండా అన్ని కాలాల్లోనూ విశిష్టమైన స్థానాన్ని పొందిందన్నారు. భారతదేశం ప్రపంచానికి ఎంతోమంది గణిత శాస్త్రజ్ఞులను అందించిందన్నారు. పైథాగరస్, ఆర్యభట్ట, భాస్కరాచార్యుడు, వరాహమిహిరుడు, బ్రహ్మగుప్తుడు వంటివారిని అందించడం మన అదృష్టమని అన్నారు. సంఖ్యాశాస్త్రంలో ఆయనచేసిన విశేష కృషిని కొనియాడారు. భారతప్రభుత్వం ఆయన స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయడం ఆయన సేవలకు నిదర్శనమని ఆయన అన్నారు. గణిత ఉపాధ్యాయుడు చిన్నారావు విద్యార్థులచే తయారు చేయించిన ప్రదర్శనలు ప్రశంసాత్మకంగా ఉన్నాయని ఆయన అన్నారు. అనంతరం ముఖ్య అతిధి సుధాకర్‌ను పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, రమేష్ బాబు, శ్రీదేవి పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి



నక్కపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వ్యయం చేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైకుంఠ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు తెలియజేశారు. దీనిలో భాగంగా శనివారం తెల్లవారుజామున రెండున్నర గంటలకు గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకము విశేష ప్రసాద నివేదనలు సేవా కాలములు తీర్థ గోష్టి అనంతరము భక్తులు అందరికీ రాత్రి 7గంటల వరకు సర్వదర్శన సౌకర్యము ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారి సన్నిధిలోను ఉపాలయాలలోనూ నిత్య కార్యక్రమములు పూర్తి చేసిన అనంతరము తెల్లవారుజామున మూడు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు దర్శన ఏర్పాట్లు చేసినట్లు వారు చెప్పారు. దీనిలో భాగంగా ఆలయంలో క్యూలైన్లు భక్తుల సౌకర్యార్థం దేవాలయం చుట్టూ పెండాల్సు భక్తులందరికీ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచిత ప్రసాదము పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు వారు చెప్పారు. స్వామివారి విశేషంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని పుణ్యకోటి వాహనముపై అధిష్టింపజేసి రంగనాథ స్వామి అలంకరణలో తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు ప్రత్యేక దర్శన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. మధ్యాహ్నం మూడు గంటలకు రంగనాథ స్వామి అలంకరణలో ఉన్న స్వామివారితో పాటు గోదాదేవి అమ్మవారు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారు బుల్లి కృష్ణుడు శ్రీ సీత రామ స్వామి వారు బుల్లి రాముడు ప్రాకార పెరుమాళ్, శయన పెరుమాళ్ళు వారిని పుణ్యకోటి వాహనము రాజాధిరాజ వాహనము పొన్నవాహనము గజవాహనము అశ్వవాహనము హంస వాహనము ఆంజనేయ వాహనము పల్లకీలలో అధిష్టింపజేసి ఒకేసారి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. ప్రపంచంలో ఏ దేవాలయంలో కూడా ఈ విధంగా ఒకేసారి తిరువీధి సేవ నిర్వహించడం ఉపమాక దేవస్థానంలో మాత్రమే ఉన్నదని ఈరకమైన సేవ మరి ఎక్కడా లేకపోవడం విశేషంగా వారు చెప్పారు. శనివారం రాత్రి నుండి స్వామివారి రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా ద్రవిడ వేద ప్రబంధ పారాయణం పది రోజులపాటు జరుగుతుందని వారు చెప్పారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన..



నక్కపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

తుని –పాయకరావుపేట రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నక్కపల్లి మండలం డొంకాడ గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిబిరానికి హాజరైన సుమారు 200 మంది గ్రామస్తు లకు దంత పరీక్షలు నిర్వహించారు. దంత పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులు, పేస్ట్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్యుల బృందం డా.టి.నాగిరెడ్డి, డా.డి.ప్రియాంక 200 మందికి దంత పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి కిషోర్ రెడ్డి, చిన్నం శేషారెడ్డి, కర్రి నారాయణరెడ్డి, సబ్బెళ్ళ వెంకటరెడ్డి, కర్రి అజయ్ రెడ్డి, సబ్బెళ్ళ సురేష్ రెడ్డి, చిర్ల అయ్యప్ప రెడ్డి తమలంపూడి సోమనాథ రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి, తాడి లచ్చారెడ్డి, డొంకాడ గ్రామ ప్రెసిడెంట్ సి.కొండలరావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, కె.దొరబాబు, సిహెచ్.గోవింద బాబు, సిహెచ్ సత్యనారాయణ, ఎస్.నానాజీ, పి.శివాజీ, సిహెచ్.వరహాలు, పి.రాజు, వి.శ్రీను, ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జగనన్న పేదల గుండెల్లో ఉన్నారు..



నక్కపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో ఉన్నారని మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి అన్నారు. మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో జరిగిన ఏపీకి ముఖ్యమంత్రి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు ముందు పార్టీ జెండా ఎగురవేసి అభివృద్ధి కార్యక్రమాల బోర్డులను ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం డొంకాడలో ఏపీకి జగనన్న కావాలనే కార్యక్రమాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ సారధ్యంలో నిర్వహించారు. జడ్పిటిసి గోసల కాసులమ్మ వైకాపా నాయకులు లోడగల చంద్రరావు, గొర్ల బాబురావు, ఎలమంచిలి తాతబాబు, మెరుగు కొర్లయ్య, సూరకాసుల గోవిందు, తోపాటు ఎరుపెల్లి ముసలయ్య, శ్రీను అప్పలరాజు ఉన్నారు.

## జెసిని ఆర్డిఓను అడ్డుకున్న అంగన్వాడీలు



చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడి వర్కర్స్ మినీ వర్కర్స్ హెల్పర్స్ వేతనాలు పెంచాలని గ్రాట్యూటి అమలుచేయాలి ఐసిడిఎస్ పటిష్ట పర్చాలని నాణ్యమైన సరుకులు అందించాలని డిమాండ్ చేస్తు, అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 11 రోజుకు చేరుకుంది ఈసందర్భంగా చీడికాడ మండలంలో భారీ ర్యాలీ తీస్తూ అక్కడికి వచ్చిన అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ నర్సీపట్నం ఆర్డీవో చీడకాడ తహశీల్దార్‌ని అడ్డుకోనీ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు చీడికాడ మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి 16 కోట్లు చీరలకు, మొబైల్‌కు 85 కోట్ల, సెంటర్లు నిర్వహణకు రీచార్జీల కోసం 12 కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పడం సిగ్గచేటన్నారు. ఇప్పటికీ ఆ మొబైల్స్ జిబీ, ర్యామ్ పని చేయక, సొంత మొబైల్స్‌తో పని చేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేసారు. అనేక పర్యాయాలు ప్రభుత్వానికి గ్యాస్, ఆకు కూరలు, కూరగాయలు, పోపు దినుసులకు కోట్ల రూపాయలు మిగులు తాయని ప్రీస్కూల్ పిల్లలకు బోధించవచ్చని యూనియన్లుగా అనేక పర్యాయాలు చెప్పినప్పటికీ టేక్ హెూమ్ రేషన్ ప్రవేశపెట్టారని మరి దీనికి సంబంధించి ఎఫ్ఆర్ఎస్ యాప్ అదనంగా తెచ్చి తీవ్ర సమస్యలు తీసుకు వచ్చారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం కన్నా వెయ్యి రూపాయలు పెంచుతామని చేప్పిన రాష్ట్ర ప్రభుత్వం హామీని అమలు చేయాలని నాలుగున్నర సంవత్సరాల నుండి అనేక సార్లు సంబంధిత అధికారులకు మంత్రులకు ప్రభుత్వానికి తెలియజేసిన ప్పటికీ నేటికి వేతనాలు పెంచలేదన్నారు. చింతా ప్రతాప రెడ్డి అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ అంగన్వాడీలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూన్నారని మండిపడ్డారు. చింతా ప్రతాప రెడ్డి వ్యాఖ్యలు వెంటనే మానుకోవాలి. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చింతా ప్రతాపరెడ్డికి తగిన గుణపాఠం త్వరలోనే చెబుతారని వారు తెలిపారు. వీరికి మద్దతుగా ఏపీ మధ్యాహ్నం భోజన పథకం రాష్ట్ర అధ్యక్షులు జి వరలక్ష్మి వీఆర్ఏల సంఘం మండల నాయకులు శివ సూరిబాబు రమణ తదితరులు మద్దతు తెలిపారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట నాయకులు ఎం జానకి రామలక్ష్మి రాజులమ్మ లక్ష్మి అంగన్వాడీలు పాల్గొన్నారు.

23-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:56 AM Page 1



# డివైడర్‌ను ఢీకొని కారు దగ్ధం-మహిళ దుర్మరణం



**జగ్గయ్యపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు దగ్ధంకాగా కారులో ప్రయాణిస్తున్న మహిళ మరణించింది. పెనుగంచిప్రోలు పోలీసులు కేసు నమోదుచేశారు. హైదరాబాద్ నుండి జాతీయ రహదారి-65పై ఒక కారులో ప్రయాణిస్తున్న కుటుంబం ప్రమాదానికి గురైంది. కారు బ్రేకులు ఫెయిల్ కావటంతో అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను కారు ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. కారులోనే చిక్కుకుపోయిన ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని నందిగామ ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. జగ్గయ్యపేట ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అదుపుచేసే సమయానికే కారు పూర్తిగా కాలిపోయింది. పెనుగంచిప్రోలు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

**బ్లాక్‌మెయిల్స్ బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులకు పోలీస్‌కస్టడీ**

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులకు పోలీస్‌కస్టడీకి తీసుకున్నట్లు పట్టణ ఎస్ఐ డి ఆనందకుమార్ వెల్లడించారు. యర్రంశెట్టి ఆంజనేయులు, అతడి స్నేహితులు ముక్త్యాల గోపి, ఉద్దగిరి గోపి అనే నిందితులు పట్టణానికి చెందిన భక్తవత్సల మార్టన్ అనే వ్యక్తిని బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బు వసూలుచేశారని, కొంత మందిని బెదిరించి డబ్బుల వసూళ్ళకు పాల్పడ్డారని, ట్రాన్స్ జెండర్స్ వద్ద కూడా నిందితులు డబ్బులు వసూలు చేసు ్తన్నట్లు ఫిర్యాదులు రావటంతో కేసు నమోదుచేసి కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్‌కు ఆదేశించారన్నారు. అయితే కేసు విచారణలో భాగంగా రెండో రోజులపాటు పోలీస్‌కస్టడీలోకి తీసుకున్నట్లు ఎస్ఐ వివరించారు.



ఎన్‌టిఆర్ విగ్రహం ఎదుట రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు

# పట్టువదలని ప్రభుత్వం ఆందోళన తీవ్రతరం చేస్తున్న అంగన్‌వాడీలు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం అంగన్‌వాడీల ఆందోళపట్ల ఏమాత్రం పట్టుసడలకుండా వ్యవహరిసు ్తన్న నేపథ్యంలో అంగన్‌వాడీలు కూడా సిఐటియు ఆధ్వర్యంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తున్నారు. సిఐటియు అనుబంధ ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకత్వంలో ఎన్‌టిఆర్ జిల్లా చిల్లకల్లు ఐసిడిఎస్ పరిధిలోని 250 మంది అంగన్‌వాడీ టీచర్లు, 250 మంది ఆయాలు శుక్రవారం 11వ రోజు జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు వహించారు. అంగన్‌వాడీలు పురవీధుల్లో నిరసన ప్రదర్శనచేసి ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర సిఐటియు ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి కమిటి సభ్యులు బి రాము, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అంగన్‌వాడీల ఉద్యమానికి తమ సంఘీభావం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాక కాంతారావు, మెట్టెల ఆంజనేయులు, ధనుంజయ, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, మధు, శ్రీనివాసరావు, కిషోర్, రత్నబాబు, జె వెంకట్రావు, ప్రసాద్ తదితర న్యాయవాదులు దీక్షా శిబిరానికి వచ్చి అంగన్‌వాడీలకు మద్దతు పలికారు. చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు అంజమ్మ, మధుకుమారి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సువర్చల, విశాలాక్షి, రత్నకుమారి, మేరి, నాగచంద్రిక, జానమ్మ, ఉమారాణి, లీలా మణి, శేఖరాణి, వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# కాణిపాకం సన్నిధిలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

కాణిపాకం సన్నిధిలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

కాణిపాకం,డిసెంబర్ 22 ప్రభాతవార్త: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు శుక్రవారం రాత్రి కుటుంబసమేతంగా సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఏఈఓలు హరిమాధవరెడ్డి, ధనుంజయ, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూధన్‌నాయుడు, స్థానిక టీడీపీ నాయకులు సతీస్. విక్రమ్, మురళిలతో ఆలయ సూపరెండెంట్‌లు వాసు,కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో హోమగుండం పనులు ప్రారంభం

ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 22, ప్రభాతువార్త'

**:దుర్గమ్మ భక్తులు స్వీకరించే భవానీ మాలల విరమణల సందర్భంగా కావాల్సిన హోమగుండం పనులను శుక్రవారం ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు ప్రారంభించారు. వైదిక పూజాది క్రతువులు నిర్వహించిన అనంతరం పనులు ప్రారంభమయ్యాయి.**

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సికింద్రాబాద్‌కు చెందిన రావినూతన శ్రీనివాసరావు రు.1లక్షను ఏ జగదీశ్ చంద్ర పేరిట విరాళంగా ఇచ్చారు. అలాగే విజయవాడకు చెందిన వై వెంకట కోటేశ్వరరావు రు.1లక్షను విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- శ్రీ లక్ష్మి అమ్మవారికి ప్రీతికరం మార్గశిరం:**

సకల సంపదలనొసంగే శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి మార్గశిరమాసం ఎంతో ప్రీతికరమైనదని బ్రహ్మశ్రీ యనమండ్ర ఉమాకాంత్ శర్మ ప్రవచించారు. శుక్రవారం ధర్మపథంలో భాగంగా ఆయన మార్గశిరమాస వైశిష్ట్యాన్ని వివరిస్తూ భక్తిశ్రద్దలతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని ఆరాధిస్తే అమ్మవారి కటాక్షం లభిస్తుందన్నారు.



**- దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ:**

శుక్రవారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా వుంది. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక ఆలయంలో శ్రీ అమ్మవారి నిర్వహించే నిత్యపూజలైన ఖడ్గమాలార్చన, శాంతి కళ్యాణం, లక్ష కుంకుమార్చన, శ్రీ చక్రనవణార్చన, చండీహోమం తదితర పూజాది క్రతువుల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**- సెక్యూరిటీ గార్డు పై వివాదం పరిశీలిస్తాం:**

దుర్గమ్మ ఆలయంలో భక్తులు దుర్గమ్మకు సమర్పించిన చీరను ఒక సెక్యూరిటీ గార్డు తీసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. వివాదానికి కారణమైన సెక్యూరిటీ గార్డును విధులనుండి వెంటనే నిలిపివేశామని వివరించారు.

# డ్రగ్స్ తయారీకి ఉపయోగించే 9.5 క్వింటాళ్ల పౌడర్ పట్టివేత

## హెరాయిన్ సైతం స్వాధీనంచేసుకున్న పోలీసులు - అదుపులో ముగ్గురు వ్యక్తులు



**తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త** ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని నర్సరావుపేట వద్ద ఉన్న టీఎస్ఐఐసీ ఆధీనంలో ఉన్న ఫ్యాక్టరీలో వైరా ఏసీపీ ఎంఏ రెహమాన్ కొత్తగూడెం, మహబూబాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌లు దాడి చేసి డ్రగ్స్ తయారీకి ఉపయోగపడే 9.5 క్వింటాళ్ల పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీలో రసాయనాలు తయారు చేస్తుండగా దాని వ్యర్థాలు పంట పొలాల్లోకి వెళ్లగా పంటలు కూడా ఎండిపోయి తాగునీటిలో కూడా వ్యర్థపదార్థాలు కలిసి ప్రమాద స్థాయిలో చేరగా గ్రామస్తులు ఆందోళన చేయగా ఫాక్టరీని మూసేసారు. తాజాగా నాలుగు రోజుల క్రితం ఎలాంటి అనుమతులూ లేకుండా ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నారని సమాచారం రాగా డీఎస్పీ, వైరా సీఐ, తల్లాడ ఎస్సైతో పాటు 20 మంది సిబ్బంది దాడి చేసి డ్రగ్స్ తయారు చేసే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. గత వారం రోజుల క్రితం హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టుకున్న సంఘటనలు నర్సరావుపేట నుంచే డ్రగ్స్ అక్కడకు తీసుకుకెళ్లారనే ప్రచారం జరుగుతుంది. పోలీసుల కళ్లుగప్పి డ్రగ్స్ తయారు చేస్తున్నారా.. పోలీసు అధికారుల నిర్లక్ష్యంతో డ్రగ్స్ తయారు చేస్తున్నారో వేచి చూడాల్సి ఉంది.కాగా ఈ ఘటనలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

హెరాయిన్ పట్టివేత?

డ్రగ్స్ తయారు చేస్తున్న ఫ్యాక్టరీలో హెరాయిన్ కూడా పట్టుకున్నట్లు తెలిసింది. పోలీసులు మధ్యానం నుంచే కాటన్ పార్క్ సమీపంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలో బయటి వ్యక్తులను లోపలికి రానీయకుండా 8గంటలకు పైగా సోదాలు చేసి కనీసం మీడియాకు కూడా సమాచారం ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటో అంతుపట్టడం లేదు. ఈ ఫ్యాక్టరీలో హెరాయిన్ కూడా భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

# బిసి అభ్యర్థిపై మరొక పార్టీ బిసి అభ్యర్థిని మాత్రమే పోటీకి నిలపాలి

## - బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు



**మంగళగిరి,డిసెంబర్ 22,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఓబిసి అభ్యర్థిపై మరొక పార్టీ బిసి అభ్యర్థిని మాత్రమే పోటీకి నిలపాలని, లేని పక్షంలో రాజకీయ పార్టీలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు హెచ్చరించారు.మంగళగిరి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడుతూ ...మనదేశంలో రాజకీయ రిజర్వేషన్ చట్టాల్లో లోపాలు నేడు వెనుకబడిన కులాలకు శాపంగా మారిందన్నారు.అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాధికారం అందుకోలేని జాతులు అంతరిస్తున్నాయని కొన్ని కులాలు దేశంలో అంతరించే పరిస్థితుల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.1952 నుంచి ఎస్సీ ఎస్టీ వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో వారి జనాభా దమాషా పద్ధతిలో రిజర్వేషన్లు రాజ్యాంగపరంగా కలి ్పస్తూ ఇచ్చేవారని కానీ వెనుకబడిన కులాలకు మాత్రం రాజ్యాంగ పరంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించుటలో ప్రభుత్వాలు నిర్లక్ష్యవైఖరి అనుసరిస్తున్నాయని విమర్శించారు.2024లో జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో తప్పనిసరిగా మూడు అసెంబ్లీ స్థానాలు బిసీలకు కేటాయించాలని కోరారు.గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు బిసి అభ ్యర్థులను మాత్రమే పోటీల్లో ఉంచాలని ఎవరూ విజయం సాధించిన బిసి అభ్యర్ ్థి మాత్రమే గెలుస్తాడన్నారు.కార్యక్రమానికి యువజన అధ్యక్షులు జాతీయ ప్రధాన కార్యదర్శి కొమ్మర క్రాంతికుమార్,గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్,మహిళా కోఆర్డినేటర కాగితాల స్వాతిగౌడ్,నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆల శివాజీ యాదవ్,దుర్గ,జి.జయలక్ష్మి,ఉయ్యూరు రాజేశ్వరీ,దానబోయిన సునీత,పందేటి మహేశ్వరీ,తదితరులు పాల్గొన్నారు.

# సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె ఉధృతం

## - మానవహారం నిర్వహించి నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేసు ్తన్న సమ్మె కాకినాడలో మూడవ రోజుకి చేరుకుంది. ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర సందర్భంగా జగన్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానన్న హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని నినాదాలు చేశారు. మానవహారం సందర్భంగా పోలీసులు నిరోధించే ప్రయత్నం చేయగా పోలీసులు, ఉద్యోగులు మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ కలుగజేసుకుని శాంతియుతంగా సమ్మె పోరాటాన్ని నిర్వహిసు ్తన్న ఉద్యోగులను రెచ్చగొట్టే ్టందుకు ప్రయత్నించ వద్దని పోలీసులకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వంతో న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాజ్యాంగం ప్రకారం పోరాడుతున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని, తక్షణం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో సిఐటియు అనుబంధ సంఘాలను, అఃలపక్ష కార్మిక సంఘాలను కలిపి సమ్మె ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ ్చరించారు. ఈ రోజు సమ్మె శిబిరానికి ఏపీ అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి, యూటీఎఫ్ నగర నాయకులు రమణ, ధర్మరాజు, మహేష్, రవి శ్రీనివాస్, ఎంఈఓ సంఘం నాయకులు పి.కృష్ణవేణి, ఎన్.గణేష్‌బాబు, కె.వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లూరి వెంకటేశ్వరులు మాట్లాడి మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్వశిక్ష కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసి నాయకులు ఎం.చంటిబాబు, ఏ.లోవరాజు, నారాయణ, గంగాధర్, నాగమణి, సుబ్రహ్మణ్యం, తారక్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలన విద్యార్థులకు సువర్ణకాలం : మంత్రి రోజా



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా

**నగరి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** జగనన్న పాలన విద్యార్థులకు సువర్ణకాలం అని మంత్రి రోజా అన్నారు. శుక్రవారం మండలంలోని తడుకుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థులు 43 మందికి ట్యాబులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని విద్యాలయాలకే గౌరవాన్ని తెచ్చిన నాయకుడు జగనన్న అన్నారు. చక్కని చదువును విద్యార్థులకు అందించడంలో చంద్రబాబుకు, జగనన్నకు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణల కోసం 55 నెలల్లో రూ.71 వేల కోట్ల రూపాయలు వెచ్చించారంటే జగనన్న చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. నగరి మండలానికి 891 ట్యాబులు రూ.2.94 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఏ కారణం చేత చదువు ఆగిపోకుండా అమ్మఒడి ఇస్తూ గోరు ముద్ద పెడుతూ, విద్యా కానుక ఇస్తూ ట్యాబులు అందిస్తూ, బైలింగ్యువల్ పుస్తకాలు ఇస్తూ, ఆంగ్ల మాధ్యమాన్ని బోధిస్తూ మీకు అండగా నిలబడుతున్నారన్నారు. విద్యాపరంగాను, సాంకేతిక పరంగాను ప్రతి విద్యార్థిని మెరుగుపరస్తున్నారన్నారు. నాడు-నేడు పథకంలో పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి మారుస్తున్నారన్నారు. నగరి మండలం ముడిపల్లి రామాపురంకు చెందిన చంద్రసాయి కృష్ణ ఆస్ట్రేలియాకు వెళ్లి చదువుకోవాలన్న తన లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి విదేశీ విద్యా దీవెన పథకంలోరూ.55 లక్షల రూపాయలు ప్రభుత్వం అందించిందన్నారు. ఏ స్థాయికి మీరు చదవాలనుకున్నా చదివించడానికి మీ మామ జగనన్న ఉన్నారన్నారు. లక్ష్యాన్ని ఎంచుకుని దాని వైపు దూసుకుపోవాలన్నారు. మీరు మంచి మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు సాధించడమే జగనన్నకు ఇచ్చే కానుకన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఎంఈవోలు శ్రీదేవి, నమఃశివాయం, జడ్పీటీసీ సభ్యులు గాంధీ, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, ఆర్‌బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మనం పాలకులం కాదు.. సేవకులం



వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో వివేక్ వెంకటస్వామి, వినోద్ తదితరులు

## ఎంత సంపాదించామన్నది కాదు.. సమాజానికి ఏం పంచామన్నదే ముఖ్యం: సిఎం రేవంత్‌రెడ్డి

## వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 22, ప్రభాతవార్త:** మనం పాలకులం కాదని, ప్రజా సేవకులమని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులమైన మనపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జి.వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో గ్రాడ్యుయేషన్‌డే, పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్‌రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్ధిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, రాజ్‌ఠాకూర్ లతో కలిసి కాకా విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళుల ర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో, తెలంగాణ ఉద్యమంలో సైతం కాకా కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. దేశానికి గాంధీ కుటుంబం వంటిదే తెలంగాణకు కాకా కుటుంబమని, ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయం సైతం కాకా పేరు మీదనే ఉందని అన్నారు. ధనార్జనే లక్ష్యంగా కార్పోరేటర్ సంస్థలు పనిచేస్తున్న ఈ తరుణంలో సరోజ వివేక్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం అభినందనీయమని కొనియాడారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆశీర్వాదం, 30 లక్షల మంది నిరుద్యోగ యువకుల పోరాటమే ఈరోజు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చాయని అన్నారు. ఎంతో మంది అనుభవజ్ఞులు ఉన్నా తనకు సోనియాగాంధీ అవకాశం ఇచ్చారని, కఠోరదీక్షతో మా మంత్రులు, ఎమ్మెల్యేలు అందరం తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా రోజుకు 18 గంటలు కష్టపడాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, సమాజానికి ఏం పంచామనేది ముఖ్యమని అన్నారు. డబ్బులుంటేనే రాజకీయాలలో రాణిస్తామనే అపోహాలను వీడి, ప్రజల మధ్యకు వెళ్లాలని, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, నీల ఉండాలని ఆలోచించిన మహనీయుడు కాకా వెంకట స్వామి అని కొనియాడారు. విద్యతోనే సమగ్రాభివృద్ధి జరుగుతుందనే ఆలోచనతో పేద విద్యార్థుల కోసం విద్యా సంస్థలు స్థాపించారని గుర్తుచేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన విద్యా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తామని, విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సరోజ వివేక్, మాజీ మంత్రి శంకర్‌రావు, ఎమ్మెల్యేలు విజయరమణారావు, వంశీకృష్ణ, నాగరాజు, గాయని విమలక్క, కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మంత్రి ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖా మంత్రి ఉష శ్రీచరణ్ వ్యాఖ్యాలను నిరసిస్తూ అంగన్‌వాడీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ఆందోళన నిర్వహించారు.అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు చీరల కోసం రూ.16 కోట్లు ఇచ్చామని, స్మార్ట్‌ఫోన్లకు రూ.85 కోట్లు వెచ్చించామని మంత్రి ఉష శ్రీచరణ్ మీడియాకు తెలిపారు.రీచార్జ్‌ల కోసం రూ.12 కోట్లు ఖర్చు చేసామని మంత్రి ఉషశ్రీచరణ్ వ్యాఖ్యానించారు.మచిలీపట్టణం- విజయవాడ జాతీయ రహదారిని అంగన్‌వాడీలు నిర్బంధించారు.మచిలీపట్టణం మూడు స్తంభాల సెంటర్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఈ క్రమంలో పోలీసులు ,అంగన్‌వాడీ కార్యకర్తల మధ్య వాగా ్వదం,తోపులాట చోటు చేసుకుంది. ఆందోళన చేస్తున్న అంగన్ వాడీ కార్యకర్తలు,సీఐటీయూ నేతలను పోలీసులు అరెస్ట్‌చేసారు.విశాఖలోని జీవీఎంసీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు.అనంతపురంలో మానవహారంగా ఏర్పడి రోడ్డుపై బైఠాయించారు.విజయవాడ ధర్నా చౌక్ వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు.హెల్పర్లు ఆందోళన చేసారు.గుంటూరులో అంగన్‌వాడీ, హెల్పర్లు మహాధర్నా చేసారు.

# నకిలీ కరెన్సీను సరఫరా చేస్తున్న ముగ్గురి అరెస్టు

## రూ. 60 లక్షల నకిలీ కరెన్సీ, కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ కరెన్సీ

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్) డిసెంబరు 22, ప్రభాతవార్త:** నకిలీ కరెన్సీని సరఫరా చేస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ వాయుపురిలోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. అదిలాబాద్ జిల్లా భుక్తాపూర్ ఉట్నూరుకు చెందిన మహ్మద్ బహోద్దీన్ అలియస్ జావెద్ (53) గతంలో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి బహిష్కరణకు గురయ్యాడు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారానికి చెందిన జంపని ఆడ్రూసన్ (37)పై పలు కేసులు ఉన్నట్టు తెలిపారు. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం బుత్తాపూర్‌కు చెందిన మగ్గిడి కిషన్(27), ఎయిర్‌పోర్టులో టాక్సీ స్టాండ్ లో స్నేహితులు. కాగా, మహ్మద్ బహోద్దీన్ రియల్‌ఎస్టేట్ బ్రోకర్‌గా పని చేసేవాడు. వారికి సాల్‌మాన్ అనే వ్యక్తితో పరిచయం కాగా అతడు వారికి నకిలీనోట్ల తయారీ విధానాన్ని తెలిపాడు. తర్వాత ఆండ్రూసన్‌తో కూడా పరిచయం చేయించాడు. 1:3తో నకిలీ నోట్లను ఇస్తే దానికి మూడింతలు ఒరిజినల్ నోట్లు ఇస్తామని పలువురికి తెలిపి నకిలీ నోట్లను సరఫరా చేసేవారు. ఈ నెల 21న నగరానికి మహ్మద్ బహోద్దీన్, మగ్గిడి కిషన్ వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట

పాచిపెంట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పెద్దపీట వేశారని కొటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు అన్నారు. మండలంలో కొటికిపెంట పంచాయతీలో గల కొత్తవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాదీవెన కింద విద్యార్థులకు ట్యాబ్‌లు సర్పంచ్ అప్పలనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యాభివృద్ధికి ఏ రాష్ట్రంలోని చేయని విధంగా విద్యార్థులకు విద్యాభివృద్ధిలో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పోటీపడే విధంగా సాంకేతికంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థులకు ట్యాబ్ అందజేశారని ఆయన అన్నారు. ఒకటో తరగతి నుంచి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు అనేక పేర్లతో వారి అభివృద్ధికి వివిధ రూపాల్లో ప్రభుత్వ సహయ సహకరాలు అందిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థి జగన్మోహన్‌రెడ్డి చేసిన సహాయాన్ని మరచిపోకుండా ఆయన రుణం తీర్చుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా 10వ తరగతి, తొమ్మిదో తరగతులకు ప్రత్యేక అధికారిగా నియమితులైన మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు ఈ కారన్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు అధిక శాతంలో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా పాఠశాలలకు సహయ సహకారాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో తాగునీరు బోరు ఏర్పాటు

భోగాపురం (డెంకాడ), డిసెంబర్ 22, ప్రభాతవార్త



డెంకాడ మండలంలో అమకాం గ్రామంలో అధికంగా నీటి సమస్య అలాగే ఆ గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి గుడి దగ్గర నీటి వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామ ప్రజలు ప్రస్తుత ప్రభుత్వ పాలకులు నాయకులు సంప్రదించి వారి కష్టం తెలియజేయగా, వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు నెల్లిమర్ల జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి వారి కష్టాన్ని తెలియజేశారు. విషయం విన్న లోకం మాదవి మానవతా దృక్పదంతో స్పందించి ప్రజలు తాగునీరు లేకుండా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో తన సొంత నిధులతో తాగునీరుబోరు వేఇంచడం జరిగింది.ఈ బోరువల్ల చట్టు పక్కల ప్రజలు నీటి కొరత లేకుండా ఉంటుందని ప్రజలు తెలియజేయడం జరగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మిలక్ష్మిరాజ్, సీనియర్ నాయకులు తోట్టడి సూర్యప్రకాష్, గుడివాడ జమ్మిరాజు, గుడివాడ శేఖర్, కోరాడ అప్పారావు, అట్టాడ ప్రమీల, కోనశివ, పంద్రంకి మహేష్, పిల్లా నాని, అమకాం గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

శృంగవరపుకోట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



భారతదేశానికి వన్నె తెచ్చిన గణిత మేధావి శ్రీశ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని భవానీనగర్ డీవీఎల్ స్కూల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా విద్యార్థులతో నృత్య నాటికలు, క్విజ్ వంటి వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులకు గణితం అవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి కేవలం తన కృషి, పట్టుదల, ప్రతిభతో మన దేశానికి వన్నె తెచ్చిన శ్రీనివాసరామానుజాన్ని అందరం ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలి : సిఐ వెంకటరావు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త



విజయనగరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న శనపల అజయ్‌కుమార్ ఇటీవల ఎస్ఎల్‌పిఆర్‌బి విడుదల చేసిన ఎస్.ఐ నియామకాల్లో జోన్-1 సివిల్ ఎస్.ఐ ఓపెన్ కేటగిరిలో ఎంపిక కావడం వన్‌టౌన్ పోలీస్టేషన్‌కే అరుదైన గౌరవం దక్కిందని వన్‌టౌన్ సి.ఐ బి.వెంకటరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖలో సివిల్ ఎస్.ఐగా ఎంపికైన శనపల అజయ్ చేసిన కృషి, సాధన ఫలితం లభించిందన్నారు. సాధించిన ఫలితంతో సంతృప్తి చెందకుండా మరింత ఉన్నతస్థాయికి చేరుకునే విధంగా ప్రయత్నం సాగించాలన్నారు. అనంతరం అజయ్‌ను సిఐ బి.వెంకటరావు, ఎస్.ఐలు అభినందించి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అజయ్ ఎంవిజిఆర్ కళాశాలలో బీటెక్ చదవి, 2015లో కానిస్టేబుల్‌గా ఎంపికై 2019 నుంచి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్నారన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి డిపార్ట్‌మెంటుకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సిఐ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐలు బాస్కరరావు, అశోక్‌కుమార్, నరేష్, తారకేశ్వరరావు, రామగణేస్, గోపాల్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్లు రాజ్యాంగ శక్తులుగా తయారయ్యారు...

## పంచాయితీ రాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంత ముఖ్యమో గ్రామాల్లో సర్పంచ్‌లు అంత ముఖ్యమని పంచాయతీరాజ్ చాంబర్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాబురాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. అలాంటి సర్పంచ్‌లు ప్రజలకు గుక్కెడు మంచినీళ్ళు ఇవ్వలేక అష్టకష్టం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ముఖ్యమంత్రి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు, 15 ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటే సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాల్లా ఉన్నారే తప్ప కనీసం వీధిలైట్లు వేసుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఇదే దుస్థితి కొనసాగుతుందన్నారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన తెలియజేసి ఆరోపణలు చేసిన కనీసం ఈ ప్రభుత్వం ఖండన కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల మంది వైసిపి సర్పంచ్‌లే ఉన్నారని, పాము తన పిల్లలను తానే తింటుందన్న చందంగా ఉంది ఈ సీఎం పరిస్థితి. సర్పంచ్‌ల అధికారాలను సీఎం దొంగలించి వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 1 నుంచి పంచాయతీరాజ్ చాంబర్, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం కలిసి రెండో విడత ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. వార్డు మెంబర్లు చేయాల్సిన పని వాలంటీర్లు, గృహ సారథులు చేస్తున్నారని ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచ్, వార్డుమెంబర్లు కూడా ఏం చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సర్పంచ్‌లకు అందజేసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు దన్నాన రాజారావు, కర్రోతు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు... జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి కనువిప్పు కలిగేలా యువగళం నవశకం విజయోత్సవ సభ విజయవంతం కావడంతో వైసిపి నేతల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం ముగింపు సభ జగన్ పాలనుక చరమగీతం పాడుతుందన్నారు. టీడీపీ, జనసేన కూటమికి అధికారం ఇచ్చేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. వైసిపి పాలనపై ప్రజల్లోతిరుగుబాటు మొదలైందని చెప్పడానికి పోలిపల్లి సభే సాక్ష్యమన్నారు. టీడీపీ, జనసేన పొత్తు ప్రకటన నుంచి వైసిపి నేతలకు నిద్రలేకుండా పోయిందన్నారు. యువగళం సభలో నేతలు మాట్లాడిన అంశాలను వైకాపా ప్రజాప్రతినిధులు తెలుసుకోవాలన్నారు. అవగాహన లేకుండా ఏదిబడితే అది మాట్లాడొద్దన్నారు. ప్రజలు కట్టిన పన్నుల సొమ్ముతో విజయనగరం పట్టణంలో సుందరీకరణ పేరుతో జిమ్ముక్కులు చేరస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల గ్రామాల్లోని అభివృద్ధి పనులపై ఎందుకు మాట్లాడలేదన్నారు. విజయనగరం అభివృద్ధికి వైకాపా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తీసుకొచ్చారని ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. విజయనగరం పట్టణ పరిధిలో వైఎస్సార్ నగరలో కనీసం మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. సుమారు 2,500 నివాస గృహాలను కలిగి ఉన్న వైఎస్సార్ నగర్‌లో కాలువలు, రోడ్లునిర్మించపోవడం సిగ్గు చేటన్నారు. జగన్మోహన్‌రెడ్డిజన్మదినం సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఫ్లెక్సీలను ప్రదర్శించాలని ఆదేశాలు ఇవ్వడం సిగ్గు చేటన్నారు.

# బీంపురం వంతెనతో గిరిజన కల నెరవేరింది...

## ప్రారంభించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



దశాబ్దకాలం నుంచి గిరిజనులు ఎదురుచూస్తున్న బీంపురం వంతెన పనులు పూర్తయి శుక్రవారం ప్రారంభించడంతో గిరిజనల్లో ఆనందం అంతుపట్టడం లేదు. వారి కళ నెరవేరింది. గిరిజన ప్రాంత అభివృద్ధి తన ధ్యేయంగా పని చేస్తున్న కురుపాం నియోజవర్గ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి బీంపురం వంతెనను 80 లక్షలల రూపాయల నిధులు మంజూరు చేయించి ప్రారంభించారు. మన్యం జిల్లాలో నీలకంఠాపురం నుంచి ఒబ్బంగి, సీతంపేట వరకు రహదారి సౌకర్యం కలిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి వైఎస్సార్ ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు. ఈ వంతెన నిర్మాణం వల్ల ఎన్నో గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కలిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, మండల పార్టీ కన్వీనర్ గౌరీశంకరరావు, మాజీ జడ్పీటీసీ వైఎస్సార్‌సిపి జిల్లా వాణిజ్యశాఖ అధ్యక్షులు మాజీ ఎంపిపి ఇందిరాకుమారి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావు పలువురు ఎంపిటిసిలు సర్పంచ్‌లు పాల్గొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని బీజేపీ ధర్నా

పార్వతీపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని బిజెపి ఆధ్వర్యంలో ప్రజలు స్థానిక కరెంటు ఆఫీస్ వద్ద దర్నా నిర్వహించారు. శుక్రవారం బిజెపి జిల్లా అద్యక్షుడు డి.శ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్ సొండి సంజీవి మాస్టార్ ఆధ్వర్యంలో పెంచిన కరెంటు చార్జీలపై నిరసన దర్నా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు అధిక ధరలతో బెంబేలెత్తిపోతుంటే, అటు నిత్యావసర ధరలు పెరిగి ఇటు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరవడం అన్నది బావ్యం కాదన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు అధికంగా ఉన్నాయన్నార. విద్యుత్ చార్జీలపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ప్రజలు, కార్యకర్తలు అందరూ కలిసి కరెంటు ఆఫీసు ముందు దర్నా చేసి పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గణుచాలని వినతి పత్రాన్ని అధికారులకు అందించారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

దత్తిరాజేరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని మరడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదమానాపురం హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులను బైజూస్ ట్యాబ్‌ను, ఎంపిపి సింహాద్రి అప్పలనాయుడు, జడ్పీటీసీ రాజేశ్వరి చేతుల మీదుగా ట్యాబ్‌లను హైస్కూల్లో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మెరుగైన విద్యనందించడం కోసం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్ కోసం కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాల తయారు చేసి ప్రపంచ దేశాలతో మన పిల్లల చదువుల్లో పోటీ పడాలని ఆలోచనతో డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ గ్లోబల్ సిటిజనుగా తయారు చేయాలన్నదే ఆయన ఆశయం అన్నారు. విద్యార్థులు బాగా చదివి జగన్ మామయ్యకు ఆయన ఆశయం నెరవేరుస్తామని తెలిపారు. వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, సర్పంచ్ పోతల రామలక్ష్మి, వైసిసి నాయకులు శంకరరావు కృష్ణ, స్కూల్ చైర్మన్ శ్రీదేవి, హెచ్.ఎం బంగార్రాజు, ఉపాధ్యాయులు, రామారావు కాశినాయుడు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత చదువులే ప్రభుత్వ లక్ష్యం...

గరివిడి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



విద్యార్థుల ఉన్నత చదువులే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని గరివిడి పట్టణ వైకాపా నాయకులు అన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని వారు పేర్కొన్నారు. గరివిడి పట్టణ పరిధిలో గల కొండపాలెం, గరివిడి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.ప్రమీల కుమారి, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, కొండపాలెం వైకాపా నాయకులు బొంపల్లి వెంకటరావు, డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతరావులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తుందన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య నందించేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

కొత్తవలస, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పి జిందాల్ భారతి విద్యా మందిర్ స్కూల్‌లో జరిగినట్లు జనవిజ్ఞాన వేదిక కొత్తవలస మండల కన్వీనర్ ఎల్.సత్యారావు తెలిపారు. అమరావతి స్కూల్ దేవాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం వియ్యంపేట, జడ్పీ హైస్కూల్ వియ్యంపేట, కేజీబివి బాలికల స్కూల్ కొత్తవలస, జడ్పీహైస్కూల్ కంటకాపల్లి, ఓపి జిందాల్ స్కూల్ జిందాల్ నగర్ టాలెంట్ టెస్ట్‌కి హాజరయ్యారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థులు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌కి ఎంపికయ్యారు. జిందాల్ ప్రిన్సిపాల్ చక్రవర్తి, సైన్స్ టీచర్ వినోద్, ఉపాధ్యాయులు చేతులు మీదుగా జిల్లాస్థాయికి ఎంపికైనా విద్యార్థులుకి సర్టిఫికేట్స్ బహుమతులు అందజేసి అబినందనలు తెలిపారు.

# ఎస్.కోట నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు

కొత్తవలస, డిసెంబర్ 22, ప్రభాతవార్త



జిల్లాలో యువగళం ముగింపు సభను విజయవంతం చేసిన ఎస్.కోట నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరికీ పేరు పేరున గొంప కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో జరిగిన యువగళం ముగింపు సమావేశానికి ఎస్.కోట నియోజవర్గాం నుంచి కార్యకర్తలు అభిమానులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అధిక సంఖ్యలో వచ్చిన మహిళా కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపినట్లు విలేకర్లకు శుక్రవారం ఆయన తెలిపారు. రానున్న అసెంబీ ఎన్నికల్లో టీడీపి విజయబేరి మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా స్థాయి నాయకులు పాల్గొని ప్రసగించడంతో యువతకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టీడీపీదే గెలుపన్నారు.

# ప్రతిపక్షాల ఎంపీల సస్పెన్షన్‌పై ఇండియా కూటమి రాస్తారోకో

విజయనగరం అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పార్లమెంటు ఉభయ సభలో 141 మంది ప్రతిపక్ష ఎంపిల సస్పెన్షన్‌పై ఇండియా కూటమి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పారీన్ట అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం మరుగునపడ్డాదని, బిజెపి ప్రభుత్వం రామరాజ్యం పేరు చెబుతూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని అన్నార. పార్లమెంటు బిజెపి ఎంపీ ప్రోత్సహంతో ఇద్దరు యువకులు స్మోక్ కలర్ ఘటనకు పూనుకున్నారని ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్‌షా ప్రకటన చేయాలని ప్రతిపక్ష ఎంపిలు ప్రశ్నిస్తున్న పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రతిపక్ష ఎంపిలు నిరసన తెలియజేస్తుంటే నరేంద్ర మోడీ కక్షసాధింపులకు పాల్పడుతున్నారన్నారు. ప్రతిపక్ష ఎంపిలను 141 మందిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ఇంతమంది ఎంపిలు ఎన్నడూ సస్పెండ్ కాలేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంఅమలుపై బిజెపికి చిత్తశుద్ధి లేదని దీనిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డోల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి జమ్ము ఆదినారాయణ, నగరపారీన్ట అధ్యక్షుడు సుంకర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years

# 210 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

గజపతినగరం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



లైన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ఆవరణలో శుక్రవారం గజపతినగరం లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 210 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర బి.ఎస్.ఆర్.మూర్తి, డాక్టర్ నాగనరేంద్ర జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరంలో ఎల్వి ప్రసాద్ ఆసుపత్రిలో టెక్నీషియన్ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లైన్స్‌హైస్కూల్ చెందిన 210 మంది విద్యార్థులకు పరీక్షలు అనంతరం 18 మంది విద్యార్థులను స్థానిక శ్రీనివాస నర్సింగ్‌హోంకి రిఫర్ చేశారు. ముందుగా ఈ శిబిరాన్ని ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజపతినగరం లైన్స్‌క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిస్వార్థంగా చేపడుతుందన్నారు. అలాగే ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యుడు లయన్స్ పి.టిక ఉమార్, పి.డి.లయన్ బెల్లాన లక్ష్మీనరేష్, లయన్ డాక్టర్ డాక్టర్ రెడ్డి పావని, లయన్స్ బెల్లాన త్రినాద్, లయన్ కరణం ఆదినారాయణ, గేదెల జగదీష్, టి.ఈ ఎస్కే బంగార్రాజు, లంక చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

బాడంగి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



బాడంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ డిపార్ట్‌మెంటు ఆధ్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రామానజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక జడ్పీటీసీ పెద్దింటి రామారావు హాజరై శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్టులను పరిశీలించిన విద్యార్థులను అభినందించారు. మన జీవితంలో గణితం చాలా ప్రదానమైనదని ప్రతి ఒక్క విద్యార్థి గణితంపై ఆసక్తి పెంచుకుని ముందుడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ గణిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డి వివరాలు తాజా పరచాలి

పార్వతీపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పీఎం జగన్ మాస్ ప్రదాన మంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభిమాన్) కింద పివిటిజిలకు వివిధ పథకాల మంజూరు వివరాలను తాజా పరచాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. సీఎం జగన్మోహన్‌పై సంబందిత అధికారులతో ఐటిడిఏ కార్యాలయంలో శుక్రవారం ప్రాజెక్టు అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి (ప్రదానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ వమాఅభిమాన్) కింద పివిటిజిలకు శతశాతం గృహాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. సీఎం జన్‌మాస్ కార్యక్రమంపై ఎంపిడిఒల వద్ద వివరాలు ఉన్నాయని వాటిని సంబందిత అధికారులు అందరూ వెంటనే పరిశీలించి అవసరమగు చేర్పులు, మార్పులు చేయాలని ఆయన అన్నారు. ఆయా పథకాలకు సంబందించిన సమాచారాన్ని శాఖాధికారులు ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు టిపిఎంయు ఎపిడి వై.సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా సాధారణ సమావేశం

గరుగుబిల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ఆయాశాఖల అధికారులు సభ్యులు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అధ్యక్షడు ఉరిటి రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషతన వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీనాయుడులు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మండలపరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు మాట్లాడుతూ సభ్యులు తెలియజేసిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇటీవల జరిగిన రీ సర్వేలో జరిగిన లోపాలను రెవెన్యూ అధికారులు సరిదిద్దాల్సి ఉందని ఎంపిపి రామారావు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పలు చోట్ల పంట పొలాలకు వెళ్ళి రహదారులు అక్రమణలకు గురైనప్పటికీ రీ సర్వేలో వాటిని సరిచేయకుండా ఇప్పుడు ఉనన మేరకు సర్వే రాళ్ళు ఏరాష్టఉ చేశరని ఇది ఎంతవరకు సమంజసమని రెవెన్యూ అధికారులను ఎంపిపి రామారావు ప్రశ్నించారు. ఈ విషయంపై మండల డిప్యూటీ తహశీల్దార్ వల్లూరి సత్యలక్ష్మికుమార్ మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని సమాధానమిచ్చారు. వైఎస్సార్ క్రాంతి పదం ద్వారా మహిళా సంఘాలకు స్త్రీనిధి, బ్యాంకు లింకేజి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివ/ద్ధి అదికారి గిరడపల్లి పైడితల్లి, గరుగుబిల్లి, రావివలస, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కె.సాగర్‌వర్మ, డాక్టరనఅర్జునరావు, మండల విద్యుత్‌శాఖ ఏఈ బొంతాడ శంకరరావు, జెఈలుగోపి గౌరీశంకరరావు, పెద్దింటి ప్రమీల, రాజేష్, పల్ల శ్రావణి, ఉపాధిహామీ పథకం ఏపీవో మండల గౌరీనాద్, తదితరులు పాల్గొన్నారు.

# అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గరివిడి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన పి.ప్రేమ్‌కుమార్ క్రిసన మ్‌స ప్రాధాన్యత, ప్రాముఖ్యతను వివరించార. ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరన వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఆండల్ లైట్ సర్వీసర్ నిర్వహించి, కేక్‌కట్ చేసి ఆనందం పంచుకున్నారు. అనంతరం పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు.

# జగన్ ప్రభుత్వం దళితులపై అమానుషంగా దాడి

## బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షులు గుడిసె దేవానంద్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులపై దాడులు, తప్పుడు కేసులు పెరిగాయని బిజెపి రాష్ట్ర ఎస్.సిమోర్చ అధ్యక్షుడు గుడిసె దేవానంద్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్.సిలకు సంబంధించిన 26 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంటే వాటిని పక్కదారికి మళ్లిస్తున్నారని విమర్శించారు. దళితుల కోసం నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎస్.సి రిజర్వేషన్ పోరాటానికి బిజెపి పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. అంతేకాక రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతన్నా ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందే తప్ప కేసులు నమోదు చేసే దాఖలాలు లేవని ఆరోపించారు. హత్యలు, దోపిడీలు అత్యాచారాలు ఈ రాష్ట్రంలో ఎక్కువయ్యాయన్నారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళితులపై పెరుగుతున్న అఘాయిత్యాలను దాడులను నివారించేందుకు జనవరి 5 జరగబోయే ఎస్.సి మోర్చ మహాసభ ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఉత్తరాఘంధ్ర నుంచి భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బెజిపి అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు, ప్రదాన కార్యదర్శి బొబ్బిలి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి వర్మరాజు, కుసుమంచి సుబ్బారావు, దుక్కా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మరో అరుదైన రికార్డు!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టాయిలో ఇమేజ్ సొంతం చేసుకున్నారు.. హాలీవుడ్ దిగ్గజాల మెప్పును కూడ అందుకున్నారు. అంతేకాదు ఆస్కార్ కమిటీలో స్థానం సంపా దించిన నటుడిగా పేరొందారు. ఇంటర్నేషనల్ మ్యాగజైన్స్‌లో కూడ ఆయ న కన్పించారు.. తెలుగు సినిమాకు ఆస్కార్ రావటంలోనూ కీలకంగా నిలి చారు. ఈనేపథ్యంలో తాజాగా మరో ఘనత సాధించారు.. ప్రఖ్యాత ఏషియన్ వీక్లీ మ్యాగజైన్ ఈస్టర్న్ఐ 2023 పేరిట ప్రకటించిన టాప్ 50 ఏషియన్ స్టార్లలో ఎన్టీఆర్ స్థానం దక్కించుకున్నారు. ఈ జాబితాలో యంగ్ టైగర్‌కు 26వ స్థానం దక్కింది. ఏషియన్ వీక్లీ న్యూస్ మ్యాగజైన్ బ్రిటల్‌లో పాపులారిటీ కలిగి ఉంది... టాలీవుడ్ నుంచి ఈ ఘనత సాధించిన ఏకైక తెలుగు నటుడిగా, భారతీయుడుగా ఎన్టీఆర్ రికార్డు సృష్టించారు.

# తొలిరోజే మైండ్ బ్లాక్

షారూఖ్‌ఖాన్ ఈ ఏడాది కంబ్యాక్ ఇచ్చారు.. దాదాపు అయిదేళ్ల అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన ఈ ఏడాది పఠాన్, జవాన్ సినిమాలతో బాక్సా ఫీసుని షేక్ చేశారు. పఠాన్ వెయ్యికోట్ల కలెక్ట్ చేస్తే జవాన్‌న అంతకుమించి 1150 కోట్ల వసూళ్ల రాబట్టి ఇండియన్ బాక్సాఫీసు హిస్టరీలోనే ఒకే



ఏడాది రెండు వెయ్యి కోట్ల కలెక్షన్స్ అందుకున్న హీరోగా క్రేజ్‌ను సంతరించుకున్నారు. కాగా గురు వారం ప్రేక్షకులు ముందుకు వచ్చిన డంకీ మూవీ కొన్నిచోట్ల నెగిటివ్ టాక్‌ని మరికొన్ని చోట్ల డివైడ్ టాక్‌ను సొంతం చేసుకుంది... ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో రిలీజ్ అయిన డంకీ మూవీ తొలిరోజున రూ.30 కోట్ల కలెక్షన్లు ఉంటుందని ట్రేడ్ వర్గాల సమాచారం..

# 'ప్రేమకు జై' టీజర్ లాంచ్

ఈశ్వర పరమేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అనసూర్య నిర్మించినచిత్రం ప్రేమకు జై... గ్రామీణ నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నూతన నటీనటులతో శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. యంగ్ టాలెంటెడ్ అనిల్ బురగాని, ఆర్ జ్వలిత హీరో హీరో యిన్లుగా, ప్రతినాయకుడిగా దుబ్బాక భాస్కర్ నటించారు. పోస్ట్‌ప్రొడక్షన్ పూర్తిచేసుకున్న ఈ



చిత్రంనూతన సంవత్సరంలో విడుదల కానుంది.. తాజాగా ప్రఖ్యాత లిరిక్ రైటర్ శివశక్తి దత్త చేతులమీదుగా పోస్టర్, టీజర్‌ను రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు..యంగ్ టాలెంట్ బాగా చేశారన్నారు. నూతన నటీనటులు చాలా అద్భుతంగా నటించారని, డైరెక్షన్ చాలాబాగుందని అన్నారు. టీ జర్ చాలా బాగుందన్నారు. చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అనితెలిపారు. ఈచిత్రం లో అవకాశం ఇచ్చిన దర్శక,నిర్మాతలకు హీరోయిన్లు తమ కృతజ్ఞతలుతెలిపారు.

# స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ లాక్

ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో విడుదలైన తాజా చిత్రం సలార్ సీజ్ ఫైర్.. ఇండియాస్ బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చి సాలిడ్ టాక్ అందు కుంది.. ఈచిత్రం పోస్ట్ థియేట్రికల్ రిలీజ్ ఓటిటికి సంబంధించిన డిటెయిల్స్ ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది అయితే ఈసినిమా ఓటిటి హక్కులను దిగ్గజ స్ట్రీమింగ్‌సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం



చేసుకుందని తెలిసింది. దీంతో సలార్ థియేటర్ల తర్వాత ఇందులో వీక్షించే అవకాశం వచ్చింది.. రవి బస్కర్ సంగీతం అందించిన ఈచిత్రాన్ని హోంబలే ఫిల్మ్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సంగతి విదితమే.

# 'సైంధవ్' ముచ్చట్లు...



విక్టరీ వెంకటేష్ హీరరోగా యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా పాన్‌ఇండియన్ యాక్షన్ థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ సైంధవ్... ఈచిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై బోయినపల్లి వెంకట్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్ టీజర్, రెండు పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి... మూవీ నుంచి థియేట్రికల్ ట్రైలర్ ను జనవరి మొదటివారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని టాక్. నవాజుద్దీ సిద్ధిఖీ ఇందులో విలన్‌గా కన్పించను న్నారు.. సైంధవ్ మూవీ అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జనవరి 13న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




స్టార్ హీరోయిన్లలోమంచి ఇమేజ్ తెచ్చుకున్నభామ తాప్సీ పన్ను.. ఈ పంజాబీ బ్యూటీ తెలుగులో ఝుమ్మంది నాదం చిత్రంలో నటించింది.. ఆపై గ్లామర్ క్వీన్‌గా స్టార్ హీరోలతో కలసి పలు చిత్రాల్లో మెప్పించింది.. బాలీవుడ్‌లో బేబీ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.. మొదటి సినిమా సక్సెస్‌తో వెనక్కి తిరిగి చూసుకోలేదు.. అదే సమయంలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడ చేసింది.. ఇక డంకీ చిత్రంలో ఏకంగా షారూక్ సరసన నటించి బాలీవుడ్‌లోట్రేడ్

## స్కూల్ డేస్‌లోనే ప్రేమ కష్టాలు..



మార్క్‌ను క్రియేట్ చేసింది.. కాగా డంకీ ప్రమోషన్లలో ఆమె తన జీవితంలో జరిగిన ఆసక్తికర విషయాలను వెల్లడించింది.. తాను స్కూల్‌డేస్ లో తొమ్మిదో తరగతిలో ఉన్నపుడు తనకంటే సీనియర్‌ను ప్రేమించానని తెలిపింది.. మొదట్లో అతను కూడ నాపై ఇష్టం చూపించేవాడని, తర్వాత చదువు డిస్టర్బ్ అవుతుందని దూరం పెట్టాడని తెలిపింది. అంతటితో ఆగకుండా బాగా చదవుకోమని నాకు సలహా ఇచ్చాడని చెప్పుకొచ్చింది.. అలా ఫస్ట్‌లవ్‌లో ఫెయిల్ అయ్యాక ఆ బాధ నుంచి బయటకు రావటానికి చాలా సమయం పట్టిందని తాప్సీ పేర్కొంది. ఈ ముద్దుగుమ్మచెప్పిన సంగతులు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

# 'ఆస్కార్' రేస్ నుంచి అవుట్!

తాజాగా '2018' మూవీ అందరినీ ఎంతో ఆకట్టుకుని గ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా నిలిచింది. ఈచిత్రం మేనెలలో రిలీజ్ అయిన సంగతి విదితమే.. ప్రేక్షకులను ఆకట్టుకోవటమే కాకుండా బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్ల కూడ రాబట్టుకుంది..అంతేకాదు పలు జాతీయ అవార్డులను కూడ సొంతం చేసుకుంది.. ఈచిత్రం 96వ అకాడమీ అవార్డుల కోసం పంపిన విషయం తెలిసిందే.. బెస్ట్‌ఫిల్మ్



కేటగిరీలో ఈసినిమా షార్ట్‌లిస్ట్ కాలేదు.. 2018 అంతర్జాతీయ ఫీచర్‌ఫిల్మ్ కేటగిరీలోచోటు దక్కించు కోలేక అభిమానులను ఒకింత నిరుత్సాహపరిచింది.. ఈ థ్రిల్లర్ మూవీలో లాల్, నరేన్, అపర్ణ బాలమురళి,కళాయిరసన్, అజు వర్గీస్ తదితరులు నటించారు. ఈచిత్రానికి జేడ్ ఆంథనీ జోసఫ్ దర్శకత్వం వహించారు.. వేణు కున్నప్పిల్లి,సికె పద్మకుమార్, అంటో జోసఫ్ నిర్మించారు.

# అది నా అదృష్టం...

బాలీవుడ్ స్టార్‌భామ రాణీముఖర్జీ గురించి పరిచయం చేయాల్సిన అక్కర్లేదు.. సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడ ఈ సీనియర్ నటి దూసుకుపోతుంది.. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తుంది. ఎక్కువగా లేడీ ఓరియెంటెడ్ కథల్లోనూ కన్పిస్తోంది... అపుడప్పుడు ఆమె అనుభవం తాజా పరిస్థితుల్ని ఉద్దేశించి హీరోయన్లకు కొన్ని విలువైన సలహాలు ఇస్తోంది.. కాగా ఆమె కెరీర్ భారీ విజయంసాధించిన 'బ్లాక్' మూవీ గురించి గుర్తుచేస్తోంది.. ఈసినిమా ఆమె కెరీర్‌లో ఓ



మైలురాయిగా నిలిచింది.. అందులో నటనకు ప్రశంసలు దక్కాయి...సంజయ్‌లీలా భన్సాలీ డైరెక్షన్‌లో తెరకెక్కిన మూవీలో నాటి సంగతులు గుర్తుచేసుకుంది..బ్లాక్‌లో అమితాబ్ సార్‌తో తెరను పంచుకోవటం నా అదృష్టం అని పేర్కొంది.. ఆ సినిమా నన్ను ఓ మంచి నటిగానే కాదు.. ఒక దృఢమైన వ్యక్తిగా మలిచిందని, షూటింగ్ సమయంలోఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానని పేర్కొంది.

# ఆకృతి ఆధ్వర్యంలో 24న కృష్ణవేణి శతవసంతం మహోత్సవం

కృష్ణవేణి అపురూపమైన అందమైన నటి, గాయని, నిర్మాత, స్టూడియో అధినేత్రిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తింబడ్డారు.. నటిగా, గాయనిగా, పలు బాధ్యలు చేపట్టిన ఆమె ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు గర్వించే సినీ విధుషీమణి అని ప్రముఖ నిర్మాత తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ కార్యదర్శి టి.ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం ఫిల్మ్‌నగర్‌లోని ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి అధ్యక్షుడు సుధాకర్, నిర్మాత అనురాధా దేవి,సీనియర్ పాత్రకేయుడు భగీరథతో కలిసి మీడియాతో మాట్లాడారు.. ఆకృతి ఆధ్వర్యంలో సాంస్కృతిక బంధు సారపల్లి



కొండలరావు సౌజన్యంతో డిసెంబర్ 24న నిర్వహించే కృష్ణవేణి శత వసంత మహోత్సవానికి సంబంధించిన ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు.. ఎన్టీఆర్ లాంటి మహానటుడికి మన దేశం మొదటి అవకాశంగా వేషం ఇచ్చారన్నారు.. అంతేకాదు మహానటుడు ఎన్టీఆర్ అన్నారు. ఏఎన్నార్‌తో కలసి మొదటిసారిగా పల్లెటూరి పిల్ల నిర్మించారని అన్నారు.ఎస్వీరంగారావు, సూర్యకాంతం, అంజలీ దేవితో పాటు సంగీత దర్శకుడు ఘంటసాలను మొదటిసారి పరిచయం చేసిన ఘనత కృష్ణవేణిదే అని అన్నారు. ఆకృతిసుధాకర్ మాట్లాడుతూ, ఈనెల 24న ప్రసాద్ లాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో ఆకృతి నిర్వహించే ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమారన్క, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరుకానున్నారని తెలిపారు. ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్‌తోపాటు సినీ ప్రమఖులు మురళీమోహన్, బ్రహ్మానందం, జయ సుధ, రోజారమణి, నగరిగారి ప్రీతమ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి బరిలో లేనట్టే?!



సౌత్ ఇండియా సూపర్‌స్టార్ రజనీకాంత్ ముఖ్యపాత్రలో నటించిన చిత్రం లాల్ సలాం.... ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో నటులు విష్ణు, విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాను మేకర్స్ సంక్రాంతి బరిలో లాక్ చేశారు. అయితే డేట్‌ను ఇంకా కన్ఫర్మ్‌చేయలేదు.. కానీ సంక్రాంతి రేస్‌కు ఫిక్స్‌చేశారు.. కానీ ఇపుడు ఈ బరిలో నుంచి లాల్ సలాం తప్పుకుందనే బజ్ విన్పిస్తోంది.. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. ఇప్పటికే సంక్రాంతి బరిలో చాలా సినిమాలు రాబోతున్నాయి. అన్ని సినిమాలకు కూడ టైట్ పరిస్థితి ఏర్పడిందనే టాక్స్ వస్తోంది..

# సుమన్‌చే 'విక్టర్' టైటిల్ లోగో లాంచ్

అమేజింగ్ గ్లోబల్ మూవీ మేకర్స్ పతాకంపై విక్టర్ ది నెక్స్ట్ గాడ్.. టైటిల్‌లోగో లాంచ్ ఈవెంట్‌ను ఫిల్మ్‌ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నటుడు సుమన్ విచ్చేసి మూవీ టైటిల్‌ను లాంచ్ చేశారు. దర్శకుడు ప్రీతమ్ మాట్లాడుతూ, ఇదొక మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ అని, ప్రపంచంలోనే మొటిస్థానంలో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఉందన్నారు..4కోట్ల బడ్జెట్‌తో ఈసినిమా రానుందని తెలిపారు. మరిన్ని వివరాలు




త్వరలో తెలియజేస్తామన్నారు. ప్రొడ్యూసర్ వడ్లపట్ల చౌదరి మాట్లాడుతూ, ప్రీతమ్‌ను తానే ఇంట్రడ్యూస్ చేశానని, సింగిల్ లైన్ స్టోరీ నచ్చి చాలా మంది రియల్టర్స్ సపోర్టుగా వచ్చి సినిమా చేయటం జరిగిందన్నారు.. ఈసినిమాతో ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంటాడని అన్నారు. కార్యక్రమంలో లయన్ వెంకట్‌మాట్లాడుతూ, ఎంతో సీనియర్ నటుడైనా ఇలా ప్రమోషన్స్‌లో పాల్గొనటం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. యంగ్‌స్టర్స్ ఇండస్ట్రీకి రావాల్సిన అవస రం ఉందన్నారు. కొత్తదనంతో కలిపిన మంచి సబ్జెక్టు ఉంటే డిఫనెట్‌గా ఆదరిస్తారని అన్నారు. కారక్రమంలో చిగోటి ప్రవీణ్,వేణుగోపాలాచారి, నటుడు సుమన్ తదితరులు యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు.




## విద్యతోనే భావి భవిష్యత్తు



కవిటి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

విద్యతోనే బావి భవిష్యత్తు అంటూ ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజుతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావులు పేర్కొన్నారు. ఈమేరకు గురువారంనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండలకేంద్రంతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావు స్వగృహం ప్రాంగణంలో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్‌కట్ చేసారు. ఈ సందర్భముగా సాయిరాజుతో పాటు నర్తు రామారావులు మాటా్ల్లడుతూ విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోట్లాదిరూపాయిలు వ్యయం చేస్తున్నారని అన్నారు. దనిక పేద అనే తారతమ్య లేకుండా అందరికీ ప్రయివేట్ విధ్యకు దీటుగా ప్రభుత్వ విధ్య అందస్తున్నారని అన్నారు. అందుకే ప్రతి విధ్యార్థికి భవిష్యత్తు తరాలకు అవసరమైన అందించాలనే ద్యేయంతో టాబ్‌లను అందించే కార్యక్రమము చేపట్టారని తెలుపుతూ విధ్యార్థులకు టాబ్‌లను అందించారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంఎల్ఎ నరేష్‌కుమార్ అగ్రవాలా, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, కవిటి ఎంపిపి కడియాల పద్మప్రకాష్, కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్, కవిటి పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు, ఎఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్ బాబురావు, నీలయ్య, వైసిపి నేతలు బిసి అధ్యక్షులు జల్లు యుగందర్, ఆర్‌బికె చైర్మన్ దువ్వ క్రిష్ణారెడ్డి, బెందాలం రమణమూర్తి, పిన్నింటి జైరామ్, ఎంపిటిసి పూడి నీలాచలం, దుద్ది ధర్మారావు, బార్ల నాగభూషణం, మెగులిపురి సీతారాంలతోపాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సాంకేతిక విద్య అవసరం : ఎంఇఓ ధనుంజయ మజ్జి



కవిటి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

విధ్యార్థులకు శాస్త్రీయ సాంకేతిక విద్య ఎంతో అవసరం అంటూ కవిటి విధ్యాశాఖాదికారి దనుంజయ మజ్జి అన్నారు. ఈమేరకు గురువారంనాడు మండలం రాజపురం గ్రామములోగల జిల్లాపరిషత్ పాఠశాలనందు మండలస్థాయి సైన్స్ చకుముకి పోటీ పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈపోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రబుత్వఉన్నతపాఠశాల కవిటి, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ముత్యాలపేట, జిల్లాపరిషత్ ఉన న్నతపాఠశాల రాజపురంవారు గెలుపొందారు. విజేతలకు బహుమతులును ఎంఇఒ దనుంజయ మజ్జితోపాటు ప్రధానోపాధ్యాయురాలు తులసీబాయి అందించారు. ఈ సందర్భముగా విధ్యార్థులకు భవిష్యత్తులో ఉన్నతశిఖరాలు అదిరోహించాలంటే గణితం, సైన్ స నందు ప్రావీణ్యత సాదించాల ని తెలిపారు. ఈ కార్యక్రమములో పలువురు ఉపాధ్యాయులు పాల్గొనా న్నరు.

## తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

### బీజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు ఎస్ఇఆర్



రణస్థలం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అనేక పేర్లతో పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని బిజెపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ గురువారం ఆయన ఆద్వర్యంలో మండల కేంద్రం రామతీర్థాలు జంక్షన్ వద్ద భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన రణస్థలం తహసీల్దార్ ఎమ్ కిరణ్‌కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలతో జనాలు బెంబేలెత్తి పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం అనేక పేర్లతో విద్యుత్ చార్జీ



పెంచి సామాన్య, మద్యతరగతి ప్రజలపైన భారం మోపడంపై ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం అధికంగా పడిందన్నారు. నిరసనకారులను జెఆర్‌పురం ఎస్ఐ రాజేష్ అరెస్టు చేసి స్టేషన్‌కు తలించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నడుకుదిటి రజనీ ఎన్ఇఆర్, తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవికుమార్, నాయకులు లంక అప్పలనాయుడు, సంపతిరావు నాగేశ్వరరావు, వజ్జపర్తి రఘురాం, జీరు గురునాధ్‌రెడ్డి, పివి రత్నం, మన్నె సురేష్‌కుమార్, దుక్క ఆదినారాయణ, మన్నె శ్యామ్, టొంపల అప్పలరాజు, దన్నాన రాజేంద్రప్రసాద్, గురాల రఘునాథ్‌తో పాటు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జీ తెలుగులో మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి

అరసవిల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామా అనుష్క శెట్టి, నవీన్ పోలిశెట్టి నటించిన మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ తెలుగులో డిసెంబర్ 24 ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసాదరం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. అనుష్కశెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రలో నటించిన ఈ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానున్న జీ తెలుగులో సినిమా ప్రసార సమయంలో ఛానల్ ఒక ఆకర్షణీయమైన పోటీ నిర్వహిస్తుందని సినిమా ప్రసారం అంతటా ప్రేక్షకులు ఐదు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని, ఈ కాంటెస్ట్‌లో పాల్గొనేందుకు వీక్షకులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు లేదా ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చని ప్రతి ప్రశ్న తర్వాత లక్కి విజేతలకు అద్భుతమైన బహుమతులు అందజేస్తారని తెలిపారు.

## మొండి వైఖరి వీడకుంటే వైసీపీకి గుణపాఠం



బూర్జ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకుండా మొండిగా వ్యవహరిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ అమ్మన్నాయుడు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రమైన బూర్జ నాగావళి నదిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయాలని తీర్పు ఇచ్చినప్పటికీ మన రాష్ట్రంలో అంగన్వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయడం లేదని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల సంఘం సభ్యులు రాధిక, జ్యోతి, సుజాత, శారద మాట్లాడుతూ అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలుచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బూర్జ, సరుబుజ్జిలి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## దౌర్జన్యం కేసులో వ్యక్తి అరెస్టు

సంతబొమ్మాళి, డిసెంబర్ 21, ప్రభాతవార్త


మండలంలోని గొదలాం గ్రామం సమీపంలో రొయ్యల చెరువుల యజమానిపై దౌర్జన్యం చేసిన కేసులో ఇదే గ్రామానికి చెందిన పిట్ట పాపారావును గురువారం అరెస్ట్ చేశామని ఎస్సై మధుసూదనరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం విశాఖపట్నంకు చెందిన జీరు వెంకటరెడ్డి 58 ఎకరాలు లీజుకు తీసుకుని రొయ్యల చెరువులు నిర్వహిస్తున్నారని ఎస్సై తెలిపారు. ఎక్కడ నుంచో వచ్చి మా ప్రాంతంలో రొయ్యల చెరువులు చేయడం ఏంటని పలుమార్లు బెదిరించి డబ్బులు గుంజుకున్నాడన్నారు. ఈ విధంగా ఈ ఏడాది ఏప్రిల్ 23వ తేదీన 30వేలు రూపాయలు ఫోన్‌పే ద్వారా తీసుకున్నాడని ఎస్సై తెలిపారు. ఇదే విధంగా గత వారం రోజులుగా సదరు యజమాని వేధిస్తూ దుర్భషలాడుతూ, దాడికి పాల్పడిన మేరకు వెంకటరెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

## బంగారం చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

సంతబొమ్మాళి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో ఇటీవల జరిగిన బంగారం చోరీ కేసులో ఇదే గ్రామానికి చెందిన జలుమూరు అప్పన్నను గురువారం అరెస్ట్ చేశామని ఎస్సై మధుసూదనరావు తెలిపారు. ఈచోరీకి సంబంధించిన ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 19వ తేదీన సంతబొమ్మాళి గ్రామానికి చెందిన తలగాపు జోగమ్మ తన ఇంటిలో బంగారం చోరీ జరిగిందని ఫిర్యాదు చేసి ఒక వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఈ మేరకు నిందితుడిని స్థానిక బస్టాండ్‌లో గురువారం పట్టుకుని విచారించగా తానే చేశానని అంగీకరించగా అతని వద్ద నుంచి దొంగిలించిన ఎనిమిదిన్నర తులాల బంగారు అభరణాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం



వీరఘట్టం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంపై వీరఘట్టం మండలం మహిళా సమాఖ్య అధ్యక్షులు పి.సుజాత ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కడకెళ్ల గ్రామానికి వెళ్లి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి సేద్యంలో భాగంగా ఎటిఎం ప్రకృతి వ్యవసాయ ఉద్యానవనాన్ని పరిశీలించారు. వీరికి ప్రకృతి సేద్యం మండల యాంకర్ మరడాన మారుతి సింహాచలం విపులంగా వివరించారు. అక్కడ పండిస్తున్న కూరగాయలు, ఆకు కూరలు, ఇతర వాణిజ్య పంటలను ఏ విధంగా పండిస్తున్నది రసాయనక ఎరువులు జోలికి పోకుండా కేవలం తమదైన శైలిలో ప్రకృతి సేద్యం ద్వారా పండిస్తున్న తీరును ఆయన మహిళా సమాఖ్య బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షులు సుజాత మాట్లాడుతూ ఈ ప్రకృతి సేద్యాన్ని మండలంలోని అన్ని సంఘాల సభ్యులు వివరించి మరింతగా ప్రోత్సహిస్తామని ఆమె అన్నారు. అంతే కాకుండా ప్రకృతి సేద్యం ద్వారా లభించే పంటలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని ఇది ప్రజలకు ఎంతో అవసరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య కార్యవర్గం, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా చెకుముకి పోటీలు



వీరఘట్టం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చెకుముకి పోటీలు ప్రశాంతంగా జరిగాయి. ఇందులో భాగంగా ముందుగా ప్రశ్నాపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సొంబర ఆవిష్కరించారు. మండలంలోని అన్ని హైస్కూల్‌ల నుంచి ఆయా పాఠశాలల స్థాయిలో జరిగిన చెకుముకి పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రథమస్థానంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మానస, టి.గాయత్రి, కె.గౌరి, ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రథమ స్థానంలో మహర్షి హైస్కూల్ నుంచి జి.గౌతమి, ఎస్.మేఘన, ఎస్.రక్షితలు నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెవివి ఉపాధ్యక్షులు బి.ఎం. గౌరీశ్వరరావు, వీరఘట్టం మండల ప్రధాన బాధ్యులు ఎస్.సతీష్, జెవివి కార్యకర్తలు వి.శ్రీధర్, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 91 మందికి పరీక్షలు



వీరఘట్టం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని వండువ శిరిడిసాయి బాబా ధ్యాన మందిరం ఆవరణలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 91 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ ఆర్.సురేష్‌కుమార్ విలేకర్లకు తెలిపారు. విశాఖపట్నంకు చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 42 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి త్వరలో ఉచితంగా ఆపరేషన్లను నిర్వహించనున్నామన్నారు. ఈ ధ్యాన మందిరం ద్వారా ఇంత వరకు 29 శిబిరాలు నిర్వహించగా ఇందులో 2595 మందికి నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జ్ సిహెచ్ వెంకటరమణ, కోఆర్డినేటర్ సిహెచ్ అశ్వినికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డా.తలే రాజేష్ తలపెట్టిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన



రాజాం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువనాయకులు డాక్టర్ తలే రాజేష్ తలపెట్టిన మెగా రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన కనబర్చింది. ముందుగా మొక్కలు నాటి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల నలుమూలల నుంచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, తరలి వచ్చి తన రక్తాన్ని దానం చేసి జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ శిబిరంలో డాక్టర్ రాజేష్ కూడా రక్తదానం చేస్తూ జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని చాటుకోవడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సహాన్ని నింపింది. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రెడ్‌క్రాస్ అందించిన ప్రశంసపత్రంతో పాటు గోల్డ్‌మెడల్ కూడా అందించడం జరిగింది. రాజాం పట్టణ వైసీపీ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పాలకొండ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు కొత్తసాయి ప్రశాంత్‌కుమార్, పెంకీ చైతన్య కుమార్ వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తా : డా.తలే రాజేష్




రాజాం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువ నాయకులు డాక్టర్ తలే రాజేష్ తలపెట్టిన రక్తదాన శిబిరం అనంతరం, మీడియాతో మాట్లాడుతూ రాజాం అసెంబ్లీ స్థానాన్ని తనకు కేటాయిస్తే, పార్టీని ముందు నడిపిస్తూ అత్యధిక మెజార్టీతో గెలిచి జగన్మోహన్‌రెడ్డికి బహుమతి ఇస్తానని తెలిపారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజాం నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ స్థానం ఎవరికి కేటాయిస్తారని మీడియా ప్రతినిధులు వివరణ కోరగా రాజేష్ మాట్లాడుతూ సిటింగ్ ఎమ్మెల్యే కంబాల జోగులుతో పాటు నేను కూడా పార్టీని నమ్ముకుని పని చేస్తున్నానని, ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటూ పని చేస్తున్నాయని, మా ఇద్దరిలో ఎవరు అయితే ప్రజా సర్వే ప్రకారం ముందంజలో ఉంటామో వారికి మాత్రమే సీటు కేటాయిస్తామని ఇది వరలో చెప్పడం జరిగిందని తెలిపారు. ఇలా చెప్పడంతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఒక్కసారిగా లేచి కాబోయే ఎమ్మెల్యే తలే రాజేష్ అంటూ గట్టిగా నినాదాలు చేశారు.



## చెకుముకిలో సత్తా చాటిన దేవుదల విద్యార్థులు

రేగిడి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండలస్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ పోటీల్లో భాగంగా సంకిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్షలో దేవుదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలకు ఎంపికయ్యారు. ద్వితీయస్థానంలో రేగిడి, లక్ష్మీపురం విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంకిలి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామినాయుడు గెలపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో చెకుముఖి మండల కన్వీనర్ విజయ మోహనరావు, ప్రవీణలత, పాపారావు, పెంటన్నాయుడు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఇండియా హ్యాక్‌ధాన్-2023లో జీఎంఆర్ ఐటి విద్యార్థుల ప్రతిభ



రాజాం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ, ఏఐసిటీఈ, మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సెల్ ఈ నెల 19, 20 తేదీల్లో దేశ వ్యాప్తంగా 47 నోడల్ కేంద్రాల్లో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2023 సాఫ్ట్‌వేర్ గ్రాండ్ ఫినాలేలో రాజాంకు చెందిన జిఎంఆర్ ఐటి విద్యార్థులు చండీఘడ్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్, లాండ్రాన్ నోడల్ సెంటర్‌లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేలో పాల్గొని లక్ష రూపాయల బహుమతి సాధించినట్లు జిఎంఆర్ ఐటి ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ గిరీష్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎల్‌విఆర్‌ఎంఎస్‌వి ప్రసాద్ తెలిపారు. హెల్ప్ డెస్క్ ఇన్‌కమింగ్ కాల్ విశ్లేషణ అనే అంశంపై ఇచ్చిన సమస్యలకు వివిధ పరిష్కార మార్గాలను చూపడం ద్వారా తమ విద్యార్థులకు ఈ బహుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఆరుగురు విద్యార్థులు బృందం ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించడంతో కళాశాల సిబ్బంది ఆ విద్యార్థులపై హర్షం వ్యక్తం చేశారు. బహుమతులు పొందిన వారిలో రిజ్వాన్, షన్ముఖేశ్వరరావు, చరణ్, దీపిక, పూజిత, బద్రీనాధ్ ఉన్నారు. ఈ విద్యార్థి బృందానికి కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వినోద్ మెంటార్‌గా వ్యవహరించారు.

## ఘనంగా సీఎం జగనన్న జన్మదిన వేడుకలు



సంతబొమ్మాళి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలను సంతబొమ్మాళి మండలంలో గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండలంలో హెచ్‌ఎన్.పేటలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు కార్యకర్తలతో ఆనందం పంచుకున్నారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ప్రత్యేకించి జెడ్పీటీసీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పలు సచివాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రుల్లో పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



కంచిలి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కంచిలి పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాస్ ఇంటి వద్ద భారీ కేక్‌ను ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ నర్తు రామారావు చేతుల మీదుగా కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన అందించారని, బడుగు, బలహీన వర్గాలకి అన్ని విధాలా ఆదుకున్నారని అన్నారు. ప్రతి ఇంటికి పథకం అందినట్టు కార్యాచరణ చేపట్టి ఆచరించి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. అనంతరం వైసీపీ నాయకులకు రాందాసు విందు భోజనం ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్ కూడలి వద్ద వైఎస్ జగన్మోహన్‌రెడి జన్మ దినవేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్ర జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలు కష్టాలను తెలుసుకుని వారిక అవసరమైన సదుపాయాలను కల్పించారని ముఖ్యంగా మన ప్రాంతానికి పట్టి పీడిస్తున్న కిడ్నీ మహమ్మారిని నిర్మూలించేందుకు 800 కోట్లు వెచ్చించి ఆసుపత్రి, శుద్ధ జల పథకాన్ని అందించి ఈ ప్రాంత ప్రజల్లో గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.

### బల్యాపుట్టుగ గ్రామం వద్ద



బల్యాపుట్టుగ గ్రామం వద్ద వైఎస్సార్ పార్టీ నాయకుడు కొత్తకోట చంద్రశేఖరం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అనంతరం వైఎస్సార్ పార్టీ నాయకులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్రయాదవ్, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, కంచిలి జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వజ్జ మృత్యుంజయం, దుర్గాశి ధర్మారావు, దొక్కరి దాలయ్య, దుబ్బ రామారావు, సోంపేట జెడ్పీటీసీ తడక యశోద, పులకల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.


స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సోంపేట బ్రాంచ్ (00964), మెయిన్ రోడ్డు, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532284

స్వాధీనత నోటీసు
(రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరీటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ జైసంతోషి క్యాషూ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : శ్రీమతి దున్న కమలమ్మ, భర్త. పురుషోత్తం, సిరిమామిడి గ్రామం, సొంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా. 2) శ్రీమతి దున్న కమలమ్మ, భర్త. పురుషోత్తం, డి.నెం.1-42, మెయిన్ వీధి, సిరిమామిడి గ్రామం, యెర్రముక్కం పోస్ట్, సొంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా. హామీదారు : శ్రీ కుద్దిగం చిన్నవాడు, తండ్రి. వీరభద్ర, హరిపురం, శ్రీకాకుళం జిల్లా (టి.ఎల్ ఖాతా నెం.31476358533) వారు తేది.28.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.4,83,788.38 పై (అక్షరాల నాలుగు లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తేది.29.09.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.05.10.2023 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము తేది.19.12.2023 న దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా తేది.28.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.4,83,788.38 పై (అక్షరాల నాలుగు లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తేది.29.09.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1 : శ్రీకాకుళం జిల్లా, మందస సబ్-రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సిరిమామిడి గ్రామంలోని రాజాం గ్రామానికి వెళ్ళు రోడ్డు యొక్క ఉత్తరం వైపున వద్ద గల 200 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన స్థలం. కొలతలు : తూర్పు - పడమర : 65 అ॥లు మరియు ఉత్తరం - దక్షిణం : 90 అ॥లు గోర్జ రోడ్డు యొక్క ఉత్తరం వైపున వద్ద గల దగ్గరలో గల డోర్ నెం.1-41 మరియు సర్వే నెం.67/2 తో ఉన్న శ్రీమతి దున్న కమలమ్మ గారికి చెందినది. రిజిష్టర్డ్ దస్తావేజు నెం.242/2015, తేది.28.02.2015 ప్రకారం. హద్దులు : తూర్పు : కరగి యశోదమ్మ గారి ఖాళీ స్థలం, దక్షిణం : గోర్జ (రోడ్డు), పడమర : కరగి సన్యాసి రావు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : కరగి యశోదమ్మ గారి ఖాళీ స్థలం.

ఆస్తి-2 : శ్రీకాకుళం జిల్లా, మందస సబ్-రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సిరిమామిడి గ్రామంలోని రాజాం గ్రామానికి వెళ్ళు రోడ్డు యొక్క ఉత్తరం వైపున వద్ద గల 650 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన స్థలం. కొలతలు : తూర్పు - పడమర : 40 అ॥లు మరియు ఉత్తరం - దక్షిణం : 45 అ॥లు గోర్జ రోడ్డు యొక్క ఉత్తరం వైపున వద్ద గల దగ్గరలో గల డోర్ నెం.1-41 మరియు సర్వే నెం.67/2 తో ఉన్న శ్రీమతి దున్న కమలమ్మ గారికి చెందినది. రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2601/2014, తేది.18.12.2014 ప్రకారం. హద్దులు : తూర్పు : కరగి యశోదమ్మ గారి ఖాళీ స్థలం, దక్షిణం : గోర్జ (రోడ్డు), పడమర : కరగి సన్యాసి రావు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : కరగి యశోదమ్మ గారి ఖాళీ స్థలం.

ఆస్తి-3 : శ్రీకాకుళం జిల్లా, మందస సబ్-రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సిరిమామిడి గ్రామంలోని రాజాం గ్రామానికి వెళ్ళు రోడ్డు యొక్క ఉత్తరం వైపున వద్ద గల 66.6666 చ॥గ॥లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన భవనం. కొలతలు : తూర్పు - పడమర : 65 అ॥లు మరియు ఉత్తరం - దక్షిణం : 90 అ॥లు గోర్జ రోడ్డు యొక్క ఉత్తరం వైపున వద్ద గల దగ్గరలో గల డోర్ నెం.1-152 మరియు సర్వే నెం.67/2 తో ఉన్న శ్రీమతి దున్న కమలమ్మ గారికి చెందినది. రిజిష్టర్డ్ దస్తావేజు నెం.796/2013, తేది.05.08.2013 ప్రకారం. హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ఎమ్. వెంకట రావు గారి ఇల్లు, పడమర : గొరకల బాలకృష్ణ గారి మెట్టు భూమి, ఉత్తరం : యలమంచి చంద్రయ్య గారి ఖాళీ స్థలం.

తేది : 19.12.2023
ప్రదేశం : సోంపేట
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సోంపేట బ్రాంచ్ (00964), మెయిన్ రోడ్డు, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532284

స్వాధీనత నోటీసు
(రూల్-8(1))(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరీటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ వెంకట తిరుమల ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కరగి పార్వతి, భర్త. సన్యాసి రావు, డి.నెం.1-42, మెయిన్ వీధి, సిరిమామిడి గ్రామం, యెర్రముక్కం పోస్ట్, సొంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా. 2) శ్రీమతి కరగి పార్వతి, భర్త. సన్యాసి రావు, ప్రొప్రయిటర్ : మెస్సర్స్ శ్రీ వెంకట తిరుమల ట్రేడర్స్, డి.నెం.1-42, మెయిన్ వీధి, సిరిమామిడి గ్రామం, యెర్రముక్కం పోస్ట్, సొంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా. హామీదారు : శ్రీ కరగి సన్యాసి రావు, తండ్రి. అప్పారావు, డి.నెం.1-42, మెయిన్ వీధి, సిరిమామిడి గ్రామం, యెర్రముక్కం పోస్ట్, సొంపేట మండలం, శ్రీకాకుళం జిల్లా (క్యాష్ క్రెడిట్ ఖాతా నెం.3307088296) వారు తేది.29.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.20,86,447.13 పై (అక్షరాల ఇరవై లక్షల ఎనభై ఆరు వేల నాలుగు వందల నలభై ఏడు రూపాయల పదమూడు పైసలు మాత్రమే) మరియు తేది.29.09.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.05.10.2023 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము తేది.19.12.2023 న దిగువ పేర్కొన్న ఆస్తిని నిర్మాణాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా తేది.29.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.20,86,447.13 పై (అక్షరాల ఇరవై లక్షల ఎనభై ఆరు వేల నాలుగు వందల నలభై ఏడు రూపాయల పదమూడు పైసలు మాత్రమే) మరియు తేది.29.09.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

భాగం-1 : అన్ని నిల్వలు మరియు రావలసినవి బ్యాంకుకు హైపోథికేటెడ్ చేయబడినవి.

భాగం-2
స్థిరాస్తి వివరములు

1) శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, సిరిమామిడి మండలం వద్ద గల పెద్ద వీధి, డోర్ నెం.1-48 సర్వే నెం.40/2 ప్రకారం 64.20 చ॥గ॥లు విస్తీర్ణంతో గల స్థలంలోని నిర్మించబడిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ నివాసయోగ్యమైన భవనం శ్రీ కరగి సన్యాసి రావు, తండ్రి. శ్రీ కరిగి అప్పన్న గారికి చెందినది. రిజిష్టర్డ్ దస్తావేజు నెం.403/2013, తేది.30.03.2013 ప్రకారం హద్దులు : తూర్పు : మర్ల సూర్య నారాయణ గారి పూరిల్లు, ఉత్తరం : రోడ్డు, పడమర : తాళ్ల సీమయ్య గారి పూరిల్లు, దక్షిణం : రోడ్డు.

2) శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, సిరిమామిడి మండలం వద్ద గల పట్టా నెం.84, సర్వే నెం.123/2 ప్రకారం ఎకరా 2.00 సెంట్లు విస్తీర్ణంలోని మెట్ట కొబ్బరి తోట ఆస్తి శ్రీ కరగి సన్యాసి రావు, తండ్రి. శ్రీ కరిగి అప్పన్న గారికి చెందినది. రిజిష్టర్డ్ దస్తావేజు నెం.404/2013, తేది.30.03.2013 ప్రకారం హద్దులు : తూర్పు : కరగి తాతయ్య గారి మెట్ట కొబ్బరి తోట, ఉత్తరం : కాదంబల పాపారావు గారి మెట్ట కొబ్బరి తోట, పడమర : రోడ్డు, దక్షిణం : గోర్జ (చిన్న దారి)

3) శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, సిరిమామిడి మండలం వద్ద గల సర్వే నెం.67/2 ప్రకారం 1000 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం ఆస్తి శ్రీ కరగి సన్యాసి రావు, తండ్రి. శ్రీ కరిగి అప్పన్న గారికి చెందినది. రిజిష్టర్డ్ దస్తావేజు నెం.509/2013, తేది.07.05.2013 ప్రకారం హద్దులు : తూర్పు : కరగి యశోదమ్మ గారి ఖాళీ స్థలం, ఉత్తరం : కరగి చిట్టయ్య గారి ఖాళీ స్థలం, పడమర : రోడ్డు, దక్షిణం : గోర్జ (చిన్న దారి)

తేది : 19.12.2023
ప్రదేశం : సోంపేట
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్

# ఆసీస్‌పై పట్టుబిగించిన ఉమన్ ఇండియా



## 157 పరుగులు వెనుకబడిన ఆసీస్ ఉమన్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా మహిళలక్రికెట్ జట్టుతో జరుగుతున్న ఏకైక టెస్టులో భారత మహిళల జట్టు పట్టుకొనసాగిస్తోంది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆసీస్ మహిళలను భారత బౌలర్లు 219 పరుగులకే ఆలౌట్‌చేసారు. తర్వాత బ్యాటింగ్‌చేసిన భారత మహిళలు మంచి ఆటతీరునుప్రదర్శించారు. తొలిరోజు ఓవర్‌నైట్ స్కోరు 98/1తో బ్యాటింగ్ కొనసాగించిన భారత్ రెండోరోజు ఆటముగిసేసరికి ఏడు వికెట్ల నష్టానికి 376 పరుగులుచేసింది. ఆధిక్యాన్ని 157 పరుగులకు పెంచుకుంది. భారత బ్యాటర్లలో నలుగురు అర్ధసెంచరీలు సాధించారు. తొలిరోజు ఆట చివరిలో షెఫాలీ వర్మ 40 పరుగులకే ఔట్ అయింది.

అయితే రెండోరోజు స్నేహ్‌రాణాతొమ్మిది రూపంలో రెండో వికెట్‌నష్టపోయింది. తర్వాత ఓపె నర్ స్మృతి మంధాన 74 పరుగులతో రనౌట్ రూపంలో క్రీజును వదిలింది. దీనితో 147 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో రిచాఘోష్ 52, జెమీమా రోడ్రిగ్స్ 73 పరుగులతో జట్టును ఆదుకు న్నారు. 113 పరుగు లకుపైగా భాగస్వామ్యం నమోదుచేసారు. అయితే జట్టుస్కోరు 260 వదనద రిచాఘోష్; 271 వద్ద షెఫాలి వర్మ ఔట్ అయానయరు. తర్వాత వచ్చిన హార్మన్‌ప్రీత్‌కౌర్, యస్తికా భాటియాలుకూడా ఎక్కువసేపు నిలవ లేదు. 274 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోవడంతో భారత్ స్వల్ప ఆధిక్యతకే పరిమితం అవుతుందని పించింది. ఈ తరుణంలో దీప్తిశర్మ 70, పూజా వస్త్రాకర్ 33 పరుగులతో నిలిచారు. ఆసీస్ బౌలర్లను ఎదుర్కొంటూ అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 102 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసారు. దీనితో రెండోరోజుఆటను భారత్ 376/7తో ముగించింది. ప్రస్తుతం భారత్ 157 పరుగు లాధిక్యంలోఉంది. ఆసీస్‌బౌలర్లలో గార్డ్‌నర్ నాలుగు వికెట్లు తీయగా జెస్ జోనాసెన్ కిమ్‌గెర్‌నత చెరోవికెట్ తీసారు. ఇటీవలే టీమిండియా మహిళల క్రికెట్ జట్టు టెస్టుక్రికెట్‌లో సత్తా చాటుతోంది. ఆసీస్‌తో టెస్టుకు ముందు ఇంగ్లండ్‌తోజరిగిన ఏకైక టెస్టుతో సత్తాచాటి 347 పరుగులతేడాతో గెలి చింది. ఇపుడు ఆసీస్‌పైనా గెలిస్తేవరుసగా రెండో టెస్టు సిరీస్ గెలిచినట్లవుతుంది. ఇప్పటికే భారత్ 157 పరుగుల ఆధిక్యంలో ఉంది. మరో వంద పరుగులుచేస్తే మరో సారి బ్యాటింగ్‌చేసే అవకాశం లేకుండానే ఇన్నింగ్స్ తేడాతో గెలిచే అవకాశం ఉంది.



## టెస్టుబౌలర్‌కు అంత ధర అవసరమా?

### ప్యాట్‌కమిన్స్ కొనుగోలుపై విమర్శలు

**ముంబయి:** ఐపిఎల్ 2024 మినీ వేలంలో ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ భారీ ధర పలకడంపై ఆజట్టు మాజీక్రికెటర్ జాసన్ గిల్లెస్పీ విస్తుపోయాడు. ఓ టెస్టు బౌలర్‌ను అంతధరపెట్టికొనడం అంతుబట్టడం లేదన్నాడు. దుబాయి వేదికగాజరిగిన మెగా వేలంలో కమిన్స్‌కోసం ఫ్రాంచైజీలు ఎగబడానడయి. దానితో ఆతనిధర అమాంతం పెరిగింది. చివరకు సన్‌రైజర్స్ 20.50 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసింది. ప్యాట్‌కమిన్స్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలనే ఉద్దేశ్యంతోసన్‌రైజర్స్ హైదరాబాద్ ఆతనికోసం భారీ ధరను వెచ్చించినట్లు తెలుస్తోంది. వరల్డ్‌క్లాస్ బౌలర్ అయినా మంచి కెప్టెన్‌కూడా కానీ టి20లకు ఆతడు ఏమాత్రం సరిపోడని జాసన్ గిల్లెస్పీ అన్నాడు. సన్‌రైజర్స్ ఆతనికోసం భారీ ధర వెచ్చించి పెద్ద తప్పు చేసిందని అన్నాడు. ఐపిఎల్‌లో కమిన్స్ ఇప్పటివరకూ 42 మ్యాచ్‌లు ఆడి 45 వికెట్లుతీసాడు. ఐపిఎల్ 2020 వేలంలో కెకెఆర్ కమిన్స్‌ను రూ.15.50 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసింది. అంతర్జాతీయ షెడ్యూలు నేపథ్యంలో కమిన్స్ ఈ ఏడాది జరిగిన ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌తో పాటు వన్డేప్రపంచకప్‌కోసం ఈ నిర్ణయం ప్రకటించాడు. ప్రపంచకప్‌లో ఆసీస్‌ను విజేతగా నిలబెట్టడంతో ఆతనికోసంఫ్రాంచైజీలు ఎగబడ్డాయి. ఆసీస్‌కు చెందిన మిచెల్‌స్టార్క్ కూడా 24.75 కోట్లుభారీ ధర పలికాడు. ఆతనికి కెకెఆర్ రికార్డుధర పెట్టికొనుగోలుచేసింది.

## సంజూ కెరీర్ మార్చి వేస్తున్న సెంచరీ

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ:** నిర్ణయాత్మక మూడో వన్డేలో 78 పరు గుల తేడాతో భారత్ దక్షిణాఫ్రికాను చిత్తుచేసిన సంగతి తెలిసిందే. చివరి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా ఎనిమిది వికెట్లు నష్టానికి 296 పరుగులుచేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో సంజుశాంసన్ 114 బంతుల్లో 108 పరుగులుచేసి ఆటకు హైలైట్‌గా నిలిచాడు. తక్కువఛాన్స్‌లు, ఎక్కువ అంచనాలతో వస్తున్న సంజు ఈసారి సెంచరీతో చెలరేగాడు. తన కెరీర్‌లో సంజుశాంసన్ తొలిసెంచరీ సాధిం చాడు. ఈసెంచరీతో సంజూ కెరీర్ మారిపోతుం దని దిగ్గజ క్రికెటర్‌సునీల్ గవాస్కర్ అన్నాడు. ఈ సెంచరీ సంజు కెరీర్‌ను మార్చేస్తుంది. ఆతడికి ఎంతోప్రతిభ ఉంది. ఇప్పటివరకూ తన సత్తా నిరూపించుకునే అవకాశం రాలేదు. ఈ ఇన్నింగ్స్‌తో ఆతడికిమరిన్ని అవకాశాలు వస్తా యనే భావిస్తున్నట్లు గవాస్కర్ అన్నాడు.

## వాళ్లిద్దరికీ అంత రేట్ అవసరంలేదు: ఎబి డివిలియర్స్



**ముంబయి:** ఐపిఎల్ వేలంలో ఆఈసీస్ స్టార్ ఆల్ రౌండర్స్ ప్యాట్‌కమిన్స్, మిచెల్‌స్టార్క్ భారీ ధరపలక డంపై దక్షిణాఫ్రికా దిగ్గజం ఆర్సీబీ మాజీ ప్లేయర్ ఎబి డివిలియర్స్ విస్మయం వ్యక్తం చేసాడు. మంచి ఆట గాళ్లే అయినా అంత ధరపెట్టి కొనాల్సిన అవసరం ఏముం దని ప్రశ్నించాడు. దుబాయ్‌లో జరిగిన మినీవేలంలో ఆసీస్ పేస్ ఆల్‌రౌండర్లపై ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించాయి. మిచెల్‌స్టార్క్‌ను రూ.24.75 కోట్ల రికార్డుధరకు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కొనుగోలుచేయగా ప్యాట్‌కమిన్స్‌ను రూ.20.50 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలుచేసింది. 17 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో ఇంతభారీ ధర పలికిన ఆటగాళ్లు లేరు.

ఈ వేలం తీరుపై స్పందించిన ఏబీడీ ఐపిఎల్2024 వేలంలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ తోపాటు మరికొన్ని చాలా తెలివిగా ఉన్నాయని, ఎలాంటి ఆవేశాలకు పోకుండా తమకు కావాల్సిన వాళ్లను మాత్రమే కొనుగోలుచేసాయన్నారు. కమిన్స్, స్టార్క్‌మంచి ఆటగాళ్లే అయితే అంత ధర లభించడం ఆశ్చర్యం కలిగించిందని అన్నాడు. వేలంలో ఫాస్ట్ బౌలర్లకు మంచి డిమాండ్ ఉన్నట్లు కనిపించిందన్నాడు. ఈవేలంలో ముంబయి ఇండియన్స్ పనితీరు బాగుందని, నువాన్‌తుషారా, దిల్షన్‌మధుశంక, గెరాల్డ్ కోయిట్జీ వంటిపేసర్లను తక్కువధరకే కొనుగోలుచేసింద.ఇ స్పిన్ విభాగంలో మహ్మద్ నబీ, శ్రేయస్ గోపాల్‌లను సొంతంచేసుకుంది. బుమ్రాకు తోడుగా బౌలర్లపై ముంబయి ఫోకస్‌పెట్టింది. ఏడేళ్లకిందటే కోయిట్జీ బౌలింగ్‌తాను ఆడానని, అప్పుడు ఆతడికి 19 ఏళ్లేననిఅయితే మంచి బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడన్నాడు. అలాంటి బౌలర్‌ను ముంబయి ఐదు కోట్లకే కొనుగోలుచేయగలిగిందని ఎబిడి అన్నాడు.



## సైన్యంలో ఎక్కువ సమయం గడుపుతా..

### కెప్టెన్‌కూల్ ఎంఎస్ ధోనీ

**రాంచి:** ఆటనుంచి గుడ్‌బై చెప్పిన క్రికెటర్లను మీ తర్వాత ప్లానింగ్ ఏంటనిఅడిగితే కామెంట్రీ చేస్తాం అని ఠక్కున చెపుతారు. అయితే టీమిండియా కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోని మాత్రం తనకు ఆర్మీలో ఎక్కువ సమయం గడపాలనిఉందని, గత కొన్నేళ్లుగా నేను ఎక్కువ సమయం వెచ్చించలేదు. ఆ లోటును పూరించాల్సిన బాధ్యత నాపైఉంది. భారతక్రికెట్‌కు అందించిన సేవలకు గాను ఎంఎస్‌ధోనీకి 2011లో భారత సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంక్‌ను అందించారు. 2015లో ట్రైనింగ్ క్యాంప్‌లోఊ పాల్గొన్నాడు. 2019లో జమ్ముకాశ్మీర్‌లో విధులు కూడా నిర్వహించాడు. చిన్నప్పటినుంచి తనకు సైనికుడు కావాలని ఉండేదని పలు సందర్భాల్లో కూడా ధోనీ చెప్పాడు.

## సతీమణికి చాహల్ హ్యాపీ వెడ్డింగ్‌డే విషెస్!



**న్యూఢిల్లీ:** టీమిండియా స్పిన్నర్ ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ యుజ్వేంద్ర చాహల్ సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటాడు. తనదైన శైలిలో పోస్టులుచేస్తూ అందరినీ అలరిస్తుంటాడు. అంతేకాదు తోటి ఆటగాళ్లతోను చాహల్ సరదాగా ఉంటాడు. వారిని టీజ్‌చేస్తూ వారితో డ్యాన్స్ చేస్తూ రీల్స్‌చేస్తూ సరదగా ఉంటాడు. తన భార్య ధనశ్రీతో రీల్స్‌చేస్తూ వాటినిసోషల్‌మీడియా వేదికగా పంచుకుంటుం టాడు. మూడేళ్లక్రితం చాహల్ ధనశ్రీని వివాహమాడాడు. డ్యాన్స్ క్లాసుల సందర్భంగా వీరిమధ్య ఉన్న స్నేహం చివరకు పెళ్లివరకూ వెళ్లింది. ఐపిఎల్ 2020 సీజన్‌కు ముందు ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట 22 డిసెంబరు 2020న ఒక్కటయింది. నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయినందున చాహల్ తన సోషల్‌మీడియాలో ధనశ్రీకి శుభాకాంక్షలు తెలిపాడు. మనం కలిసిన మొదటిరోజునుంచి ఈ క్షణం వరకూ ఈ ప్రయాణంలో ప్రతిసెకను నా హృదయానికి దగ్గరగా ఉంది. స్వర్గంలో వివాహాలు నిశ్చయింపబడతాయని అంటారు. కానీ మన బంధాన్ని ఎవరు రాసారో కానీ వారు కచ్చితంగా నా తరపున ఉన్నారని అనుకుంటున్నానని అన్నారు. నువ్వునన్ను ప్రతిరోజు మంచి మనిషిగా మార్చావు. నాజీవితపు ప్రేమ నీకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అంటూ తన ప్రేమనువ్యక్తంచేసాడు. ధనశ్రీకూడా తనభర్తకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

## వాణిజ్యం

# ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశీయంగా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌కు మంచి గిరాకీ ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మార్కెట్ 60శాతం వృద్ధితో రూ.14వేల కోట్లకు చేరుకుంటుందని అప్‌ఫ్లెక్స్ ఇండియా సంస్థ తెలిపింది. అప్‌ఫ్లెక్స్ కూడా ఈ రంగంలోనే సేవలు అందిస్తుంటుంది. ఆపరేటర్లు ఒక్కో డెస్క్‌కు వసూలు చేసే ఛార్జీ పెరగడం, పోర్ట్‌ఫోలియో విస్తరణ మార్కెట్ పరిమాణం పెరిగేందుకు కారణమవుతాయని అప్‌ఫ్లెక్స్ నివేదిక వివరించింది. ఈ నివేదికను వీవర్క్ ఇండియా సిఇఒ కరన్ విర్వాణి వెల్లడించారు. ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వార్షిక అద్దె ఆదాయం 2022-23లో రూ.8,903 కోట్లుగా ఉంటే, అది 2023-24లో రూ.14,227 కోట్లకు పెరుగుతుందని ఈ నివేదిక తెలిపింది. అలాగే ఈ విభాగంలో సేవలు అందించే ఆపరేటర్ల సంఖ్య గత ఆర్థిక సంవత్సరం చివరి 10.4 లక్షలుగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికి 12.66 లక్షలకు పెరగనున్నట్లు అంచనా వేసింది. ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ 47 లక్షల చదరపు అడుగుల పరిమాణం నుంచి 57 లక్షల చదరపు అడుగులకు విస్తరిస్తుందని పేర్కొంది. ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌లో ఒక్కో డెస్క్ నెలవారీ సగటు అద్దె 9,200 నుంచి 10,400కు, అలాగే అక్యుపెన్సీ రేటు 75శాతంనుంచి 90 శాతానికి మెరుగుపడినట్లు వెల్లడించింది. 'దేశ వాణిజ్య రియల్ ఎస్టేట్ గడచిన కొన్ని సంవత్సరాల్లో గుణాత్మకమైన మార్పును చూసింది. ఇందులో ఫ్లెక్స్ స్పేస్ తన వంతు పాత్ర పోషించింది. హైబ్రిడ్ పని విధానాల అమలు నేపథ్యంలో సౌకర్యవంతమైన పని ప్రదేశాలకు డిమాండ్ పెరుగుతోంది' అని విర్వాణీ తెలిపారు. కరోనా ముందు 55 పట్టణాల పరిధిలో 1500కుపైగా ప్రదేశాల్లో 400కుపైగా ఆపరేటర్లు పని చేసేవారు. ఇప్పుడు 90 పట్టణాల పరిధిలోని 2,320 ప్రాంతాల్లో 965కుపైగా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. దేశంలో ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ దిశగా వస్తున్న మార్పు ఆశాజనకంగా ఉంది' అని అప్‌ఫ్లెక్స్ ఇండియా సిఇఒ ప్రత్యూష్ పాండే వివరించారు. పెద్ద కార్పొరేట్లు, సంస్థల నుంచి హైబ్రిడ్ పని విధానాలకు డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ఇక మీదట ఈ మార్కెట్ ఇంకా విస్తరిస్తుందని చెప్పారు.



## తగ్గిన ఎల్‌పిజి సిలిండర్ ధరలు


**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు గుడ్ న్యూస్ అందించాయి. వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరలను తగ్గించాయి. 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల వినియోగదారులు ఇప్పుడు ఒక్కో సిలిండర్‌పై దాదాపు 40 రూపాయల వరకు తగ్గించారు. అయితే డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు.

ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు అంటే ఒఎంసిలు 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.39.50 తగ్గించాయి. వాణిజ్య సిలిండర్ల కొత్తధరలు డిసెంబరు 22 నుంచి అమల్లోకి వస్తాయని చమురు మార్కెటింగ్ కంపెనీలు తెలిపాయి. అంటే దేశంలో అన్ని ప్రధాన నగరాల్లో శుక్రవారం నుంచి 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర తగ్గింది. ధరలలో మార్పు తర్వాత ముంబైలో తక్కువ ఎల్‌పిజి సిలిండర్ అందుబాటులో ఉంది. చెన్నై వినియోగదారులకు అత్యధిక ధర ఉంది. ఎల్‌పిజి ధరలు ముంబైలో అత్యల్పంగా, చెన్నైలో అత్యధికంగా ఉన్నాయి. ముంబైలో వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధర శుక్రవారం నుంచి రూ.1,710గా ఉండగా, చెన్నైలో ధర రూ.1,929గా ఉంది. అదేవిధంగా ఇప్పుడు ఢిల్లీలో రూ.1,757గా, కోల్‌కతాలో రూ.1,868.50కి చేరింది. అంతకుముందు వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గత 3 నెలల్లో వాటి ధరలు మూడుసార్లు పెరగ్గా, ఆ సమయంలో మొత్తం రూ.320కిపైగా పెరిగాయి. క్రితంసారి ఈ నెల ఒకటో తేదీన 19కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.21చొప్పున పెంచారు. అంతకుముందు వాటి ధరలను నవంబర్‌లో రూ.101, అక్టోబర్‌లో రూ.209 పెంచారు.




## జనరేటివ్ ఏఐపై పోటాపోటీ!

**ముంబై, డిసెంబరు 22:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రపంచవ్యాప్తంగా కంపెనీల ప్రాధాన్యాలు మారిపోయాయి. అత్యంత ప్రాచుర్యం పొందుతున్న జనరేటివ్ ఏఐపై టెక్నాలజీ కంపెనీలు ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ టెక్నాలజీపై భారతీయ సిఇఒల దృక్పథం ఏంటన్నదానిపై తాజాగా ఓ సర్వే వెల్లడైంది. జనరేటివ్ ఏఐ టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కంపెనీల మధ్య పోటీ బాగా పెరిగింది. అనేక కంపెనీలు ఈ టెక్నాలజీపైనే అత్యధికంగా పెట్టుబడి పెడుతున్నా యి.



భారత్‌కు చెందిన 50 మంది సిఇఒలపై నిర్వహించిన ఈవై సిఇఒ అవుట్‌లుక్ పల్స్ 2023 సర్వేలో ఇదే విషయం వెల్లడైంది. ఐదింట నాలుగొంతుల మంది సిఇఒలు ఈ జనరేటివ్ ఏఐపై అత్యధికంగా పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కోసం కొత్త పెట్టుబడులు పెట్టడమో లేదా ఇప్పటికే ఉన్న తమ బడ్జెట్ నుంచి కేటాయింపులు మళ్లించడమో చేస్తున్నట్లు సర్వేలో పాల్గొన్న సిఇఒల్లో 84 శాతం మంది తెలిపారు. జనరేటివ్ ఏఐ వేగవంతమైన పురోగతి, నియంత్రణ వాతావరణం దీనికి సంబంధించిన మూలధన కేటాయింపులను ప్రభావితం చేస్తున్నట్లు 62 శాతం మంది సిఇఒలు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో దీని వల్ల ఉద్యోగులపై పడే ప్రభావంపైనా ఆందోళన వ్యక్తం చేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.